6-2Pg1exHMNWJQE.qxd:6-2Pg1exHMNWJQE.qxd 01/01/01 9:48 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు,
fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 5 పేజీలు: 12 వెల: 6.50

ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ కన్నుమూత 9లో

గాజాను స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్



బుధవారం ప్రయాగరాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానమాచరిస్తున్న ప్రధాని మోడీ

## 'మహాకుంభ్'లో ప్రధాని మోడీ

### త్రివేణి సంగమంవద్ద పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 5:** ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభ్‌మేళాలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. బుధవారం ఆయన పవిత్రత్రివేణి సంగమం >>2

# విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్



## విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లతో ఏర్పాటు

### అధికారిక ఉత్తర్వులు జారీ
### విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నం రైల్వే డివిజన్, వైజాగ్ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలను కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని తాజాగా అధికారిక ఉత్తర్వులు విడుదల చేసింది విజయవాడలో రైల్వే పౌరసమాచార అధికారయంత్రాంగం ఈ వివరాలు వెల్లడించింది. కేంద్రం. వాల్తేర్ డివిజన్ పేరును విశాఖపట్నం డివిజన్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు రిలీజ్ అయ్యాయి. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు రానున్నాయి. రాయగడ రైల్వే డివిజన్ పరిధిని కూడా ఖరారు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ డివిజన్‌లో 410 కిలోమీటర్లు పరిధిని చేర్చారు రైల్వే అధికారులు. కొండపల్లి మోటుమర్రి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌గా మారుస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఎన్నో రోజులుగా ఉత్తరాంధ్ర వాసులకు చిరకాల వాంఛగా ఉన్న సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిని నిర్ణయించడంతో పాటు విశాఖ కేంద్రంగా విశాఖ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో పాటు విశాఖ రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 410 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నారు. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్చింది కేంద్రం. విశాఖ డివిజన్ పరిధిలో ఏయే మార్గాలను చేరుస్తున్నారనే విషయాన్ని కూడా వెల్లడించింది కేంద్రం. అదే విధంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లను మార్చారు. విశాఖ రైల్వే డివిజన్‌లో పలాస నుంచి విశాఖపట్నం దువ్వాడ, కూలేరు నుంచి విజయనగరం, నవపాడు జంక్షన్ వరకు.. సింహాచలం నార్త్ నుంచి దువ్వాడ బైపాస్ వరకు.. వడ్లపూడి నుంచి దువ్వాడవిశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వరకు రైల్వే ట్రాక్ మొత్తం విశాఖ రైల్వే డివిజన్‌లోకి వస్తుందని కేంద్రం పేర్కొంది. రాయగడ రైల్వే డివిజన్‌లోని కొన్ని మార్గాలను విశాఖపట్నం రైల్వే డివిజన్ పరిధిలోకి తీసుకొచ్చారు. రెండు డివిజన్ల పరిధిని ఖరారు చేశారు. విశాఖ రైల్వే డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేయడంతో సౌత్ కోస్టల్ >>2

## నేడు కేబినెట్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ నేడు ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. ప్రధానంగా వైకాంగ్రెస్ పార్టీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు ప్రభుత్వం యోచి స్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

ఎస్ఐపిబిలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు. ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సిఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత పైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది.

## బిజెపికే ఢిల్లీ పీఠం!

### ఆప్‌కు రెండోస్థానం ఇచ్చిన ఎగ్జిట్‌పోల్స్
### ఒకటి, రెండు సీట్లకే కాంగ్రెస్ పరిమితం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నిల పోలింగ్‌ముగిసిన వెంటనే వెల్లడవుతున్న ముందస్తు సర్వేలు బిజెపికే మొగ్గుచూపిస్తున్నాయి. అత్యధిక సర్వేసంస్థలన్నీ కూడా బిజెపి ప్రస్తుత అదికార పార్టీ ఆమ్ ఆద్మీపార్టీకంటే ఎక్కువస్థానాలు గెలుస్తుందని అంచనావేస్తున్నారు. పీపుల్స్ పల్స్ మినహా మిగిలిన అన్ని సర్వేసంస్థలు బిజెపికి 50స్థానాలకు తగ్గకుండా వస్తాయని ప్రకటించాయి. పీపుల్స్ పల్స్ మాత్రం బిజెపికి 51 నుంచి 60 స్థానాలు వస్తాయని, ఆమ్ ఆద్మీపార్టీకి 10 నుంచి 19స్థానాలు మాత్రమే వస్తాయని అంచనావేసింది. వివిధ సంస్థల అంచనాలకు అనుగుణంగానే ఎన్నికల ప్రచారం కూడా జోరుగా సాగింది. పోటీ ఆసాంతం ఆమ్ ఆద్మీ భారతీయ జనతాపార్టీమధ్యనే నడిచిందని పోలింగ్ సరళి రుజువుచేస్తోంది. వివిధ సర్వేసంస్థలన్నీ చేసిన సర్వేలనుచూస్తే కాంగ్రెస్ పార్టీకి ఒకటిరెండు స్థానాలకు మించి రావని స్పష్టంచేస్తున్నాయి. వివిధ సర్వేసంస్థల అంచనా స్థానాలు ఈ విధంగా ఉన్నాయి. ఢిల్లీలో మొత్తం రిజిస్టరు అయిన ఓటర్లు 1.52కోట్లకుపైగా ఉన్న ఢిల్లీ ఓటర్లు ఈసారి చైతన్యం ప్రదర్శించారని స్పష్టం అవుతోంది. ఎక్కువగా కొత్తగాచేరనవారి ఓట్లు పోలింగ్‌కు ఎక్కువ రావడంతో విజయం బిజెపికే ఖాయం అని విశ్లేషకులు అంచనాలువేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి 68 స్థానాల్లోపోటీచేస్తుంటే ఆప్ మొత్తం 70 స్థానాల్లోను పోటీచేస్తోంది. 15 ఏళ్లపాటు ఢిల్లీని పాలించిన కాంగ్రెస్ గడచిన రెండుదశాబ్దాలుగా ఒక్కస్థానం కూడా సాధించుకోలేకపోతోంది. ఇప్పటివరకూ వచ్చిన ఎగ్జిట్‌పోల్స్‌ను చూస్తుంటే కనీసం ఆరుసంస్థలు బిజెపికే గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు ప్రకటించాయి.

| సర్వేసంస్థ పేరు | ఆప్ | బిజెపి | కాంగ్రెస్ | ఇతరులు |
|---|---|---|---|---|
| చాణక్య స్ట్రాటజీస్ | 25-28 | 39-44 | 2-3 | 0 |
| పీపుల్స్ పల్స్ | 10-19 | 51-60 | 00 | 0 |
| పోల్ డైరీ | 18-25 | 42-50 | 0-2 | 0 |
| వుయ్‌ప్రిసైడ్ | 46-52 | 18-23 | 0-1 | 0 |

### ఢిల్లీలో పోలింగ్ 57.7%
కేజ్రీవాల్ నియోజకవర్గంలో 54 శాతం 2లో



## హెచ్‌వన్‌బి వీసా రెన్యువల్ రద్దుకు ట్రంప్ నిర్ణయం

### బైడెన్ నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ సెనేటర్లు తీర్మానం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** అమెరికాలో ఉద్యోగాలుచేసే విదేశీయులకు ట్రంప్ ఒక్కసారిగా షాక్ ఇచ్చారు. హెచ్‌వన్‌బీ, ఎల్‌వన్ వీసాలను ఆటోరెన్యువల్ చేసుకోవడానికి ఉన్న అవకాశాన్ని రద్దుచేయాలని ఇద్దరు రిపబ్లికన్ అమెరికన్ సెనేటర్లు తీర్మానం ప్రవేవపెట్టారు. వర్క్ వీసాలను ఆటోరెన్యువల్ అనేది ఇమిగ్రేషన్ అమలుకు అత్యంత ప్రమాద కరమని వారన్నారు. హెచ్‌వన్‌బీ, ఎల్‌వన్ వీసాల గడువును పొడిగింపును పెంచుతూ బైడెన్ సర్కారు నిర్ణయించింది. గతంలో ఇది కేవలం 180 రోజు లుంటే గత సర్కారు 540 రోజులకుపెంచింది. ఈక్రమంలో ట్రంప్ కఠిన వలసల నియంత్రణ, కఠిన వీసా నిబంధనలకు ఇది అడ్డంకిగా మారుతుందని సెనేటర్లు వాదిస్తున్నారు. >>2



బుధవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి కృష్ణదేవరాయలు తదితరులు

## డేటా చౌర్యం నిరూపిస్తే 10 కోట్ల బహుమతి

### వాట్సప్ గవర్నెన్స్‌పై ఆరోపణలను ఖండించిన మంత్రి లోకేష్
### న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్, గూగుల్ క్లౌడ్ ఎండి విక్రమ్‌సింగ్, కంట్రీ డైరెక్టర్ అశుతోష్‌తో మంత్రి లోకేష్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** వాట్సప్ గవర్నెన్స్‌లో డేటా చౌర్యం నిరూపిస్తే రూ.10 కోట్లు బహుమతిగా ఇస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేప థ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు కేంద్రం అందిం >>2

## దస్తగిరి ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు

### వివేకా కేసు దర్యాప్తులో కీలక మలుపు

**ప్రభాతవార్త బ్యూరో కడప ఫిబ్రవరి 5:** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. వివేక కేసులో అప్రూవల్ గా మారిన దస్తగిరి ఫిర్యాదు మేరకు దేవిరెడ్డి చైతన్య రెడ్డి,డీఎస్పీ నాగరాజులతో సహా నలుగురి పై జీరో ఎఫ్ ఐ ఆర్ ను ఈనెల 3వ తేదీన పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్టు పులివెందుల పోలీసులు తెలిపారు. 341 , 506 , 323 ,195 (ఏ) , 330 ఐ /డబ్ల్యూ, 109 ఐపీసీ సెక్షన్ల, మరికొన్ని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి , ఏ 2 గా జమ్మలమడుగులో పనిచేసిన డి.ఎస్.పి నాగరాజు, ఏ 3 గా ఎర్రగుంట్ల సీఐ గా పనిచేసిన ఈశ్వరయ్య, ఏ4 గా కడప జైల్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన ప్రకాష్ ఉన్నారు. 2023 అక్టోబర్ లో దస్తగిరి బంధువుల అమ్మాయి ప్రేమ వివాహ విషయంలో దస్తగిరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో దస్తగిరిని ఏడు రోజులపాటు చీకటి గదిలో ఉంచి పోలీసులు చితకబాదినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అంతేకాకుండా ఈ కేసులో 2023 అక్టోబర్ నుంచి ఫిబ్రవరి 2024 >>2

## తెలుగులో కూడా ఇక ప్రభుత్వ ఉత్తర్వులు

### సర్కార్ కీలక నిర్ణయం • తొలుత ఇంగ్లీషు, తర్వాత తెలుగులో జారీ

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగు భాషలో కూడ జారీ చేయనుంది. గత నెలలోనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించగా, కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైంది. ప్రస్తుతం ఈ ప్రక్రియను హోంశాఖ ప్రారంభించింది. తొలి సారిగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన జిఒను తెలుగు భాషలో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం స్థానిక ప్రజల కోసం కీలకమైన చర్యగా భావిస్తున్నారు. ప్రతి జిఒ మొదట ఇంగ్లీషులో విడుదల కానుంది. ఆ తర్వాత రెండు రోజుల్లోపు అదే జిఒను తెలుగు భాషలో జారీ చేస్తారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ నిర్ణయాలు,ఉత్తర్వులు ప్రజలకు సులభంగా అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులు రెండు భాషల్లో జారీ చేయాలనే ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత పారదర్శకతను, భాష పట్ల గౌరవాన్ని అందచేస్తుందని భావిస్తున్నారు. తెలుగు భాషలో ఉత్తర్వుల ప్రక్రియ త్వరితగతిన కొనసాగేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

## భీమునిపట్నం బీచ్‌వద్ద అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయండి: హైకోర్టు

**విజయవాడ, ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలోని భీమునిపట్నం బీచ్ వద్ద నిర్మాణాలు అక్రమణ నిర్ధారణైతే కూల్చివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. విశాఖ జిల్లా కలెక్టర్‌తో పాటు సిఆర్‌జెడ్ జోనల్ అధికారి, ఇతర అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. భీమునిపట్నం వద్ద చేపట్టిన నిర్మాణాలను కమిటీ పరిశీలించాలని, అవి అక్రమ నిర్మాణాలని తేలితే కూల్చివేయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణ అయ్యేటప్పటికీ పూర్తి నివేదిక సమర్పించాలని కమిటీని న్యాయస్థానం ఆదేశించింది. నివేదికను సమర్పించ డంలో విఫలమైతే అధికారులు కోర్టుకు హాజర >>2

## మద్యం అక్రమాలపై 'సిట్'

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వ హయంలో జరిగిన మద్యం అక్రమాలపై సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో ఈ సిట్ ఏర్పాటయింది.,మద్యం అమ్మకాలకు సంబంధించి సిట్‌కు అవసరమైన పూర్తి సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు జారీ అయ్యాయి.

దర్యాప్తు బృందం సీఐడీ చీఫ్ ద్వారా ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.ఏర్రచందనం టాస్క్‌ఫోర్సు ఎస్పీ సుబ్బరాయుడు,అడిషినల్ ఎస్పీ కొల్లి శ్రీనివాస్, సీఐడీ ఏఎస్పీ శ్రీహరిబాబు, డోన్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శివాజీని నియమించారు. సీఐడీ డీఐజీ ఆధ్వర్యంలోనే సిట్ పనిచేస్తోందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్ బృందానికి పూర్తి అధికారాలు కల్పించారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు రాష్ట్రంలో మద్యం విక్రయాలకు సంబంధించి రూ.90వేలు కోట్ల నగదు లావాదేవీలు జరిగాయన్నది అభియోగం, నగదు లావాదేవీలతో పాటు హోలో గ్రామ్ వ్యవహారంలో కుడా పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## రిజిస్ట్రేషన్లలో అవధుల్లేని అక్రమాలు

### చర్యలకు జారీ చేసిన జీవోలు బుట్టదాఖలు
### వందల డాక్యుమెంట్లలో బయల్పడిన అక్రమాలు
### కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి బాగోతం

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఒకరిని చంపినా ఒకే కేసు..ఇద్దరిని చంపినా ఒకే కేసు..తెగించిన క్రిమినల్స్ చెప్పే మాటలివి. ఎన్ని చేసినా ఒకే మర్డర్ కేసు కదా అనేది వారి ధీమా. రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కూడ అధికా రులు కూడా అలా మారారు. ఒక తప్పు చేస్తే సస్పెన్షన్ చేస్తారు. మరలా ఆరు నెలలకు పోస్టింగ్ ఇస్తారు. మహా అయితే ప్రభుత్వ భూములు రిజిస్టర్ చేస్తే, ఒకరి ఆస్థులు మరొకరికి రిజిస్ట్రేషన్ చేస్తే చీటింగ్, క్రిమినల్ కేసులు నమోదు చేస్తారంతే కదా.. ఉద్యోగం నుంచి తొలగించడం అనేది అరుదు కదా అని ధీమాగా భావిస్తున్నారు. అందుకే క్రిమినల్ మైండ్‌తో ఉద్యోగం చేశారు. ఒకటి కాదు రెండుకాదు ఏకంగా వంద డాక్యుమెంట్ల రిజిస్ట్రే షన్‌లో వారి అక్రమాలు నిర్ధారణ అయ్యాయి. వారి అక్రమాలను పెంచి పోషించిన ఒక జిల్లా రిజిస్ట్రార్ ఒక డీఐజిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో జారీ చేసి క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు ప్రకటించింది. అయితే డీఐజిని వెంటనే ట్రాన్స్ ఫర్ చేశారు. మిగిలిన జిల్లా రిజిస్ట్రేషన్ అధికారిని కనీసం బదిలీ చేయలేదు..చర్యలు లేవు..కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వందల కోట్ల విలువైన ఆస్థుల రిజిస్ట్రేషన్‌ల అక్రమాలు నిగ్గుతేల్చడంలో రెవెన్యూ శాఖ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తోంది?

కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2022 మే నుంచి పనిచేసిన సబ్ రిజిస్ట్రార్లు అనేక అక్రమాలకు పాల్పొడినట్టు ఆరోపణలున్నాయి. ఎనివేర్ రిజిస్ట్రేషన్ కింద ఏకంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌కు కేటాయించిన భూములనే రిజిస్ట్రేషన్ చేసేందుకు ఇక్కడ బీజం పడిందంటే ఎంత బరితెగించిన సబ్ రిజిస్ట్రారో అర్థంచేసుకోవచ్చు. అలాంటి సబ్ రిజి >>2

6-2pg2exHMNWJQE.qxd:6-2pg2exHMNWJQE.qxd 01/01/01 9:44 AM Page 1





బుధవారం ఢిల్లీలో ఓటు వేసిన అనంతరం సిరా చుక్క చూపిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఆప్ అధినేత కేజ్రీవాల్, కాంగ్రెస్ ఎంపి ప్రియాంక తదితరులు

# ఢిల్లీలో పోలింగ్ 57.7%

## కేజ్రీవాల్ నియోజకవర్గంలో 54 శాతం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బుధవారం జరిగిన పోలింగ్ ముగిసేనాటికి 57.7శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. 2020లో ఇదే సమయానికి 54.2శాతం ఓట్లు పోలయ్యాయి. ఐదేళ్లనాటికంటే ఓటరు నమోదు పెరగడం, ఓటర్లలోచైతన్యం వచ్చిందనే పెరిగిన ఓటింగ్‌శాతం చెపుతోంది. మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీచేస్తున్న ఢిల్లీ అసెంబ్లీలోని 70స్థానాలకు ఒకే విడతగా పోలింగ్ జరిగింది కేజ్రీవాల్‌పోటీచేస్తున్న న్యూఢిల్లీ స్థానంలో సాయంత్రం ఐదు గంటల సమయానికి 54.27శాతం పోలింగ్‌నమోదయింది. ముఖ్యమంత్రి అతిశిమొర్లేనే పోటీచేస్తున్న కల్కాజీ స్థానంలో 51.81శాతం,మాజీ డిప్యూటి సీఎం మనీశ్‌సిసోడియా పోటీచేస్తున్న జంగ్‌పుర స్థానంలో 55.23 శాతం పోలింగ్ జరిగింది. ఆరోగ్యమంత్రి సౌరభ్‌భరద్వాజ్ పోటీచేస్తున్న గ్రేటర్ కైలాష్‌స్థానంలో 52శాతం పోలింగ్‌జరిగినట్లుతేలింది. ఢిల్లీ మొత్తంగా 1.5 కోట్లమంది ఓటర్లు పోలింగ్‌కు వస్తారని ఆశించినా 57.7శాతం మాత్రమే నమోదయింది. ఎగ్జిట్‌పోల్స్ అన్నీ బిజెపికే అవకాశం అన్న సర్వేలను వెల్లడించడంతో ఆప్‌కు ఈసారి హ్యాట్రిక్‌సాధించడం కష్టమేనన్న వాదన వస్తోంది. అలాగే ఢిల్లీలోచక్రం తిప్పిన ఆనాటి శీలాదీక్షిత్‌ప్రభుత్వమే మళ్లీరావాలంటూ ప్రచారంచేసిన కాంగ్రెస్‌కు ఒకటిరెండుమినహా స్థానాల్లో గెలుపు అవకాశాలు లేవని సర్వేలు చెపుతున్నాయి.

# విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్


>>రైల్వే జోన్ పరిధిలోకి దాన్ని మార్చేశారు. ఇంతకు ముందు గుంటూరు, గుంతకల్లు, విజయవాడ రైల్వే డివిజన్‌లు సౌత్ ఇంట్రన్ రైల్వే పరిధిలో ఉండేవి.. ఇప్పుడు వీటన్నింటినీ సౌత్ కోస్టల్ రైల్వే పరిధిలోకి తీసుకొస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కేంద్రం.

ఇక నెం.12522 ఎన్నాకుళంబరౌని రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7వ తేది నుంచి చీరాల స్టేషన్‌లో ఆగనుంది. నెం.16004 నాగర్‌సోల్‌డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ మహబూబ్‌నగర్‌లోను, నెం.22101 లోకమాన్య తిలక్ టెర్మినస్-మదురై ఎక్స్‌ప్రెస్ గుత్తిలో, నెం. 11017 లోకమాన్య తిలక్‌కారైక్కాల్ ఎక్స్‌ప్రెస్ గుత్తి, తాడిపత్రి, నెం.22669 ఎర్నాకుళంపాట్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఖమ్మం, నెం.12656 డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌అహ్మదాబాద్ నవజీవన్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో ఆగనున్నాయి. నెం.17643 చెంగల్పట్టు కాకినాడ పోర్ట్ సర్కార్ ఎక్స్‌ప్రెస్ మంగళగిరి, న్యూ గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఆగుతాయని దక్షిణ రైల్వే తెలిపింది.

నెం.12655 అహ్మదాబాద్ చెన్నై సెంట్రల్ నవజీవన్ ఎక్స్‌ప్రెస్, నెం.12611 సెంట్రల్‌హజ్రత్ నిజాముద్దీన్ గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వరంగల్, నెం.12603 చెన్నై సెంట్రల్‌హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ నెం.17643 చెంగల్పట్టుకాకినాడ పోర్ట్ సర్కార్ ఎక్స్‌ప్రెస్ మంగళగిరి, న్యూ గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఆగుతాయని దక్షిణ రైల్వే తెలిపింది. నెం.22624/22623 మదురైతాంబరంమదురై సూపర్ ఫాస్ట్ రైళ్లకు ఈ నెల 6 నుంచి 20వ తేది వరకు అదనంగా రెండు ఏసీ త్రీ టైర్, రెండు జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు అనుసంధానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# రిజిస్ట్రేషన్లలో అవధుల్లేని అక్రమాలు

>> స్ట్రార్‌కు క్రమశిక్షణ చర్యల కింద కొద్ది రోజులు ఇదే శాఖలో మరొక విభాగానికి బదిలీ చేసి మరలా కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ గానే పోస్టింగ్ ఇచ్చిన ఘనత అప్పటి రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులది. రాష్ట్ర చరిత్రలోనే ఒక చోట వేటు పడినా ఒక సబ్ రిజిస్ట్రార్‌కు అదే చోట కొద్ది రోజులకే పోస్టింగ్ ఇవ్వడం ఒక రికార్డు. అలాంటి అవినీతి సబ్ రిజిస్ట్రార్ ఉన్నత స్థాయి అవినీతి అధికారుల అండదండలుచూసుకొని మరింతపెట్రేగిపోయారు. చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం సోత్రియం భూముల అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారు. దీనిపై 'వార్త'దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించడంతో స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ సబ్ రిజిస్ట్రార్ కే.శ్యామలా దేవిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్థానంలో కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జే.సుందరేషన్‌ను నియమించారు. సుందరేషన్ కూడ శ్యామలా దేవికి తానేమి తీసిపోనని అక్రమాలకు పాల్పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేశారు. దీంతో సుందరేషన్ అవినీతిపై ఉన్నత స్థాయిలో ఫిర్యాదులు వెల్లాయి. దీంతో సుందరేషన్‌ను కూడ ఎన్‌ఓ.జీ/ఎక్స్/310/4.9.2024న సస్పెండ్ చేస్తూ కర్నూలు డీఐజి ఉత్తర్వులు జారీ చేశారు. కే.శ్యామలా దేవి, జె.సుందరేషన్ సస్పెన్షన్ తర్వాత కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అప్పటి అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్య పలు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌లో జరిగిన అక్రమాలపై విచారణ నిర్వహించారు. విచారణలో అక్రమాలు నిగ్గుతేలాయి. ఈ క్రమంలోనే ఇదే కార్యాలయంలో అక్రమంగా ఆస్థులను రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి చలానా కట్టిన తర్వాత పెండింగ్‌లో పెట్టిన(రిజిస్ట్రేషన్ జరగని డాక్యుమెంట్లు) 163 కార్యాలయం నుంచి మాయమయ్యాయి. మాయమైన డాక్యుమెంట్ల జాడ మాత్రం దొరకలేదు. ఇవన్ని వీరిద్దరికి తెలియకుండా జరగలేదు. దీంతో రాష్ట్ర స్థాయిలో కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో విచారణ ఊపందుకుంది. ఫలితంగా ఈ కార్యాలయంలో 2022, 2023, 2024లో పనిచేసిన కే.శ్యామలాదేవి 62డాక్యుమెంట్లు, జె.సుందరేషన్‌లు పలు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌లో అక్రమాలకు పాల్పడ్డారని నిర్ధారణ అయింది. అందుకే వీరిద్దరిని రిజిస్ట్రేషన్ శాఖలోని 22ఏ,1908 చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నట్లు గత నెల 17న కడప డిఐజి వివిఎస్ఆర్ ప్రసాద్ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నించడంతో వెల్లడించారు. ఈ విధంగా ప్రభుత్వ ఆస్థులు రిజిష్టర్ చేశారు. నిషేధిత భూములను రిజిష్టర్ చేశారు. చనిపోయిన వారి ఆస్థులను రిజిష్టర్ చేశారు. కోర్టులో ఉన్నా కోర్టు



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

PUBLIC SERVICES- Sri B. Sivaram, Deputy Inspector General (R&S), Kadapa, and Sri P.V.N. Babu, District Registrar, Kadapa – Common Disciplinary Proceedings under Rule 24 of the Andhra Pradesh Civil Services (Classification, Control and Appeal) Rules, 1991 – Issued.

REVENUE (VIGILANCE-II) DEPARTMENT

G.O.MS.No. 277 Dated: 29-11-2024

ORDER:

Whereas, the Government servants specified below are jointly concerned in a disciplinary case.

1. Sri B. Sivaram, Deputy Inspector General (R&S), Kadapa,
2. Sri P.V.N. Babu, District Registrar, Kadapa

2. Now, therefore, in exercise of the powers conferred by sub-rules (1) and (2) of rule 24 of the Andhra Pradesh Civil Services (Classification, Control and Appeal) Rules, 1991, the disciplinary authority hereby directs: -

i. That disciplinary action against all the said Government servants shall be taken in a common proceeding.

కడప డిఐజి, జిల్లారిజిస్ట్రార్‌లపై క్రమశిక్షణా చర్యలకు ప్రభుత్వం జారీచేసిన జీవో

ధిక్కారానికి పాల్పడి రిజిష్టర్ చేశారు. ఇంత పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్‌లకు జిల్లా స్థాయిలో సహకరించిన జిల్లా రిజిస్ట్రార్ పివిఎన్ బాబు ఆపై అధికారి అయిన డిఐజి బీ.శివరాంలపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పీ సిసోడియా గత ఏడాది నవంబర్ 29న జిఓ ఎంఎస్ నెంబర్ 277 జారీ చేశారు. కేవలం జిఓ వెలువడింది కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంతేకాకుండా డీఐజి పి.శివరాంకు కాకినాడ డిఐజిగా కొనసాగారు. అయితే కొద్ది రోజుల క్రితం డిఐజి శివరాం గుండెపోటుతో మరణించారు. ఇక మిగిలిన జిల్లా రిజిస్ట్రార్ పివిఎన్ బాబుపై ఒక్క చర్య కూడ తీసుకున్న పాపాన పోలేదు. అసలు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్లు జిఓ ఎందుకు జారీ చేశారు. జిఓ జారీ చేసిన తర్వాత చర్యలు ఎందుకు తీసుకోలేదు? అలాంటప్పుడు జిఓ ఎందుకు జారీ చేశారు? ఒక జిఓ బుట్టదాఖలా అయిందంటే అర్ధమేంటి? జిఓ వెలువడి రెండు నెలలు దాటినా ఎందుకు అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని అంతా ప్రశ్నిస్తున్నారు.

# డేటా చౌర్యం నిరూపిస్తే 10 కోట్ల బహుమతి

>> చిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు.ఈ భేటీకి కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు. ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు.దేశంలో సాంకేతికరంగం పురుడుపోసుకుంటున్న సమయంలో ఆనాడు హైదరాబాద్‌లో చంద్రబాబు ఐటీని ప్రోత్సహించారని ఇప్పుడు ఏఐ రూపంలో మరో అవకాశం వచ్చిందని లోకేశ్ అన్నారు.రాజేంద్రనాథ్ సింగ్‌తో భేటీలో ఆయనను మంత్రి నారాలోకేష్ ఘనంగా సత్కరించారు. ఆయన శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికగా అందజేసారు. ఇదే విషయం కేంద్రమంత్రికి వివరించినట్లు సమావేశ అనంతరం మీడియాకు తెలిపారు. ఏపీ అన్ని రంగాల్లో ముందుండాలన్నదే చంద్రబాబు ఆశయమన్న లోకేశ్ దీనికి కేంద్ర సహకారం కోరామన్నారు. కేంద్రమంత్రి తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులు ఏపీ తీసుకురావడానికి కల్పించాల్సిన వాతావరణంపైనా కేంద్రమంత్రితో చర్చించినట్లు తెలిపారు. డేటాసిటీల కోసం ప్రపంచవ్యాప్తంగా 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నారని అందులో 100 బిలియన్ డాలర్లు భారత్‌కు వచ్చే వీలుందని లోకేశ్ వెల్లడించారు. అందులో మెజార్టీ వాటా ఏపీకి రావాలన్నదే తమ ఆకాంక్షని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లు, ఇఎంసీ 1, 2, 3ల్లో పారిశ్రామిక వాతావరణాన్ని అభివృద్ధి చేయడంపైనా చర్చించామన్నారు. తన అమెరికా పర్యటనలో ఎదురైన అనుభవాలను సైతం వారికి వివరించినట్లు చెప్పారు. త్వరలోనే అశ్వనీవైష్ణవ్ ఏపీలో పర్యటించి విశాఖ, తిరుపతిల్లో తెలుగుదేశం హయాంలో చేపట్టిన పనులు పరిశీలించనున్నారని లోకేశ్ మీడియాకు వెల్లడించారు.వాట్సప్ గవర్నెన్స్‌లో దేశం ఏపీలో ముందడుగు వేసిందన్నారు.పౌరసేవలను అందుబాటులోకి తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. సిఎం చంద్రబాబు ప్రోత్సాహం.సహకారంతో ఇది జరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్ డేటా చౌర్యం జరిగినట్లు నిరూపిస్తే రూ.10 కోట్లు బహుమతిగా ఇస్తామని. ప్రకటించారు ఇక మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటుపై చర్చించేందుకు ఈరోజు ఉదయం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి లోకేష్ ప్రభుత్వంతరపున గూగుల్ క్లౌడ్‌కు అవసరమైన అనుమతులు, భూ కేటాయింపులు, త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనికోసం ఎపి ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఇప్పటికే చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించి, కంపెనీ తక్షణమే ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే విశాఖపట్నం ఐటీ రంగంలో కొత్త దిశలో దూసుకెళ్తుందని, తద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి దోహదపడతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## గడప,గడప కార్యక్రమం నిలిపివేత

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రణాళికా విభాగం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రణాళిక విభాగం ముఖ్య కార్యదర్శి పీయూష్ ఉత్తర్వులు ఇచ్చారు.తొలుత పార్టీ తరపు ఈ కార్యక్రమాన్ని వైకాంగ్రెస్ పార్టీ చేపట్టింది. అనంతరం దీన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేసారు. ఎన్నికలకు ముందు జగన్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల అనంతరం ఈ కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసారు.

## కూల్చేయండి: హైకోర్టు


>> కావాలని పేర్కొంది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. భీముని పట్నం బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలు కూల్చి వేయాలని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.

## కేసు నమోదు

>> వరకు కడప జైల్లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా ఉన్నప్పుడు వివేకా కేసులో వైకాపా నేతలకు మద్దతుగా మాట్లాడాలని డీఎస్పీ నాగరాజు బెదిరించాడు అని అలాగే వివేకా కేసులో నవంబర్ 2023లో కడప సబ్ జైలుకు వచ్చి సిబిఐ ఎస్పి రామసింగ్ కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి బెదిరించాడని సాక్ష్యం చెప్పినందుకు గాను రూ.20 కోట్లు ఇస్తామని చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరితో పాటు జైలు సూపరింటెండెంట్ పని చేసిన ప్రకాష్ సబ్ జైలులో వున్నన్ని రోజులు ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గతంలో పిర్యాదు చేసిన ఏటువంటి చర్యలు తీసుకోలేదు అని దస్తగిరి మరొక మారు ఫిబ్రవరి 3వ తేదీన ఫిర్యాదు చేయడంతో పోలీసులు జీరో ఎఫ్ ఐ ఆర్ కింద కేసు నమోదు చేసినట్టు తెలిసింది.

## డాన్స్ చేస్తూ కుప్పకూలి ఇంటర్ విద్యార్థిని మృతి

**కురవి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** మండలంలోని సీరోలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో మంగళవారం రాత్రి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో సపావట్ రోజా(16) విద్యార్థిని డాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలింది. విషయం తెలుసుకున్న అద్యాపక బృందం సదరు విద్యార్థిని రోజాను మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే విద్యార్థిని మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.



బుధవారం అమెరికానుంచి అమృతసర్ చేరుకున్న అక్రమ వలసదారుల విమానం

## అక్రమ వలసదారులతో అమృత్‌సర్ చేరిన

# అమెరికా విమానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపిన అమెరికా ప్రభుత్వం కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. 104 మందితో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ- 17 బుధవారం మధ్యాహ్నం 1.55 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగింది. వీరిలో 30 మంది పంజాబ్, 33 మంది హర్యానా, 33 మంది గుజరాత్ వాసులతో పాటు మహారాష్ట్ర నుంచి ముగ్గురు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురు, ఇద్దరు చండీగడ్ వాసులు ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వెనక్కి పంపేముందు ప్రతిఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు ఢిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని వివరించారు. అమెరికా హోంలాండ్ అధికారుల లెక్కల ప్రకారం 20,407 మంది భారతీయుల వద్ద సరైన పత్రాలు లేనట్లు గుర్తించిన అధికారులు 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ నిర్బంధంలో ఉన్నారు. తొలివిడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు. అక్రమవలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాలో ఉన్న 5,000 మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు పెంటగాన్ సిద్ధమైంది. ఇప్పటికే కొంతమందిని సైనిక విమానాల్లో గటేమాలా, పెరు, హోండూరస్ తదితర దేశాలకు పలువురిని తరలించింది. అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాల పట్ల ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

# 'మహాకుంభ్'లో ప్రధాని మోడీ

>> వద్ద పుణ్యస్నానం ఆచరించారు. ఆ తర్వాత గంగానదికి హారతి ఇచ్చి పూజలునిర్వహించారు. ప్రయాగరాజ్ విమానాశ్రయంలో దిగినప్రధానిమోడీ అక్కడినుంచి అరైల్‌ఘాట్‌కువెళ్లారు. ఘాట్‌నుంచి బోటులోప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం త్రివేణి సంగంలోప్రధానిపుణ్యస్నానం ఆచరించారు. అంతకుముందు అక్కడి బోటులోప్రయాణించారు. స్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులకు పడవనుంచే అభివాదంచేస్తూ ముందుకు సాగారు. ఆయన వెంట యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌కూడా ఉన్నారు. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ మహాకుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా భారత్‌తోపాటు విదేశాలనుంచి భారీ సంఖ్యలో భక్తులువచ్చి త్రివేణి సంగమంలో స్నానమాచరిస్తున్నారు. ఈనెల 26వ తరకూ ఈ వేడుక జరుగుతుంది. బుధవారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్‌రిజిజు కూడా పుణ్యస్నానమాచరించారు. మొత్తం ఇప్పటివరకూ 38 కోట్లమంది పుణ్యస్నానాలుచేసారని యుపి సమాచార శాఖప్రకటించింది. ఈచరిత్రాత్మక సమయంలో రాజకీయాలు చేయవద్దని చెప్పారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ మార్గదర్శకాలను పాటించాలన్నారు. మహాకుంభమేళాప్రారంభానికిముందు ప్రధానిమోడీప్రయాగరాజ్‌కువెళ్లారు. రూ.5500 కోట్లతో అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలుచేసారు.

# ఎపిఎస్ ఆర్టీసీకి బోర్డు ఏర్పాటు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీకి బోర్డును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 17 మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది. ఛైర్మన్ కొనకళ్ల నారాయణ సహా ఆరుగురు నామినేటెడ్ సభ్యులు, 11 మంది అధికారులతో ఆర్టీసీ బోర్డును ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆర్టీసీ ఎండీ, ఆర్థిక, రవాణా, సాధారణ పరిపాలన శాఖ, ఇతర శాఖలు, విభాగాల ఉన్నతాధికారులతో బోర్డును ఏర్పాటు చేసింది. బోర్డులో కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రాతినిధ్యం వహించేలా అధికారులు ఉండనున్నారు. రెండేళ్ల పాటు ఆర్టీసీ వ్యవహారాలను పర్యవేక్షించేలా బోర్డును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

## కేంద్రమంత్రి కుమారస్వామితో మంత్రి లోకేశ్ భేటీ

### విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర భారీపరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అక్కడే ఉన్న ఆయన తండ్రి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి సుమారు రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసినందుకు కుమారస్వామికి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎపి ప్రజల సెంటిమెంట్‌తో పాటు వేలాదిమంది కార్మికుల ఆందోళన, మనోభావాలను అర్థం చేసుకుని పెద్దమనసుతో సహకారం అందించారని కొనియాడారు. స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయడం, ఉత్పాదకత పెంపుదలకు చర్యలు చేపట్టడం, కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకోవడంలో మీ చొరవ శ్లాఘనీయమని అన్నారు.అనకాపల్లి వద్ద ప్రైవేటురంగంలో ఏర్పాటుకానున్న ఆర్సెలర్స్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ ఉక్కు పరిశ్రమ వల్ల ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం తరపున అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.

**క్యాన్సర్ బాధితుడికి మంత్రి నారాలోకేష్ సాయం**

క్యాన్సర్ చికిత్సకు సాయం చేయాలంటూ ఓ బాధితుడి కుటుంబం పెట్టిన ట్వీట్‌కు మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. అప్పటికప్పుడు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.3 లక్షలకు ఎల్వోసీ మంజూరు చేశారు. బాధితుడి కుటుంబంతో తన టీమ్ మాట్లాడి వివరాలు సేకరించిందని చెప్పారు. దీంతో క్యాన్సర్ చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వం తరఫున భరించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

గుంటూరు జిల్లా ధర్మకోటకు చెందిన గార్లపాటి బ్రహ్మయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షల్లో ఆయన క్యాన్సర్ బారిన పడినట్లు తేలింది. చికిత్సకు సుమారు రూ.5 లక్షల వరకు అవుతుందని వైద్యులు తెలిపారు. బ్రహ్మయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో ఆయన కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేశ్ ను సాయం కోరారు. ట్విట్టర్ లో వివరాలు పోస్టు చేస్తూ ఆదుకోవాలంటూ మంత్రి నారా లోకేశ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ ట్వీట్ కు స్పందించిన మంత్రి.. తన టీమ్ ఫోన్ చేస్తుందని చెప్పారు. బాధితుడి వివరాలు తెలుసుకున్న తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్వోసీ జారీ చేశారు. కాగా, అడిగిన వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేశ్ కు బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రెన్యువల్ రద్దుకు ట్రంప్ నిర్ణయం

>> అందువల్ల బైడెన్ నిర్ణయాన్ని రద్దుచేయాలని ఆ ఇద్దరు తీర్మానం ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వ నిబంధనను 2025 జనవరి 13న డిపార్టుమెంట్ ఆఫ్‌హోమ్‌ల్యాండ్‌సెక్యూరిటీ ఖరారుచేసింది. ఇది వలసదారులు,శరణార్థులు, గ్రీన్‌కార్డుదారులు హెచ్‌వన్‌బి ఎల్‌వన్ వీసాదారుల భార్యలపై ప్రభావంచూపించింది. భారీ సంఖ్యలో వర్క్ వీసాలపై పనిచేస్తున్న భారతీయులు లబ్దిపొందారు. సెనేటర్లు జాన్‌కెన్నెడీ, రిక్‌స్కాట్‌లు కాంగ్రెస్ రివ్యూయాక్ట్‌కింద గతనెల 31న బైడెన్ నిర్ణయానికి రద్దుతీర్మానంప్రతిపాదించారు. కెన్నడీ మాట్లాడుతూ గత సర్కారునిర్ణయం ప్రమాదకరమైనదన్నారు. బైడెన్ కార్యవర్గం వర్క్ పర్మిట్స్‌ను ఆటోమేటిక్‌గా 540 రోజులు పొడిగించేలా నిబంధన తీసుకొచ్చింది. ఇది ఇమ్మిగ్రేషన్‌చట్టాల అమలును దెబ్బతీస్తుంది. అమెరికా భద్రతకు సైతం ముప్పు తెస్తుందని కెన్నడీ వ్యాఖ్యలుచేసారు. బైడెన్ నిర్ణయాన్ని స్కాట్ ఖండించారు. అక్రకమ వలసదారులు ఏళ్లతరబడి అమెరికాలో ఉద్యోగాలుచేసేందుకు ఇది సహకరిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ నిబంధనలు రద్దుచేయకుండా అక్రమ వలసదారులను గుర్తించడం కష్టమని అభిప్రాయం వ్యక్తంచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 06-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
నవమి రా.10.54
కృత్తిక రా.7.28
వర్జ్యం : ఉ.8.06-9.42
దు.ఉ.10.36-11.12
2) మ.3.10-3.56
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగాలలో స్థానమార్పులు.

**వృషభం:**భూ, గృహ లాభం పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మిథునం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వస్తులాభం ప్రయాణాలలో పరిచయాలు.

**కర్కాటకం:**దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. సోదరుల కలయిక. కాంట్రాక్టు లభిస్తాయి.

**సింహం:**నూతన పరిచయాలు పెరుగుతాయి. పనులలో విజయం సాధిస్తారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి సంఘంలో ఆదరణ పొందుతారు. బంధువుల నుండి సాయం అందిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. అనుకోని సమస్యలు ఎదురవుతాయి. వాటిని పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకొంటారు. ధనవ్యయం పెరుగుతుంది.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఉద్యోగాలలో బదలీలు వుంటాయి.

**మకరం:**కుటుంబ సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది.

**కుంభం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. స్వల్పధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

06-02Pg3exHMNWJQEP.qxd:06-02Pg3exHMNWJQEP.qxd 01/01/01 8:08 AM Page 1



# టిటిడిలో అన్యమత ఉద్యోగులపై బదలీవేటు

## చైర్మన్ తొలి హామీపై ఉత్తర్వులు జారీ

## 18 మందిని విధులకు దూరంపెట్టిన పాలకమండలి

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూయేతర ఉద్యోగుల బదిలీ,స్వచ్ఛంద పదవీవిరమణ చేయించి ఇంటికి సాగనంపుతామని టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారానికి ముందే చెప్పిన హామీని తాజాగా ఇప్పుడు అమలుచేయించారు. దేవుని కొలువులో ఉంటూ భక్తులు సమర్పించే కానుకలతో గోవిందుని సేవచేయాల్సిన ఉద్యోగులు ఇతర మతాల ఆచారాలు పాటిస్తూ లక్షలాదిరూపాయలు వేతనాలు తీసుకుంటుండటం విశేషం.దీనిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేసిన టిటిడి పాలకమండలి రాష్ట్ర దేవాదాయశాఖ చట్టం 1060, 24-10-1989 ప్రకారం హిందుమత సాంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి టిటిడిలో ఉద్యోగం పొందిన తరువాత నిబంధనలకు విరుద్ధంగా, దేవుని పవిత్రతను దెబ్బతీస్తున్న కొందరు ఉద్యోగులను గుర్తించిన టిటిడి పాలకమండలి దీనికి సంబంధించి 2024 నవంబర్ 18వతేదీ బోర్డులో తీర్మానం చేశారు. ఆ మేరకు ఇప్పుడు టిటిడిలోని పలు కీలక విభాగాల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 18మంది అన్యమత ఉద్యోగులను ఎట్టకేలకు బదిలీ చేస్తూ టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఉత్తర్వులు జారీచేశారు. అంతేగాక హిందూమతేతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే టిటిడి నిర్వహించే దేవుని ఉత్సవాల్లోనూ హాజరవుతున్న 18మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు వెలువడ్డాయి. వీరిలో డిప్యూటీ ఇఒ స్థాయి అధికారితోబాటు ఇద్దరు కళాశాలల ప్రిన్సిపాళ్ళు కూడా ఉండటం గమనార్హం. ఇప్పుడు బదిలీచేసిన హిందూయేతర ఉద్యోగులను టిటిడి ఆలయాల్లో జరిగే ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని ఆదేశాల్లో స్పష్టం చేశారు.టిటిడి ఆధ్వర్యంలోని టిటిడి పరిపాలన భవనంలోని వెల్ఫేర్‌విభాగంలో డిప్యూటీ ఇఒ ఎ.ఆనందరాజు, పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి.అసుంత, ఎస్వీఆయుర్వేదకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుడిక్సిట్ , ఆయుర్వేదకళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కె.వి. విజయభాస్కర్‌రెడ్డి, వేలంవిభాగంలోని జనరల్ మేనేజర్ వద్ద ఎఇఒగా ఉన్న ఎ.రాజశేఖరబాబు, పద్మావతి మహిళ డిగ్రీ, పిజి కళాశాల అధ్యాపకురాలు కె.సుజాత, గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు కె.ప్రతాప్, ఎస్వీఆర్ట్సు కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకుడు కె.మనేక్స వదయాన్, కాంట్రాక్టు హాస్టల్ వర్కర్ ఎన్‌సి భీమన్న, ఉద్యోగుల శిక్షణాకేంద్రం శ్వేతలో ఆఫీసు సబార్డినేట్ విబి కోమలాదేవి, తిరుమలలోని విద్యుత్‌విభాగం డిఇ కార్యాలయంలో ఎలక్ట్రికల్ హెల్పర్ ఎం.శేఖర్, తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్న ఎ.సౌభాగ్యం, తిరుపతిలోని సిఇ కార్యాలయంలో ఎఇ ఎంఎస్ కన్నిగ,తిరుపతి అక్కారంపల్లిలోని ఎస్వీపూర్ హోమ్‌లో ఎంఎన్ఒ టి.నారాయణస్వామి, సిఇ కార్యాలయంలో ఎలక్ట్రికల్ అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ జి.ఆశీర్వాదం, బర్డ్ ఆస్పత్రిలో హెడ్‌నర్సు టి.కల్యాణి, నర్సు ఎస్.రోసి, కేంద్రీయ వైద్యశాల తిరుపతిలో రేడియోగ్రాఫర్ జి.గోపి హిందూయేతర ఉద్యోగులుగా టిటిడిలో ఉండటంతో వీరిని బదిలీ చేశారు. గతంలోనూ పలువురు అధికారులు టిటిడిలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ప్రతి ఆదివారం ఉదయం ఏకంగా టిటిడి వాహనంలోనే ప్రార్థనా మందిరాలకు వెళ్ళిన సందర్భాలు అనేకం ఉన్నాయి.



విశాఖ రైల్వేస్టేషన్ ఇమేజ్ ఫోటో

## విశాఖ రైల్వే జోన్ ఎఫెక్ట్!

### - మరోసారి గుంతకల్లు రైల్వే డివిజన్ కుదింపు

### - రైల్వే కొత్త జోన్‌లు, డివిజన్‌ల ఏర్పాటుతో 332.62 కి.మీలు కోల్పోనున్న గుంతకల్లు రైల్వే డివిజన్

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త** విశాఖ పట్నం ప్రధాన కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు సంబంధించి తాజాగా ప్రాజెక్టు సమగ్ర నివేదిక(డిపిఆర్)ను సమర్పించమని,రైల్వే బోర్డు యాజమాన్యం, సంస్కరణల విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్‌కుమార్ ఓఎస్‌డిని ఆదేశించారు. కేంద్ర క్యాబినెట్ 2019ఫిబ్రవరి 28న విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను,కొత్తగా రాయగడ రైల్వే డివిజన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పట్లో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని విజయవాడ,గుంటూరు,గుంతకల్లు డివిజన్‌లను కలుపుకొని దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. డివిజన్ కేంద్రాన్ని ఎత్తివేసి విశాఖను జోనల్ ప్రధాన కేంద్రం చేయడం పట్ల ప్రజల నుంచి ఆక్షేపణలు రావడంతో తాజాగా పలస-విశాఖపట్నం- దువ్వాడ, కునేరు-విజయనగరం,నౌపాడు-పర్లాకిమిడి,బొబ్బిలి-సాలూరు,సింహాచలం-దువ్వాడ-విశాఖ స్టీల్‌ప్లాంట్-జగ్గయ్య పాలెం సెక్షన్లలోని 410కి.మీలతో విశాఖ రైల్వే డివిజన్‌ను కొనసా గిస్తూ, అదనంగా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని విజయవాడ,గుంటూరు,గుంతకల్లు డివిజన్‌లను కలుపుకుని దక్షిణ కోస్తా రైల్వేజోన్‌ను ఏర్పాటు చేయాలని రైల్వే బోర్డు నిర్ణయించింది. ఇందులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో రాయచూరు- వాడి108కి.మీ సెక్షన్‌తో పాటు,గుంటూరు డివిజన్‌లోని విష్ణుపురం-పగిడిపల్లి-జన్ పహాడ్-140కి.మీలను సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ చేయాలని నిర్ణయించారు. అలాగే సికింద్రాబాద్ డివిజన్‌లోని కొండపల్లి- మొటుమర్రి 46కి.మీల సెక్షన్‌ను విజయవాడ డివిజన్‌లో బదిలీ చేయాలన్నారు.

# పిచ్చాటూరు ప్రాజెక్టు వద్ద వ్యూటవర్

**శ్రీకాళహస్తిఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తికి సుమారు 35 కిలో మీటర్ల దూరంలోని ఆరణియార్ మీడియం సాగునీటి ప్రాజెక్టు వద్ద తుడా నిధులు రూ.2కోట్లతో వ్యూటవర్,బోటింగ్ జెట్టి పనులను కలెక్టర్ వెంకటేశ్వరన్ ప్రజాప్రతినిధులు,ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో పర్యాటకం అభివృద్ధికి ఎన్నో సదుపాయాలున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. సత్యవేడు శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి ఇరిగేషన్ ఇఇ మదన గోపాల్‌తో కలసి ఆరణియార్ ప్రాజెక్టు వద్ద అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆరణియార్ ప్రాజెక్టు వద్ద మత్స్యశాఖ రూ.14లక్షలు ప్రధాని మత్స్య సంపదయోజన పథకంలో ఏర్పాటు చేసిన పథకంలో చేపలను ప్రాజెక్టులో వదలి పెట్టారు. అలాగే అక్వేరియం చేపల పెంపకం యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా సత్యవేడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నారాయణ వనం మండలం పాలమంగళం గ్రామం నుంచి రెండు ఎలక్కాటూరు,కాశీమిట్ట గ్రామాలకు సుమారు రూ.20లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డుపనులకు భూమి చేసారు. అలాగే శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం పాఠశాలలో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఇక్కడ అమలు జరుగుతున్న మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై భోజనం సరఫరా మెను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిచ్చాటూరు గ్రామం నుంచి దళిత వాడ వరకు రూ.13.5 లక్షల తో నిర్మించిన నూతన రోడ్డును ఎంఎల్‌ఏ, కలెక్టర్ కలసి ప్రారంభించారు.



టవర్‌వ్యూను పరిశీలిస్తున్న కలెక్టర్,వివరిస్తున్న ఇఇ

# ప్రభుత్వ విజిలెన్స్ నివేదికలపై టిటిడిలో అంతా గప్‌చుప్!

**తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో నిబంధనలకు విరుద్ధంగా ఇంజనీరింగ్ పనులకు భారీ మొత్తంలో నిధుల కేటాయింపుపై అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై గత ఏడాది విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం లోతుగా దర్యాప్తు చేపట్టింది. ఇందులో భాగంగా టిటిడి వార్షిక బడ్జెట్ 5వేల కోట్ల రూపాయలు అంచనా అయితే అందులో గత ఏడాదిలోనే నాలుగునెలల కాలంలోనే 1,500కోట్ల రూపాయలు ఇంజనీరింగ్ విభాగంలో పనులకు గత ప్రభుత్వం నిధులు కేటాయించడం పెద్ద దుమారాన్ని రేపింది. గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి ఆదేశాలతో ఇంజనీరింగ్ పనుల్లో అక్రమాలు జరిగాయని, అవినీతిమయమైందని ఆరోపణలపై గతంలోనే 58మంది ఇంజనీరింగ్ అధికారులతో బాటు ఇద్దరు మాజీ ఛైర్మన్‌లు మాజీ ఇఒలు విశ్రాంత సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, మాజీ విశ్రాంత ఇఒ ఏవి ధర్మారెడ్డిలతో బాటు టిటిడి ఎఫ్ఎసిఎఒ బాలాజీలకు ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం నోటీసులు కూడా జారీచేసిన విషయం విదితమే. ఈ నోటీసులపై ఇంజనీరింగ్ అధికారులు తలలుపట్టుకుని ధర్మకర్తలమండలి, ఉన్నతాధికారుల ఆదేశాలతోనే తామిలా చేయాల్సి వచ్చిందని సమాధానాన్ని విజిలెన్స్ అధికారులకు విన్నవించుకున్నట్లు తెలిసింది. ఇదే అంశంపై గత ఏడాదిలోనే నోటీసులు అందుకున్న మాజీ ఛైర్మన్‌లు ,మాజీ విశ్రాంత ఇఒలు ,ఎఫ్ఎసిఎఒలు విజిలెన్స్ అధికారులకు తగిన సమాధానం లేకపోయిందనేది కొసమెరుపు. గత ఏడాది నవంబర్‌లోనే ఈ వ్యవహారం ఎక్కడకు దారితీస్తుందనేది టిటిడిలో సంచలనంగా మారింది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌లుగా సుబ్బారెడ్డి నాలుగుసంవత్సరాలు, ఛైర్మన్‌గా ఆఖరు ఏడాదిలో భూమన కరుణాకర్‌రెడ్డి వ్యవహరించారు. వీరి పాలనలో టిటిడి ఇఒలుగా విశ్రాంత మాజీ సిఎస్ జవహర్‌రెడ్డి, ధర్మారెడ్డిలు బాధ్యతలు నిర్వర్తించారు. వీరిరువురూ టిటిడిలో సర్వంతామై చక్రం తిప్పారని, దర్శన టిక్కెట్ల నుండి చివరకు ఇంజనీరింగ్ పనులకు భారీ మొత్తంలో నిధులు కేటాయించడం, శ్రీవాణి ట్రస్ట్ పేరుతో విరాళాల రూపంలో నిధులు సేకరణ తదితర వాటిపై తిరుపతికి చెందిన బిజెపి నేత,టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, బిజెపినేత నవీన్‌కుమార్‌రెడ్డి, జనసేననేత కిరణ్‌రాయల్ ప్రభుత్వానికి ఆధారాలతో ఫిర్యాదు కూడా చేశారు. దీంతో కూటమి ప్రభుత్వం గతంలో టిటిడిలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ప్రభుత్వ విజిలెన్స్ ను ఆదేశించడం, దాదాపు 20మందివరకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం అధికారులు గత ఏడాది తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో సోదాలు చేశారు. ఇంజనీరింగ్ విభాగం, ఆర్జితసేవా టిక్కెట్ల కార్యాలయం, సిఇ కార్యాలయం ,రోడ్లనిర్మాణానికి సంబంధించి కార్యాలయాల్లో కంప్యూటర్లు తనిఖీ చేశారు. రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే వీటన్నిటిపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ నివేదికల చర్యలు ఏంటనేది అంతా గప్‌చుప్‌గానే మిగిలిందని టిటిడి ఉద్యోగులు గుసగుసలు.

## కుప్పం నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి

### అధికారులతో సిఎంవో సమీక్ష

**విజయవాడ.ఫిబ్రవరి5.ప్రభాతవార్తప్రతినిధి:** కుప్పం నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శ నియోజక వర్గరంగా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. నియోజకవర్గాన్ని రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దుతానని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా కుప్పం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు సీఎంవో సమీక్షలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఆ నియోజకవర్గంలో గ్రివెన్స్ లోని ఫిర్యాదులతో పాటు భూ వివాదాలు, భూసమస్యల సత్వర పరిష్కారం కోసం చర్యలపై అధికారులతో చర్చిస్తున్నారు. అంతేకాకుండా కుప్పాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలనే సీఎం ఆదేశాల మేరకు సీఎంవో కార్యాచరణ రూపొందించింది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రైతులకు లాభసాటి వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, సాగు, తాగు నీటి ఎద్దడికి పరిష్కారం వంటి అనేకమైన సమస్యలపై అధికారులకు సీఎంవో దిశానిర్దేశం చేస్తోంది.

# ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఎపిలో ఏర్పాటు చేయండి

### - కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి లోకేష్ వినతి

### - విశాఖలో త్వరలోనే కొత్త పరిశ్రమల కార్యకలాపాలు

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌ల ప్రకటించిన ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంది నారా లోకేష్ కేంద్ర రైల్వే ఐటీ,ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. కేంద్ర మంత్రిని కలవడానికి ప్రత్యేకంగా ఢిల్లీ వచ్చిన ఆయన మంగళవారం రాత్రి ఇక్కడ రైల్‌భవన్‌లో సుమారు రెండు గంటల పాటు సమావేశమయ్యారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో రాబోతున్న అవకాశాలను అందిపుచ్చుకోడానికి ఏపీ సిద్ధంగా ఉందని, ఇందుకు కేంద్రం సహకరించాలని కోరారు. విశాఖలో తాము ఏర్పాటు చేయాలనుకున్న డేటాసిటీకి సహకరించాలన్నారు. భేటీ అనంతరం లోకేష్ విలేకర్లతో మాట్లాడారు. ఏపీలో ఐటీ,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో మేం చేపట్టబోయే కార్యక్రమాలేంటి?కేంద్రం నుండి ఏం ఆశిస్తున్నామో వివరించారు. వై2కే వల్ల ఆనాడు హైదరాబాద్‌లో ఐటీని ప్రోత్సహించాం. ఇప్పుడు ఏఐ రూపంలో అలాంటి అవకాశం దేశానికి, ముఖ్యంగా విశాఖకు వచ్చిందని కేంద్ర మంత్రికి చెప్పాను. ప్రత్యేక ఆర్థిక మండళ్ళు ,డేటా సిటీల ఏర్పాటుపై కేంద్ర ఆర్థికమంత్రితో మాట్లాడాలని కోరాను.ఏపీ అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని, అందుకు మీరు అన్ని సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి హామీనిచ్చారు. ఆయన సూచనలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని లోకేష్ వివరించారు. అదే మా స్వార్థం' ఐటీ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులను ఏపీకి తీసుకురావడానికి కల్పించాల్సిన వాతావరణంపై కేంద్ర మంత్రితో చర్చించాం. డేటా సిటీల కోసం ఏటా ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నారు.

## సిఎం కాన్వాయ్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మృతి

### - అమీన్ బాబు మృతిపట్ల విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు కాన్వాయ్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మరణించారు. అమీన్ బాబు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్ బాబు విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున అమీన్ మృతి చెందారు.

## వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్న డి సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్నారు.ఆ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారికంగా ప్రకటన విడుదల చేసారు.పవన్ జ్వరంతోపాటు స్పాండిలైటిస్ ఇబ్బంది పడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్నారు. వీటి మూలంగా గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కల్యాణ్ గారు హాజరు కాలేకపోవచ్చునని డి సీఎం కార్యాలయం తెలిపింది.

# జగన్ 2.0 తథ్యం - ఈసారి కార్యకర్తలకే ప్రాధాన్యం : మాజీ సిఎం



**విజయవాడ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరోసారి జగన్ 2.0ని చూడబోతున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం జగన్ ఎలా పని చేస్తాడో చూపిస్తానన్నారు.తొలివిడతలో ప్రజల కోసం తాపత్రయం పడ్డాను. వారికి మంచి చేసే విషయంలో కార్యకర్తలను ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వలేకపోయానన్నారు.బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడు చంద్రబాబు మిమ్మల్ని పెడుతున్న కష్టాలు, బాధలను చూశాను. ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి చట్టం ముందు నిలబెడతానన్నారు.అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు చేస్తామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు, దొంగకేసులు పెడతారు. జైల్లో పెట్టినా భయపడాల్సిన పనిలేదు. కార్యకర్తలకు నేను అండగా నిలుస్తా. మళ్లీ అధికారంలోకి వస్తామన్నారు.ఈ సారి గురితప్పదు.మనం . 30 ఏళ్ల పరిపాలన చేస్తామన్నారు.చంద్రబాబు ఆయన అవినీతిని కప్పిపెట్టుకోవడానికి మనల్ని చాలా మాటలంటున్నారు.అన్ని వింటున్నాను.,చూస్తున్నాను.అన్నింటికి బదులిద్దామన్నారు.ఎవ్వరు వెంట లేనప్పుడే వైకాంగ్రెస్ పార్టీ జనంలోకి వెళ్ళింది.బయటకు వెళ్ళేవారిని ఆపలేమన్నారు.ఎవో కారణాలు చెబుతారు.వాటిని పట్టించుకోనవసం లేదు.మొన్న ఎన్నికల్లో మనకి అధికారం,సీట్లు రాకపోవచ్చును.మేజార్టీ ఓటర్లు మన వెంట ఉన్నారన్నారు. సంపద సృష్టించి పేదలకు పంచుతానని చంద్రబాబు చెప్పారు. కానీ ఈ 9 నెలల్లో సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేయలేదు. చంద్రబాబు హామీలను అమలు చేయలేరని నేను ముందే చెప్పాను. చంద్రబాబును నమ్మటం అంటే చంద్రముఖిని నిద్రలేపటమే. రాష్ట్ర బడ్జెట్, చంద్రబాబు హామీల ఖర్చుల గురించి ప్రజలకు వివరంగా చెప్పాను. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. త్వరలోనే జమిలీ ఎన్నికలు అంటున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అఖండ మెజార్టీతో వైఎస్సార్‌సీపీ గెలుస్తుంది.

# తిరుమల సమాచారం

## 11 నుండి త్రైమాసిక మెట్లోత్సవం

### - మూడు రోజులు సామూహిక భజనలు



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 11వతేదీ మంగళవారం నుండి 13వతేదీ గురువారం వరకు మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవం జరుగుతుంది. తిరుపతిలో 11,12తేదీల్లో మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4గంటల వరకు భజనమండళ్ళు సామూహిక భజన కార్యక్రమాలు , నామసంకీర్తన, ధార్మికసందేశాలు, మహనీయులు మానవాళికి ఉపదేశాలు తెలియజేస్తారు. సాయంత్రం సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. 13న ఉదయం 8.30గంటలకు సామూహిక నామసంకీర్తన, 9.30గంటల నుండి స్వామీజీల ధార్మిక సందేశాలు ఇవ్వనున్నారు. 12న ఉదయం 4.30గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. గతంలో ఎందరో మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రి పర్వతాన్ని కాలినడకన అధిరోహించి స్వామివారి అనుగ్రహం పొందారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలని తలంపుతో దాస సాహిత్య ప్రాజెక్టు మెట్లోత్సవం కార్యక్రమం నిర్వహిస్తోంది.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభా తవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ప్రముఖులు దర్శించుకున్నారు. వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో భారత మహిళ క్రికెటర్ స్మృతి మంధాన, హిమాచల్‌ప్రదేశ్ మాజీ సిఎం జైరాంతాగూర్ స్వామివారి ఆశీస్సులందుకున్నారు.

## అందరి సమన్వయం.. సహకారం


### - రథసప్తమిన అశేషభక్తులకు సంతృప్తికర సేవలు

### - వాహనసేవల వీక్షణంతో భక్తులు ఆనందపరవశం



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన మాఘమాసంలో సప్తమితిథిన మంగళవారం రథసప్తమిరోజున ఉదయం నుండి రాత్రి వరకు ఏడుకొండల్లో అంగరంగవైభవంగా ఏడు వాహనసేవలు ఊరేగాయి. ఈ వాహనసేవల వీక్షణకు ముందురోజు రాత్రే 2లక్షలమంది భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి చేరుకున్నా 24గంటలుపాటు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, పోలీసు, విజిలెన్స్, శ్రీవారిసేవకులు, ఇతర డిప్యూటేషన్ సిబ్బంది విజయవంతంగా భక్తులకు సేవలందించడం అభినందనీయం. గత పదిరోజులు నుండి పక్కా ప్రణాళికలు....కార్యాచరణతో టిటిడి ఉద్యోగులు, తిరుపతి జిల్లా పోలీసుయంత్రాంగం, టిటిడి నిఘాభద్రత విభాగం సమన్వయంతో పనిచేయడంతో 2లక్షలమంది పైగా భక్తులకు ఏడువాహనసేవలు వీక్షణం ప్రశాంతంగా చేయించారు. సాధారణంగా ఏడుకొండలపై 70వేలమంది భక్తులు పెరిగితేనే అటు స్వామివారి దర్శనం ఇటు వసతి సదుపాయం గగనంగా మారుతుంది. టిటిడి అధికారులు తలలుపట్టుకునే పరిస్థితి ఎదురవుతుంది. అలాంటిది ఒక్కసారిగా 2.50లక్షలమంది భక్తులు కిటకిటలాడినా చిన్నపాటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడం టిటిడి పనితీరు అభినందనీయం. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో గంటలుగంటలు నిరీక్షించి వేచివున్న ,ప్రతి భక్తునికి శ్రీవారిసేవకులు, పోలీసులు, టిటిడి నిఘాభద్రత సిబ్బంది, ఉద్యోగులు చక్కటి సేవలందించి అన్నప్రసాదాలు, తాగునీరు, టీ అందించి భక్తుల మన్ననలు అందుకున్నారు. అశేషభక్తులకు నిరంతరాయంగా సకల సదుపాయాలు కల్పించడం వెనుక టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్ఒ మణికంఠచందోలు ,విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర తదితరులు తమతమ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ స్వయంగా పరిశీలించారు. రథసప్తమిని విజయవంతం చేసి భక్తులకు సకల సేవలందించిన టిటిడి అధికారులు,సిబ్బంది, పోలీసు,స్కౌట్స్ గైడ్స్ ,శ్రీవారిసేవకుల సమిష్టి పనితీరును టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ప్రత్యేకంగా మీసేవలు అమూల్యం,అనిర్వచనీయమంటూ అభినందించారు.

## కొండపై అన్యమత వాహనం వివాదం




**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల కొండపై మరోసారి అన్యమతవాహనం వివాదాన్ని రేపింది. తిరుమలలో గోవిందుని నామం, గోవిందుని ఫోటోతప్ప మరెలాంటి నామం ఉచ్ఛరణ చేయకూడదని, అన్యమతస్థులు ఉండరాదని ఆదేశాలు. ఈ నేపథ్యంలో తిరుమలలో బుధవారం ఉదయం ఓ కారు ఏకంగా అన్యమతస్టిక్కర్ ఉండటం పెద్ద దుమారాన్ని రేపింది. కారుకు ఉన్న స్టిక్కర్‌తో అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బంది పంపేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. సాధారణంగా అలిపిరి తనిఖీల్లో నిషేధత వస్తువులు ఉన్నా, అన్యమత ప్రతిమలు, పేర్లు, రాజకీయపార్టీల గుర్తులతో ఉన్న వాహనాలను అనుమతించరు అలాంటిది బుధవారం ఓ కారును ఎలా తిరుమలకు పంపారనేది ప్రశ్నార్థకం. ఈ కారు బుధవారం ఉదయం స్వేచ్ఛగా తిరుమలలో తిరుగుతుండటంతో భక్తులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమిళనాడు భక్తులు ఈ కారులో దర్శనానికి వచ్చినట్లు కనుగొన్నారు.

## శివయ్య సేవలో హిమాచల్ ప్రదేశ్‌మాజీ సిఎం



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం హిమచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జయరాం ఠాకూర్ కుటుంబసభ్యులతో వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన ప్రతి సారి జయరాం ఠాకూర్ వాయులింగేశ్వరుని దర్శించుకోవటం జరుగుతుంది. నిత్యశివభక్తుడుగా ఉన్నారు.వారికి దక్షిణగోపురం వద్ద ఆలయ మర్యాదలతో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనందకుమార్ స్వాగతం పలికారు.దేవస్థానం తరఫున ప్రోటోకాల్ మేరకు ఆలయ పిఆర్ఓ రవి వేదపండితులతో స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న మాజీ ముఖ్యమంత్రికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి కోలా ఆనంద్‌చే స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

వార్త


మనిషి ఆకలితో ఉన్నప్పుడు, అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# మృత్యు 'దారి' మారాలి..

మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసమే అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రహదారుల నిర్మాణానికి ముఖ్యంగా గత రెండు,మూడు దశాబ్దాలుగా అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. లక్షలాది కోట్ల రూపాయలు వ్యయం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల ప్రకారమే దేశంలో రహదారులు అరవైనాలుగు లక్షల కిలోమీటర్లకుపైగా ఉన్నాయి. మరికొన్ని ఇంకా నిర్మాణ దశలో కొనసాగుతున్నాయి. పూర్తయిన రోడ్లలో ఒక లక్షానలభైఆరువేల నూట నలభై ఐదు కిలోమీటర్లు జాతీయ రహదారులు, ఒక లక్షాఎనభై ఆరువేల ఐదువందలకుపైగా రాష్ట్ర రహదారులుంటే 60 లక్షల కిలోమీటర్లకుపైగా ఇతర రోడ్లు ఉన్నాయి. ఇంకా రహదారులు, వంతెనల నిర్మాణం శరవేగంగాచేస్తున్నారు. ఇవన్నీ అభివృద్ధికి ఎంతో బాటవేస్తున్నాయనే మాట వాస్తవం. కానీ మరోవైపు అభివృద్ధికి సోపానాలే మృత్యుమార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రహదారులు రక్తసిక్తం కాని రోజంటూలేదు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీలేదు.అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలుపోతాయనో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్‌లో గత పదేళ్లలో దాదాపు పదిహేడున్నర లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాశారు. ఇక క్షతగాత్రులైన వారి సంఖ్య లెక్కలకే అందకపోవచ్చు. నమోదైన గణాంకాలను పరిశీలిస్తే దేశంలో రోజూ పదమూడువందల అరవైకిపైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దాదాపు నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటుండగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మరణం సంభవిస్తున్నది. 2022లో లక్షాఅరవై ఎనిమిదివేల నాలుగువందల తొంభైకిపైగారోడ్డు ప్రమాదాలు సంభవించగా వాటిలో అరవైఒక్కవేలకుపైగా జాతీయ రహదారులమీదనే చోటు చేసుకున్నాయి. ఇక రాష్ట్ర రహదారులపై నలభైఒక్కవేలకుపైగా ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తే 2023లో పద్దెనిమిదివేల ఆరువందల ప్రమాదాలు జరగగా, ఎనిమిదివేల నూటముప్పైమందికిపైగా దుర్మరణం పాలయ్యారు. తెలంగాణలో 2023లో దాదాపు ఇరవైఒక్క వేల ప్రమాదాలు చోటుచేసుకోగా ఏడువేల మందికిపైగా మృతిచెందారు. ప్రమాదాల్లో గాయపడినవారు కొందరు అంగవైకల్యం పొంది కుటుంబానికే భారమై జీవనం సాగిస్తున్నారు. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యుమార్గాలై మానవాళిని కబళిస్తుంటే ఈప్రమాదాలను నివారించలేమా?ఇందుకు ఎవరు బాధ్యులు? లోపం ఎక్కడుందనే ప్రశ్నలకు జవాబులు అందరికి తెలిసినా ఆ కోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. అలాని ఏమీ చేయడంలేదనిచెప్పడంలేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన చోదకులకు జరిమానాలు వేస్తున్నారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన చర్యల గూర్చి ఆదేశాలు జారీ చేస్తున్నారు. రోడ్డు, భద్రతా వారోత్సవాలను క్రమంతప్పకుండా ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఒకపక్క ఈ కార్యక్రమాలు జరుగుతుంటూనే మరొకపక్కప్రమాదాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రోడ్డుప్రమాదాల కట్టడికి పటిష్టమైనచర్యలు తీసుకోవాలని ఆదేశించి స్వయంగా రంగంలోకి దిగినా ఏమీ చేయలేకపోయారు. స్వయాన ఆయన కార్యదర్శి విజయవాడలో ఒక రోడ్డుప్రమాదంలో మరణించినప్పుడు మొత్తం రాష్ట్ర ప్రభుత్వయంత్రాంగమే అక్కడికి కదలివెళ్లింది. ఎన్టీఆర్‌లో ఆవేశం కట్టలుతెంచుకున్నది. అప్పటికప్పుడు సీనియర్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీంతో కొంతలోకొంతైనా మార్పువస్తుందని అందరూ ఆశించారు.మార్పు రాకపోగా ప్రమాదాలు మరింత పెరిగిపోతున్నాయి. ఆతర్వాత వచ్చిన పాలకులు కూడా అటు దేశవ్యాప్తంగా కానీ, ఇటు రాష్ట్రాల్లో కానీ ప్రమాదాలనివారణకు ఉపన్యాసాలుఇస్తూనే ఉన్నారు. చట్టాలుచేస్తూనే ఉన్నారు.అయినా ఇవి తగ్గడం లేదు. అధిక శాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదం వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో అనేకసార్లు వెలుగుచూసింది. మరికొందరు డ్రైవర్లుమద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల కూడా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతున్నాయి. మద్యాదాయమే మహాప్రసాదంగా అన్నట్లు పాలకులు జాతీయ రహదారులపై కూడా మద్యం విక్రయకేంద్రాలను అనుమతి ఇవ్వడం, ప్రమాదాలకు మరింత ఊతం ఇస్తున్నది. మద్యం వల్ల ఆదాయం వస్తుండవచ్చు. కానీ అందువల్ల జరుగుతున్న అనర్థాలను ప్రజా సంక్షేమం అని చెప్పుకునే పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఒక్కమాటలో చెప్పాలంటే ఆదాయం పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ, ఆసక్తి ప్రమాదాలను నివారించడంలో చూపించలేకపోతున్నారు. ఫలితంగా నిత్యం రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. చేతికి అందివస్తున్న పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల గర్భశోకం,తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలు ఇలా లక్షలాది కుటుంబాల పరిస్థితి వర్ణనాతీతం. ఇదంతా పాలకులకు తెలియందికాదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రపాలకులు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యల చేపట్టాలి. ఆదాయమే లక్ష్యంకాకుండా మానవతా దృక్పథంతో నడుం కట్టాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు.

తాను చేసిన తప్పుల పట్ల వివేకంతో కూడిన అవగాహన కలిగి ఉండటమే వివేకపు శక్తివంతమైన లక్షణం.



లారోష్ ఫొకాల్ట్

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.



ఐ.జాన్సన్

# ఆసియా దేశాలు డబ్ల్యుహెచ్‌ఓను నిలపాలి!

**ఖర్చులు తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా హెడ్ క్వార్టర్స్ లో ఉన్న అనవసరపు ఉద్యోగస్థులను ఇతర దేశాలలో పనిలే కుండా ఉన్న వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ బ్రాంచిలను తీసివేసే కార్యక్రమం కూడా చేయకతప్పదు. నాలుగు సంవత్సరాల తర్వాత ట్రంప్ శకం అంతరిస్తుంది. మళ్లీ ఎప్పటి మాదిరే రాబోయే అధ్యక్షుడి సానుకూల నిర్ణయంతో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ స్థితిగతుల దశ తిరిగి పూర్వస్థాయికి వచ్చే అవకాశాన్ని కూడా కాదనలేం. ప్రపంచ ఆరోగ్య స్థితిగతులు, సహకారం ఏ ఒక్క దేశం మీదనో ఆధారపడకూడదు. ఆసియా, ఆఫ్రికా దేశాలు ముందుచూపుతో పరిస్థితులను చక్కదిద్ది ఈ వ్యవస్థను నిలుపుకోక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న తెలుగు సామెతను అమెరికా లాంటి భాగ్య దేశాలు అపహాస్యం చేస్తున్నాయా ఆరోగ్యాన్ని అన్న సందేహం యు.ఎస్.ఏ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్‌ఓ) వ్యవస్థనుంచి తప్పుకోటాన్ని చూస్తే అనిపిస్తుంది. ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత ఎన్నో దురుసు నిర్ణయాలు తీసుకున్నారు.అందులో డబ్ల్యుహెచ్‌ఓ నుంచి అమెరికా తప్పుకుంటున్నదని ప్రకటించడం ప్రముఖమైన నిర్ణయంగా చెప్పుకోవచ్చు! అంతకు పూర్వం కూడా ఆయన మొదటి టర్మ్‌లో కోవిడ్ సమయంలో అలాంటి నిర్ణయమే తీసుకోవటం చాలామంది మర్చిపోలేదు. కారణాలు ఏమి చెప్పినా ధనం దేశానికి అయినా వ్యక్తికయినా అహం వీసమెత్తయినా కలిగేట్లు చేస్తుంది. ఇప్పుడున్న పరిస్థితులలో అమెరికా దేశంలోని భాగ్యం తరిగిపోతున్నదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అందుకోసమే ట్రంప్ రాగానే ఆ పరిస్థితినుంచి దేశాన్ని రక్షించుకోటానికి ఎగ్జిక్యూటివ్ నిర్ణయాల పేరిటసమూలంగా కొన్ని వ్యవస్థలను కదిలించే ప్రయత్నం చేశారు. వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్‌లోకి అమెరికా ట్రంప్‌పదవినుంచి దిగిపోయి బైడెన్‌రాగానే మళ్లీచేరటం అప్పట్లో ప్రపంచ ఆరోగ్యసంస్థలకు శుభసూచకంగా భావించారు. కానీ ట్రంప్ పదవిలోకి రాగానే తన ప్రతాపం ప్రపంచానికి మరొక్కసారి చూపించారు. అసలు కారణం అమెరికా ఆర్థిక పరిస్థితి అని కొందరు ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మూ లాల్లోకి వెళ్తే ఈ సంస్థ ఆర్థిక స్థితిగతులు గురించి చెప్పుకోక తప్పదు. రెండు విధాలుగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నడప టానికి డబ్బు సమకూర్చటం జరుగుతున్నది. మొదటిది నిర్ణీత విరాళాలు దీనినే ఎసెస్డ్ కంట్రిబ్యూషన్ అని కూడా అంటారు. ప్రతి సభ్య దేశం యేడాదికొకసారి మెంబర్‌షిప్ ఫీజ్ ఈ ఆర్గనైజేషన్‌కు చెల్లించాలి. ఈ మధ్యకాలంలో అమెరికాను ఇబ్బందిపెట్టున్నా సమస్య ఇదే. ఇతర దేశాలతో పోల్చుకుంటే అమెరికా ఇచ్చే డబ్బు (ఫీజ్ రూపంలో) చాలా ఎక్కువ అని ఆ దేశం భావిస్తున్నది. ప్రస్తుతం ఉన్న ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ఇంత పెద్ద మొత్తంలోవరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌కు ఎసెస్డ్ కంట్రిబ్యూషన్ ఇవ్వడం కుదరదు అన్నట్లుగా ట్రంప్ భావిస్తున్నారు. దీనినే ముఖ్యకారణంగా ట్రంప్ విత్ డ్రాయల్ సమయంలో ప్రకటించారు కూడా. అయితే దేశాలు యేడాదికొకసారి కచ్చితంగా ఫీజ్ రూపంలో వచ్చే డబ్బు వల్ల ఉద్యోగస్థుల జీతాలు సంస్థను నడపడానికి అవసరమైన ఖర్చులను భరించే వీలు కుదురు



తుంది. మరొక విధానం వల్ల కూడా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌కు డబ్బు సమకూరుతుంది. అది వలంటరీ కంట్రిబ్యూషన్ వల్ల! మొదటి విధానాన్ని ఎ.సి అని (ఎసెస్డ్ కంట్రిబ్యూషన్) రెండవ దానికి వి.సి అని (వాలంటరీ కంట్రిబ్యూషన్) షార్ట్‌ఫాంలో, డబ్బు పొందే విధానాన్ని వర్ణించటం జరుగుతుంది. ఆర్థికంగా పెద్దస్థాయిలో ఉన్న డోనర్స్, మెంబర్స్‌గా ఉన్న దేశాలు కూడా ఇష్టపూర్వకంగా, పనితీరును మరింత మెరుగుపర్చడానికి సమకూర్చే ఫండ్స్‌ను వి.సిగా పిలుస్తారు. అయితే ఈ డబ్బు నిర్ణీత కార్యక్రమాలకోసం టైంతో నిమిత్తం లేకుండా అప్పుడప్పుడూ మనకూరే డబ్బు అవటంవల్ల విధాయకంగా వస్తుందని అనుకోవటంకుదరదు. ఉదాహరణకు పోలియో నివారణ నిమిత్తం, వ్యాధిగ్రస్తుల రక్షణకోసం, ప్రాథమిక ఆరోగ్యభద్రత కోసం విరాళాలరూపంలో దేశాలు, డోనర్లు సమకూర్చే డబ్బుకావడం వల్ల విధాయకంగా జరిగే హెల్త్ కార్యక్రమాలను డబ్ల్యుహెచ్‌ఓ దీని మీద ఆధారపడి ఆర్థిక వనరుల వెసులు బాటును పరిగణనలోకి తీసుకోదు. అయితే అమెరికా ఈ వ్యవస్థ నుంచి తొలగిపోయే నిర్ణయం తీసుకోవటంతో వి.సి విధానం కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. చాలా మంది అమెరికాకు సంబంధించిన డోనర్ల సహాయం తరిగిపోవచ్చు. అసలు రాకుండానుపోవచ్చు. ఉదాహరణకు ఎప్పుడూ ఉండే యుయస్ ఎయిడ్ కూడా డోలాయమాన పరిస్థితిలో సహాయం సమకూర్చలేకపోవచ్చు. యు.యస్.ఏ విత్ డ్రాయల్ వల్ల ఆర్థికంగా వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్‌కు సంకట పరిస్థితులు ఏర్పడే ప్రమాదం హెచ్చుగాఉంది. ఇలాంటి పరిస్థితులలో ఆసియా దేశాలు యూరప్‌దేశాలు ముఖ్యంగాఇండియా, బ్రెజిల్, దక్షిణ ఆఫ్రికా, థాయ్‌లాండ్,ఈజిప్ట్ లాంటి దేశాలు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌కు అక్కరకు రావాలి. పూర్తి సహకారం అందివ్వాలి. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ కూడా ముందుకు వచ్చి దేశాలకు మార్గదర్శకంగా ఆర్థిక వనరులు సమకూర్చే విధంగా ఉండకతప్పదు. ఆసియా, ఆఫ్రికా దేశాలలో ఆరోగ్యసమస్యలు హెచ్చుస్థాయిలో ఉన్నాయి. ఇప్పటివరకూ డబ్ల్యుహెచ్‌ఓ ఇలాంటి సమస్యలను తొలగించే విధానంతో పనిచేయడం వల్ల ఈ దేశాలు డబ్బుతక్కువగా సమకూరుస్తున్నప్పటికీ కావల్సిన సహాయ సహకారాలు లభించడం జరుగుతున్నది. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆరోగ్యపరంగా ఎదుర్కోవాల్సిన ఇబ్బందులతోపాటు అందుతున్న సహాయం కుంటుపడే ప్రమాదం కూడా ఉంది. ఖర్చులు తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న అనవసరపు ఉద్యోగస్థులను ఇతర దేశాలలో పనిలేకుండా ఉన్న వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ బ్రాంచిలను తీసివేసే కార్యక్రమం కూడా చేయకతప్పదు. నాలుగు సంవత్సరాల తర్వాత ట్రంప్ శకం అంతరిస్తుంది. మళ్లీ ఎప్పటి మాదిరే రాబోయే అధ్యక్షుడి సానుకూల నిర్ణయంతో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ స్థితిగతుల దశ తిరిగి పూర్వస్థాయికి వచ్చే అవకాశాన్ని కూడా కాదనలేం. ప్రపంచ ఆరోగ్య స్థితిగతులు, సహకారం ఏ ఒక్క దేశం మీదనో ఆధారపడకూడదు. ఆసియా, ఆఫ్రికా దేశాలు ముందు చూపుతో పరిస్థితులను చక్కదిద్ది ఈ వ్యవస్థను నిలుపుకోక తప్పదు. ●

# మరణశిక్ష ఎంతవరకు సబబు!

కిరణ్ ఫిషర్

ప్రాచీన కాలం నుండి రాచరిక వ్యవస్థ వరకు, మధ్యయుగం నుండి నేటి ఆధునిక కాలం వరకు రాజ్యంలో న్యాయ వ్యవస్థలో వివిధ రకాలుగా ఆ రోజుల్లో నేరస్తులను ఆయా కాలాలకు అనుగుణంగా తీర్పులు ఇచ్చి శిక్షలు విధించే న్యాయపాలన నడుస్తోంది. నేటి ఆధునిక కాలంలోకూడా మరణ శిక్ష భారత దేశంలో అవసరమేనా అనే విషయంపై చర్చ కొనసాగుతున్నదే. దేశ న్యాయ వ్యవస్థలో తప్పు చేస్తే దండించడానికి ప్రభుత్వమే చట్టాలకు రూపకల్పన చేసింది. భారత దేశంలో బ్రిటిష్ వాళ్ల పాలిస్తున్న రోజుల్లో వారు కొన్ని క్రిమినల్ చట్టాలు చేశారు. అందులో ఇండియన్ పీనల్ కోడ్ 1860 ( భారతీయ న్యాయ సంహిత 2023) ప్రకారం ఎవరైనా తప్పు చేస్తే కేసులు నమోదు చేసి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం 1973 (భారతీయ నాగరిక్ సురక్ష్ సంహిత 2023) ఆయా తప్పులకు శిక్షలు విధిస్తుంటారు. అయితే ఇందులో కూడా కొన్ని కేసులకు మాత్రమే మరణ శిక్ష విధించే అవకాశం ఉంటుంది. అందులో చూస్తే సెక్షన్స్, 120బి,121, 132, 194, 302, 303, 305, 354ఎ, 376ఎ, అలాగే 31ఏ నార్కోటిక్స్ డ్రగ్స్ వంటి చట్టాల్లో కూడా శిక్షలు విధించే అవకాశం ఉంది. వాస్తవానికి మరణ శిక్ష అనేది కేవలం కొన్ని నేరాలకు మాత్రమే ఉంది. మరణ శిక్ష విధింపు వల్ల నిందితునిల్లో పరివర్తన కలిగి కొన్ని నేరాలు తగ్గుతాయనే న్యాయ వ్యవస్థ, ప్రజలు నమ్ముతారు. అయితే గతంలో మనం చూశాం ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో వాళ్లకు శిక్ష ఖరారు చేసిన వెంటనే మరో పక్క తెలంగాణలో దిశ అనే రేప్ కేసు నమోదై అతి కిరాతకంగా చంపారు. వాళ్లను పోలీసులు ఎన్కౌంటర్‌లో చంపే విషయం మనకు తెలిసిందే. అయితే ఇటీవల కాలంలో కూడా బెంగాల్‌లో మెడికల్ విద్యార్థి పైన కూడా రేప్ చేసి మరీ చంపిన ఘటన మనం చూసాం, ఇలా చెప్పుకుంటూపోతే దేశవ్యాప్తంగా చాలానే ఉన్నాయి. అయితే మరణ శిక్ష విధించిన మాత్రాన నేరస్తుల్లో ఎంతవరకు పరివర్తన కలుగుతుందో చెప్పలేం. అలాంటి తీవ్రమైన కేసులో మరణ శిక్ష కంటే యావజ్జీవ కారాగార శిక్ష విధించే విధానం చేయాలి. దేశంలో ఎంతోమంది న్యాయ నిపుణులు, మేధావులుసైతం మరణ శిక్షను విభేదించారు.గతంలోచూస్తే 262వ లా కమిషను రిపోర్ట్ 2015లో కూడా స్పష్టంగా చెప్పింది. మరణ శిక్ష కేవలం టెర్రరిజం వంటి కేసులలో మాత్రమే విధించాలని సూచించింది. అదేవిధంగా ప్రభుత్వాలు కూడా కొన్ని సంస్కరణలు చేయాలి అని తెలిపింది. అందులో పోలీస్ సంస్కరణలు, సాక్షులను రక్షించే చర్యలు, బాధితులకు నష్ట పరిహారం వంటివి తేవాలని సూచించింది. అయితే సుప్రీం కోర్టు కూడా అతికొద్ది కేసులకు మాత్రమే శిక్షను ఖరారు చేయాలని చెప్పింది. అయితే కమిషను సైతం మరణశిక్ష రద్దుపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి అని గతంలో తెలిపింది. ఇది జీవించే హక్కుకు విరుద్ధం అని తెలిపింది. ప్రపంచ దేశాలలో చూస్తే 1960 దశకంలో"ఇంటర్నేషనల్ కోవెనేంట్ సివిల్ పొలిటికల్ రైట్స్" వంటి సంస్థ మరణ శిక్ష రద్దు గురించి గ్లోబల్ లెవల్‌లో ప్రయత్నాలు చేస్తూనే ఉంది. యునైటెడ్ జనరల్ అసెంబ్లీ ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల రక్షణ కొరకు 2007 నుండి 2018 వరకు రిజల్యూషన్ తీసుకుంటూనే ఉంది. అయితే 2007లో యూఎన్‌లోకూడా భారత్ మిగతా కొన్ని దేశాలు ఇంకా రద్దు చేయలేదు. ఇందులో అమెరికా కూడా ఉంది. అంటే దాదాపు ప్రపంచవ్యాప్తంగా చూస్తే 70 శాతం మేర మరణ శిక్షను రద్దుచేసింది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2020 ప్రకారం 108దేశాలు మరణ శిక్షను రద్దు చేసినట్లు వెల్లడించింది. గత పదేళ్లుగా 28 దేశాలు వాస్తవానికి రద్దు చేశాయి.కానీ ఇంకా అవిఅమలుకు నోచుకోలేదు.ఇంకా 55 దేశాలు తేలికపాటి కేసులకు సైతం మరణ శిక్ష విధిస్తోంది. అయితే మరణ శిక్ష విధిస్తున్న దేశాలలో ఇండియా, చైనా, బంగ్లాదేశ్, ఈజిప్ట్, ఇండోనేషియా,సౌదీఅరేబియా, సౌత్ కొరియా, ఇరాన్,జపాన్, శ్రీలంక,తైవాన్,అమెరికా, ఇథియోపియా, నైజీరియా, వంటి దేశాలున్నాయి. నిజానికి మరణ శిక్ష అంతిమ శిక్షకాదు, అయితే నేరంచేసిన వ్యక్తులకు జీవితాంతం కఠిన కారాగారశిక్ష విధించి ఎలాంటి "పెరోల్" అవకాశం లేకుండాచేయాలి.అతడు సహజ మరణంపొందే వరకు అక్కడే ఉంచాలి. అయితే అదేవిధంగా నేరస్థులను మార్చే ప్రయత్నంచేయాలి. నేరస్తులను వారివారి వృత్తులరీత్యా వాడుకొని వాళ్ల సత్ప్రవర్తకులుగా మారే అవకాశాలు కల్పించాలి. శిక్షను పొడిగిస్తూ ఉండాలి. కొన్నిఏళ్ల నుండి వస్తున్న మరణశిక్షకు బదులు యావజ్జీవ శిక్షను చేర్చాలి. టెర్రరిజం వంటి కేసుల్లో మరణశిక్షను విధించే విధంగా చేయాలి.కొన్ని కేసుల్లో మాత్రమే మరణ శిక్షను విధించాలి.మిగతా వాటికి వేరే ప్రత్యామ్నాయం వెతకాలి.దీనిపై ప్రభుత్వం,మేధావులు, న్యాయనిపుణులు, ప్రజలందరూ చర్చించాలి. మరణ శిక్షకు బదులు యావజ్జీవ కారాగారశిక్షను విధించడమే మేలు. ●

# ఆదివాసీ సంపద దోపిడి ఆగేదెప్పుడు?

పి.అప్పలనర్స

జమ్మూకాశ్మీర్ 370 ఆర్టికల్‌ను ఎలా తొలగించారో అలానే 18 రాష్ట్రాల్లో వున్న 5,6వ షెడ్యూల్డ్‌లను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం వ్యూహాన్ని ఖరారు చేసింది. అభివృద్ధి పేరిట షెడ్యూల్డ్ ప్రాంతాల్లో వున్న ప్రత్యేక రాజ్యాంగ హక్కులను, చట్టాలను బలహీనపర్చే చర్యలకు ఉపక్రమించింది. ఆధునిక సమర్థవంతమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, విదేశీ మూలధనం కోసం కొత్త రంగాలను ప్రారంభిచడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వరల్డ్ బ్యాంక్ నిర్వహించిన డూయింగ్‌లో పేర్కొన్నది. 2022 నాటికి తయారీ రంగంలో 25 శాతానికి జీడిపి చేరుకుంటుందని అంచనా వేసినప్పటికీ 2023-2024లో 15.9 మించి పెరగకపోవడంతో ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను వేగవంతంగా అమలు చేస్తూ దేశ సహజ సంపదను కార్పొరేట్లకు అప్పణంగా అప్పగించింది. పరిశ్రమలు ప్రైవేట్‌పరం చేయడం, ఎన్ఐ పేరుతో భూములు అప్పగించడం, ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో ఔషధ పరిశ్రమలకు సముద్రపరివాహక ప్రాంతాలను అప్పగించారు. ఇక మిగిలింది అటవీ ప్రాంతాలే. భారతదేశంలో 15 శాతం భూభాగంలో 5 శాతం మంది అదివాసీ ప్రజలు 8, 6వ షెడ్యూల్డ్ ఏరియాలల్లో 705 తెగల వారు నివసిస్తున్నారు. గణనీయమైన ఎస్టీ జనాభా కలిగిన ఒరిస్సా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలల్లో 70 శాతం బొగ్గు, 50 శాతం ఇనుము, 60 శాతం బాక్సైట్, 100శాతం గ్రానైట్ మొదలగు ఇతర ఖనిజాలున్నాయి. సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ కేంద్రం లెక్కల ప్రకారం ఖనిజాలను ఎక్కువ ఉత్పత్తి చేసే జిల్లాలలో సగం గిరిజన జిల్లాలే. ఈజ్ ఆఫ్ డూయిండ్ బిజినెస్‌కు ఆదివాసీల హక్కులు, చట్టాలు అడ్డంగా వున్నందున వాటిని బలహీనపర్చాలనే ఆలోచనతో కేంద్ర సర్కార్ సిద్ధమైంది. వీటికోసం కొన్ని రాష్ట్రాలను ప్రత్యేకంగా కేంద్రీకరించి జమ్మూకాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, మణిపూర్లో కుకీలు, మైతీలు మధ్య చిచ్చు, తెలుగు రాష్ట్రాల్లో జి.ఓ నెం.3ని (నూరుశాతం ఉద్యోగ రిజర్వేషన్)ను సుప్రీంకోర్టు ద్వారా రద్దు చేయించడం, ఆదివాస్ తెగల మధ్య మతచిచ్చు, తెగల అస్తిత్వాన్ని, సంస్కృతిని దెబ్బతీసే సనాతన ధర్మం ప్రచారం, బలహీనవర్గాల ఆత్మాభిమానాన్ని, మనోభావాలను దెబ్బతీయడానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను తీవ్రంగా అవమానించడం మొదలగు ప్రయత్నాలన్నీ కార్పొరేట్లకు అడవిని సులభంగా అప్పజెప్పేందుకే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అడుగుల్లో మడుగులొత్తుతూ ఈజ్ ఆఫ్ డూయిండ్ బిజినెస్‌ను వేగవంతంగా అమలుచేసి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబులు 2047 విజన్‌ను ప్రకటించారు. దీనికోసం ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగు వాళ్లు పి 4 (పబ్లిక్ (ప్రైవేట్ ప్రజలు పార్టిస్పెషన్) విధానంలో భాగస్వాములను కావాలని చంద్రబాబుగారు పిలుపు ఇవ్వడంతో జనవరి27న విశాఖపట్నంలో ప్రపంచ ప్రాంతీయ పెట్టుబడుల సదస్సును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి ఎజెన్సీప్రాంతంలోటూరిజం అభివృద్ధి, పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పించుటకు 1/70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న



పాత్రుడు వ్యాఖ్యానించడం శోచనీయమైనది. రాజ్యాంగ విరుద్ధమైనది. స్పీకర్‌వ్యాఖ్యలపై నేటికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో ఆదివాసీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చిత్తశుద్ధి వుంటే ఐటిడిఏ ద్వారా చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసిఉపాధి, నూరుశాతం రిజర్వే షన్ను పునరుద్ధరించి ఉద్యోగవకాశాలు కల్పించాలి. 200 సంవత్సరాలకు పైబడి ఆదివాసీల భూరక్షణ, ఆదివాసీ స్వయంపాలిత కోసం రక్తంచిందించిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగంలోని 10వ భాగంలో పేర్కొన షెడ్యూల్డ్ ఆదివాసీప్రాంతాలను ఆర్టికల్ 244, 244 (ఎ) ప్రకారం 5,6వ షెడ్యూల్డ్ 1950 రాజ్యాంగంలో నిర్మాణమైంది. 5వ షెడ్యూల్డ్ పేరా 1లో చాలా స్పష్టంగా షెడ్యూల్డ్ ఏరియాలో ఉద్యోగాలు, అభివృద్ధి, రాజ్యాధికారం మొదలగు అంశాలపై ఆదివాసీలకు స్వతంత్రాలు దాఖలైంది. అమలు కాని తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాకుళం ఆదివాసీ రైతాంగపోరాట ఫలితంగా ఆంధ్రప్రదేశ్ భూబదలాయింపు నిషేధిత, నియంత్రణ 1970 చట్టం అమలులోకి వచ్చింది, క్లాజ్ 3 ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరులకు స్థిర నివాసం, స్థిరా స్తులు కలిగివుండటం రాజ్యాంగ విరుద్ధం. అయినప్పటికీ వారికే ఉద్యోగాలు కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం రాజ్యాంగ ధిక్కరణ కాదా? 5వ షెడ్యూల్డ్ ప్రాంతం ఆర్టికల్ 244 క్లాజ్ 1, క్లాజ్ 2 ప్రకారం స్వయం పాలన అమలులో వున్న ప్రాంతాల్లో బయట వాళ్లకు పాలించే అధికారంవుందని న్యాయ స్థానాలు, పాలకులు ఎలా అంటారు.? 1996 సమత వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తీర్పు ద్వారా షెడ్యూల్డ్ ఏరియాలో రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ తవ్వకాలకు అను మతి లేదని సుప్రీంకోర్టు పేర్కొన్నది. "ఆదివాసీలదే ఈ దేశం' అనే ప్రస్తావనతో కైలాస్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో జస్టిస్ మార్కండేయ ఖట్జూ, జ్ఞానసుధా మిశ్రాల తీర్పు కానీ, సర్వాధికారాలు పెసా గ్రామ సభలదే అన్నా ఒరిస్సా తీర్పు వంటివి అనేకం వునప్పటికీ వాటిని పరిగణించకుండా టూరిజం అభివృద్ధి పేరుతో ప్రైవేట్ కంపెనీలకు భూమి అప్పగించడమే అవుతుంది తప్ప ఇది ఆదివాసీ అభివృద్ధి ఎలా అవుతుంది. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో వలసలు వచ్చిన గిరిజనేతరుల సమాజాన్ని పావుగావాడి ఆదివాసీ ప్రాంతాల ధ్వంస రచనకు వ్యూహంగా కనిపిస్తుంది. ఏజెన్సీ ప్రాంతంలో లాడ్జిలు,రిసార్టు, భవనాలు, హోటల్స్, భూములన్నింటిలోనూ అమాయక ఆదివాసీలను, రాజకీయ నిరుద్యోగులను బినామీలుగా మార్చి ఏజెన్సీప్రాంతంలో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రభుత్వం అమలుచేస్తుంది. ఎస్‌డిసి వ్యవస్థను నిర్వీర్యం చేయడం,టూరిజం, పోలవరం, ఆయుధ కర్మాగారం, జాతీయ పారజాతీయ రహదారురులు, హైడ్రోపవర్‌ప్రాజెక్టు పేరుతో 1/70 చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తుంది. నాగిరెడ్డి వన్మెన్ కమీషన్ ఉత్తర్వులు ప్రకారం ఏజెన్సీ పంచాయితీల ఇవ్వవలసిన25శాతం నిధులు కూడా టూరిజంశాఖ చెల్లించడంలేదు,చట్టాలను అమలు చేయవలసిన అధికారులే రిసార్టు, లాడ్జిలు నిర్మిస్తున్నారు. గిరిజన హక్కులు, చట్టాలు రక్షణకై గిరి జన సంఘం అగ్రభాగన వుంది. సరళీకరణ ఆర్థిక విధానా లు అమలైనప్పటి నుంచి అటవీ సంపదపై కార్పొరేట్ల కన్నుపడింది. బాక్సైట్ తవ్వకాల కోసం 1/70 చట్టాన్ని సవరించాలని గిరిజన సలహా మండలి (టిఏసీ)లో 2002 సంవత్సరంలో తీర్మానం పెట్టగా నాటి సిపిఎం పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే మాత్రమే తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించగా ప్రభుత్వం వెనుకడుగేసింది. 1/70 చట్టం న్యాయ సమీక్షకు అతీతంగా భారత రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పొందుపర్చబడింది. అయినప్పటికీ చట్టాన్ని సవరించాలని నేటిఅసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం వెనకాల అనకాపల్లి జిల్లా కాల్సైట్ మైనింగ్ వుంది. ఇదివరకుపాలకవర్గాలు బినామీ పేర్లతో దోచుకుంటున్నారు.నేడు టూరిజం అభివృద్ధి పేరుతో 1/70చట్టాన్ని సవరించాలనే కుట్రవెనుకాల ఆదివాసీ సంపదను కొల్లగొట్టడమే. కుట్రలను చేదించడానికి హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు,దళిత వర్గాల ప్రజానీకం ఆదివాసీ పక్షాననిలవాలి. ఆదివాసీ మేధావులు ఐక్యఉద్యమాన్ని ప్రోత్సహించాలి.పోరాటమే ఆదివాసీలకు రక్షణ కవచం. ●

# ప్రజావాక్కు



## పేట్రేగిపోతున్న అవినీతి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో అవినీతి పెట్రేగిపోతుంది.ఏ కార్యాలయం వెళ్లిన లంచం ఇవ్వనిదే పని కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.ఒక్క జనవరి నెల లోనే ఇరవై మంది ఏ.సి.బి కి చిక్కడం సంచలనం సృష్టించింది.ప్రజలతో నేరుగాసంబంధం ఉండే రెవెన్యూ, మున్సిపల్, విద్యా,ఆర్థిక, పశుసంవర్ధక, పోలీస్, పంచాయతీరాజ్‌శాఖల్లో అవినీతి ఎక్కువగాఉన్నట్లు తెలుస్తుంది. కొంత మంది లంచావతారులు చేతికి మట్టి అంటకుండా ప్రైవేట్ వారిని నియమించుకుని లంచాలకు మరిగినారు. ప్రజల్లో అవినీతి మీద అవగాహన పెరిగిన మార్పు రావడం లేదు.సోషల్ మీడియాలో కూడా ఏ.సి.బి కి పలు ఫిర్యాదులు అందుతున్న లంచాలు తగ్గడం లేదు.అవినీతి అధికారులు ఇకనైనా మారండి.ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించాలని పౌర సమాజం కోరుతుంది.

-కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## దివ్యాంగులకు ప్రత్యేక స్థానం

జాతీయఅవార్డులలో దివ్యాంగులకు ప్రత్యేకస్థానం కల్పించాలి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి జాతీయ స్థాయి అవార్డులలో దివ్యాంగులకు ప్రత్యేకమైన స్థానంకల్పించాలి. వివిధరంగాలలో నైపుణ్యం కలిగిన వారిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా దివ్యాంగులను చైతన్య పరిచిన వాళ్లం అవుతాం. అవార్డులు ప్రకటించడంద్వారా వారిలో కూడా ఆత్మస్థైర్యం పెరిగి పోటీతత్వం ఏర్పడి అన్ని రంగాలలో వారు రాణించగలరు. గతంలోఉన్న అవార్డులను కూడా కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని వారి వాదన. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని దివ్యాంగులకు జాతీయ అవార్డులలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన స్థానం కల్పించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## వేతన జీవికి ఊరట

ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ వేతన జీవులకు ఊరట కలిగించింది.ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.7లక్షలనుండి రూ.12లక్షల వరకు పెంచారు, దీంతో మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక ఉపశమనం లభించనుంది. రూ. 12 లక్షలకు మించిన పెట్టుబడులకు అవకాశం ఉంది. ఉపాధి అవకాశాలు కూడా పెరగవచ్చు.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## హత్యల్లో వినూత్న పద్ధతులు

ఈ మధ్య హత్యలు వినూత్న పద్ధతులను సంతరించుకుంటున్నాయి.ఒకాయన భార్యను చిత్రహింసలుపెట్టి చంపేసి ముక్కలు ముక్కలు చేసి కుక్కర్లో ఉడక పెట్టేసి, ఆ తరువాత ఆ ముక్కల్ని ఎండ పెట్టి రోట్లో వేసి మొత్తగా దంచేసి ఆ పొడిని ఓ బకెట్లో నింపి ఓ చెరువులో కలిపేసాడట. అయ్య బాబోయ్ అంత ఓపిక అంత కసిని ఏలా పెంచు కున్నాడో. పోలీసులే ఇంతవరకు ఇలాంటి కేసును చూడలేదని అమితాశ్చర్య పోయారట. ఈ హత్యలు దృశ్యం సినిమాను మించిపోయాయి. సెల్ ఫోన్లలో రకరకాల హత్యా పద్ధతులను చూసి ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు.నీతి నియమాలు కడగంటి పోతున్నాయి.మానవత్వం రానురాను మృగ్యమైపోతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పనుల వేగం పెరగాలి!

రాష్ట్ర రాజధాని అమరావతికి 57 కిలో మీటర్ల రైలు మార్గం నిర్మాణం పూర్తి కావడానికినాలుగు సంవత్సరాలు పడుతుందని రైల్వేశాఖ ప్రకటించింది. 57కిలోమీటర్ల మార్గానికి అంతసుదీర్ఘ కాలం పట్టడం ఆశ్చర్యంగా ఉంది! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ముఖ్యమంత్రి బుల్లెట్ ట్రైన్ అంటూ ప్రకటనలు చేయడం విడ్డూరంగాఉంది! నిజానికి ఈ ప్రతిపాదిత మార్గం ఒక రైలు మార్గం నుంచి మరో మార్గానికి అనుసంధానించడమే, అదీ పూర్తిగా మైదాన ప్రాంతం! ఒక్క కృష్ణానదిపై రైల్వే బ్రిడ్జి తప్పితే మిగిలిన పనులు ఒకటి, రెండు సంవత్సరాల్లో పూర్తి చేయవచ్చు! రైల్వేబ్రిడ్జి కూడా ఇప్పుడు మొదలుపెడితే రెండు సంవత్సరాల్లో పూర్తిచేయవచ్చు?భూసేకరణ ఇప్పటికే ప్రారంభం అయింది. నిర్మాణ పనులను విభజించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కాలయాపన చేయడం తగ్గించి పనుల్లోవేగం పెంచితే రెండుసంవత్సరాల్లో పూర్తిచేయవచ్చు. ప్రజాప్రతినిధులు, రాష్ట్రప్రభుత్వం రైల్వేశాఖపై పనులవేగానికి ఒత్తిడి పెంచాలి !

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## వాట్సాప్ పాలన తేవాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దేశంలో మొదటిసారి వాట్సాప్ పాలన తీసుకొచ్చారు. అందుకు అవసరమైన అన్ని రంగాలతో కూటమి ప్రభుత్వం కలగలసి ఆ సేవలను అందిస్తోంది. ఇదిముమ్మాటికీ హర్షణీయం. ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ఈరకమైన సేవలద్వారా ప్రజలవిలువైన సమయం,ధనం ఆదా అవుతుంది. కావునా తెలంగాణాలో వాట్సాప్ పాలన తేవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికిందరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## మాగుంటకు హార్ట్ బైపాస్ సర్జరీ

### - మీ ఆశీస్సులతో మెరుగైన ఆరోగ్యంతో తిరిగి వస్తా: మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఈ మధ్య కొన్ని రోజుల క్రితం నా ఆరోగ్య దృష్ట్యా వైద్యులు నాకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆరోగ్య పరిస్థితి భాగా ఉండాలంటే హార్ట్‌బైపాస్ సర్జరీ చేయాలని వైద్యుల బృందం సూచించారు. దీంతో ఫిబ్రవరి6వ తేదీన చెన్నైలోని అపోలో హాస్పిటల్‌లో బైపాస్ హార్ట్ ఆపరేషన్ చేయాలని వైద్యుల బృందం నిర్ణయించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆపరేషన్ సక్రమంగా జరుగుతుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదని వైద్యుల బృందం తెలిపారు. దీని వలన ప్రజలకు ఇంకా ఎక్కువ సేవలు చేయుటకు వీలుంటుందని వైద్యులు తెలిపిన మీదట, ఆరోగ్య రీత్యా ఆపరేషన్ చేయించుకోవాలని నేను నిర్ణయించుకున్నాను. గురువారం మద్రాసులో అపోలో హాస్పిటల్‌లో నాకు ఆపరేషన్ చేస్తారు. మీ అందరి ఆశీస్సులతోను భగవంతుని ఆశీస్సులతోను ఆపరేషన్ సక్రమంగా జరిగి మీ సేవలు కొనసాగించేందుకు మెరుగుబడిన ఆరోగ్యంతో తక్కువ రోజులలోనే నేను ఒంగోలుకు వచ్చి మీ అందరిని కలుసుకుంటానని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## వైభవోపేతంగా గోపూజ మహోత్సవం

**ఒంగోలుటౌన్,ప్రభాతార్త**



ఒంగోలు నగరంలోని స్థానిక దక్షిణ బైపాస్ రోడ్డు వద్ద గల శ్రీ మంగమ్మ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం ఉదయం నిర్వహించిన అష్టోత్తర శత గోపూజ మహోత్సవం వైభవోపేతంగా సాగింది. విశ్వమాత సోషల్ సర్వీస్ సొసైటీ ,వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్, గౌతమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా నగరవాసులు ముఖ్యంగా మహిళలు అశేష సంఖ్యలో పాల్గొని 108 గోవులకు గోపూజను భక్తిశ్రద్ధల నడుమ జరిపించి గోమాతల చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై గో పూజలో పాల్గొన్నారు. గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినటువంటి పుణ్య ఫలమనే భావనతో భాగవతోత్తములైన భక్తజనం ప్రాంగణానికి చేరుకుని గోమాతను పసుపు,కుంకుమ, అక్షతలతో అర్చించి గో ప్రదక్షిణను చేశారు.ఆ పై సన్నిధిలో హోమ గుండాలను ఏర్పాటు చేసి వేద పురోహితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ యజ్ఞాన్ని భక్తిరసభరితంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో నగరవాసులు వందలాదిగా పాల్గొని సర్వ దేవతామూర్తుల యొక్క ఆశీస్సులు అందుకుని యజ్ఞ ఫలాన్ని స్వీకరించారు. అనంతరం నిర్వాహకులు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## కేంద్రబడ్జెట్‌ని వ్యతిరేకిస్తూ నిరసన

**చీమకుర్తి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



కార్పొరేట్ కంపెనీలు అనుకూలమైన కేంద్ర బడ్జెట్ వ్యతిరేకించాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కార్మిక, రైతు ప్రజా సంక్షేమానికి బడ్జెట్లో నిధులు పెంచాలని కార్మిక, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. చీమకుర్తి లోని పంగులూరు కృష్ణయ్య భవనం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కే చిన్నపరెడ్డి అధ్యక్షత వహించారు సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు మండల కార్యదర్శి పల్లా పల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైందని ప్రజా సంక్షేమానికి నిధులు కోతపెట్టారని విమర్శించారు. కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ వేగంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది వెంటనే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయేటువంటి రోజుల్లో కార్మికులను, రైతులను ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఒక వైపు రైతులు పంటలు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారు వ్యవసాయం పూర్తిగా కార్పొరేట్ కంపెనీలు కట్టబెట్టడానికి ప్రయత్నం చేస్తా ఉన్నారు ఈ విధానాల్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటేకరణ ఆపాలని, వెనకబడిన ప్రకాశం జిల్లాకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ, కనకరాజు, పుల్లయ్య, బి ఆంజనేయులు, పద్మ కోటేశ్వరరావు,ఏడుకొండలు వాలేశ్వరరావు రైతు సంఘం నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కావాలి

**చీమకుర్తి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**




ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యం పట్ల చైతన్యవంతులై ముందుకు సాగాలని భాష్యం పాఠశాల జోనల్ ఇంచార్జ్ కృష్ణ గణేష్ కోరారు. ఈ పాఠశాలలో బుధవారం నిర్వహించిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉచిత మెగా వైద్య శిబిరం నాకు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రచ్చమిట్ట సెంటర్ నందు గల భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం ఉదయం పది గంటల నుండి నుండి మధ్యాహ్నాం వరకు హ్యాపీ డెంటల్ హాస్పిటల్ ఒంగోలు మరియు మోడరన్ కంటి హాస్పిటల్ ఒంగోలు వారి సునిశిత పర్యవేక్షణ లో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది.



ఈ కార్యక్రమం లో విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు మోడ్రన్ ఐ హాస్పిటల్ ఒంగోలు నుండి డా.వెంకటరమణారెడ్డి మరియు డా. అర్పణ షాఫర్ ఉచిత కంటి పరీక్షలు మరియు హ్యాపీ డెంటల్ హాస్పిటల్ ఒంగోలు నుండి డా. హేమామాలిని ఉచిత దంత పరీక్షలు చేసినారు. ఈ మెగా వైద్య శిబిరం భాష్యం ప్రకాశం జోనల్ ఇన్ ఛార్జ్ శ్రీ కృష్ణ గణేష్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగినది. మారుతున్న జీవన శైలికి అనుగుణం గా ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ప్రోత్సాహకరంగా ఉంటాయని తెలియజేశారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘన విజయం చేసినందుకుఅందరికీ భాష్యం మేనేజ్మెంట్ తరపు నుండి ప్రిన్సిపాల్ జయకృష్ణ, మరియు బ్రాంచ్ ఫాలో అప్ ఇంచార్జ్ ఆజాద్ తల్లిదండ్రులకి మోడరన్ ఐ హాస్పిటల్ ఆ మేనేజ్మెంట్ కి హ్యాపీ డెంటల్ మేనేజ్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రపంచ ఛాంపియన్ షిప్ ఖోఖో పోటీల్లో విజంయ సాధించిన శివారెడ్డిని అభినందించిన బీజేపీ నాయకులు

**ముండ్లమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన పోతిరెడ్డి శివారెడ్డి ప్రపంచ ఛాంపియన్ షిప్ ఖోఖో పోటీల్లో విజయం సాధించినందువల్ల బీజేపీ జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసులు ఈదర గ్రామానికి వెళ్లి విజేతగా నిలిచిన శివారెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ విజేత ప్రకాశం జిల్లా వాసి అయినందువల్ల ఎంతో గర్వపడుతున్నామని, వీరు పల్లెకు పట్టుకొమ్మలాంటివారని కొనియాడారు. శివారెడ్డి ఇంకా ఎన్నెన్నో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మాడపాకుల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, చెరుకూరి అనిల్, ముండ్లమూరు మండల అధ్యక్షులు ఎం.శేషయ్య, రాధాకృష్ణమూర్తి, దండు శ్రీనివాసులు, నరసింహారావు, కాసు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ప్రకాశం వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

## పొగాకు రైతులకు అవగాహన

**టంగుటూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



పొందూరు గ్రామంలో పొగాకు ఆకు రెలుపులు, క్యూరింగ్, గ్రేడింగ్, పొగాకు బేళ్ళు కట్టుట,పొగాకు పంట ఉత్పత్తి తర్వాత నిర్వహణ, పురుగు మందులు వాడుట వలన తలెత్తే ఆరోగ్య సమస్య, నివారణ అను అంవంపై పొగాకు రైతులకు, టంగుటూరు పొగాకు బోర్డు క్షేత్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు కంపెనీ ప్రతినిధులు పొగాకు రైతులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు మాట్లాడారు. తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొగాకు కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణతోనే సమగ్రాభివృద్ధి :కలెక్టర్ అన్సారియా









**కనిగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

నీటి సంరక్షణతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, నీటి వనరులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని చెప్పారు. ఈ దిశగా వాటర్ షెడ్ పథకం కింద డ్వామా ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు పెద్దచెర్లోపల్లి మండలం మురుగమ్మి పంచాయతీలోని జంగాలపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన అవగాహన యాత్ర కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ డైరక్టర్ షణ్ముఖ్, స్థానిక శాసనసభ్యులు సాగర్ కుమార్, డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ జోసెఫ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఢిల్లీ నుంచి ఈ పథకం వినియోగాలపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన ప్రసంగాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు వీక్షించారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి అతిథులు ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండేళ్ల నుంచి ఈ పంచాయతీలో నీటి సంరక్షణ కోసం వాటర్ షెడ్ పథకం కింద పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన విజన్ డాక్యుమెంట్లలో కూడా నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చాయన్నారు. పంటల సాగుకు, పేదరిక నిర్మూలనకు , తలసరి ఆదాయం పెంపునకు నీటి సంరక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని జిల్లా వ్యాప్తంగా నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షామపీడిత ప్రాంతానికి, ముఖ్యంగా మన పశ్చిమ ప్రాంతానికి వాటర్ షెడ్ పథకం అనేది ఒక వరం అని వ్యాఖ్యానించారు. నీటి వనరులను జాగ్రత్తగా కాపాడుకుంటే మన ప్రాంతం నుంచి వలసలను నివారించవచ్చని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి మన ఇంటిలో ఉన్న చెట్లను వాస్తు పేరుతో నరికించి వేయడం సరికాదని చెప్పారు. చెట్టును నరికించడం అంటే మన బిడ్డను కోల్పోవడమేనని ఆయన వ్యాఖ్యానించారు. మూఢ నమ్మకాలను విడనాడి శాస్త్రీయ దృక్పథంతో చెట్లను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఇంట్లో వినియోగించిన నీటిని రోడ్లమీదకి వదలకుండా మన స్థలంలోనే ఇంకిపోయేలా ఇంకుడు గుంటలను తవ్వుకోవాలని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. వాటర్ షెడ్ డైరక్టర్ మాట్లాడుతూ ప్రతి నీటి బిందువును పొదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నీటి సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి జీవన శైలిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా దృష్టి సారించినట్లు చెప్పారు. స్పెషల్ విజిలెన్స్ ఆఫీసర్ ఆఫీసర్ భవానీ హర్ష మాట్లాడుతూ జలవనరులను కాపాడుకుంటూ భూగర్భ నీటి మట్టం పెంపుపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ రాబోయే తరాలకు నీటి సమస్య తలెత్తకుండా బాధ్యతగా వ్యవహారించాల్సి ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటామని, నీటి వనరులను కాపాడుకుంటామని ఈ సందర్భంగా స్థానికులతో అతిథులు ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన యాత్రకు జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. నీటి సంరక్షణపై విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి ప్రశంసా పత్రాలను అందించారు. డ్వామా ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై నిర్వహించిన నాటక ప్రదర్శన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ అడిషనల్ పీడీ వండర్ మ్యాన్, ఏపీడీ చంద్రశేఖర్‌రెడ్డి, మర్రిపూడి డబ్ల్యూసీసీ ప్రాజెక్టు ఆఫీసర్ రాజేష్ కుమార్, తహాశీల్దార్ ఉషా, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### మీ అందరి సహకారంతో

# ఒంగోలు నగరాన్ని అభివృద్ధిలో నడిపిస్తా






**ఒంగోలు, ప్రభాతవార్త**

### - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు నగరాన్ని రానున్న ఏడు నెలల కాలంలో అభివృద్ధిలో నడిపించేందుకు మీ అందరి సహకారం ఎంతో అవసరం అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఎక్స్అఫిసియో మెంబర్‌గా హాజరయ్యారు. అంతకముందు మున్సిపల్ సమావేశానికి హాజరయ్యేందుకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌లకు డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధి చెందాలంటే అందరూ ఐక్యంగా పని చేయాలన్నారు. అన్ని వార్డులు అభివృద్ధి చేయడమే తన కర్తవ్యం అని, నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ 29 అంశాలను అజెండాలో పొందుపరచగా వాటిలో ఐదు వాయిదా వేయడం జరిగింది. ముస్లిం స్మశాన వాటిక, షాదిఖానాను వాయిదా వేయడం జరిగింది. ఒక స్వీపర్ బదిలీ ఒంగోలు బదిలీ విషయంలో దానిని అజెండాలో నుంచి తీసివేయాలని టీడీపీ కార్పొరేటర్లతో పాటు పలువురు కార్పొరేటర్లు కోరగా ఆ అంశాన్ని శాశ్వితంగా తొలగించడం జరిగింది. మరో పారిశుధ్యంకు సంబంధించిన రెండు అంశాలను వాయిదా వేయడం జరిగింది. పలువురు కార్పొరేటర్లు ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు అయిపోయిన తరువాత పారిశుధ్యం గురించి చర్చించడం జరుగుతుందని, అయితే ప్రస్తుతం ఎందుకు బడ్జెట్ సమావేశాలకు ముందు పెట్టారని పలువురు కార్పొరేటర్లు నిలదీయగా ఆ రెండు అంశాలను కూడా నిలిపి వాయిదా వేయడం జరిగింది. మొత్తం అజెండాలో 29 అంశాలను ప్రతిపాదించగా 24 అంశాలకు మాత్రం కౌన్సిల్‌లో ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ, జనసేన వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లతో పాటు కమీషనర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులు మరింత జాప్యం

**ఒంగోలు, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ఇటీవల నామినేటెడ్ పదవుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. పలు కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, డైరక్టర్ల నియామకానికి ఒడిఒడిగా చర్యలు చేపట్టింది. నియోజకవర్గాల వారీగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు ఆయా పార్టీలకు విధేయులు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ఎంపిక ప్రక్రియను చేపట్టారు. పార్టీ కోసం కష్టపడే నాయకులకు ఏదొక కార్పొరేషన్‌లో అవకాశం కల్పించారు. చాలా వరకు పదవుల భర్తీ పూర్తయిన నేపథ్యంలో మిగిలిన ఆశావాహులు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పలు దేవాలయాల పాలకవర్గాల చోటు కోసం ఎదురు చూస్తున్నారు. ఇంతలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావాళి అమల్లోకి వచ్చింది. మార్చి 8వ తేదీ వరకు నియమావాళి అమల్లో ఉండనున్న తరుణంలో ఆశా వాహులు మరో నెల రోజులకు పైగా ఎదురు చూడాల్సిన పరిస్థితి.నియోజకవర్గాల్లో ఏఎంసీ చైర్మన్‌లకు ఓ స్థాయి ఉంటుంది. వైకాపా ప్రభుత్వం వీటిని పూర్తిగా నిర్వీర్యం చేసింది, ఏఎంసీలకు పాలకవర్గాలను నియమించిన అక్కడ కార్యకలాపాలు చేపట్టడానికి నిధుల్లేక వారు ఉత్సవవిగ్రహాల్లాగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థలను గాడిన పెట్టే క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా కార్యచరణ చేపట్టింది. ఏఎంసీ చైర్మన్‌ల కోసం జిల్లా యూనిట్‌గా గత నెల 30న రిజర్వేషన్లు ఖరారు చేశారు. ప్రకాశం జిల్లాలో పది వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లకు రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రభుత్వానికి పంపారు. పలు నియోజకవర్గాల్లో 15 మంది డైరక్టర్ల జాబితాలను ఆయా ఎమ్మెల్యేలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం.

**త్రిసభ్య కమిటీల ఎంపిక:**

పీఏసీఎస్‌లను కొన్నేళ్లుగా త్రిసభ్య కమిటీలతో నెట్టుకొస్తూ ప్రతి ఆరు నెలలకు ఒక సారి పొడిగిస్తున్నారు. వీటికి ఇటీవల మరో సారి గడువు ముగిసింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 172 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా వీటికి త్రిసభ్య కమిటీల సభ్యుల పేర్లను ఆయా నియోజకవర్గాలనుంచి ఎమ్మెల్యేలు ఎంపిక చేసి పార్టీ కార్యాలయాలకు పంపారు. కొన్ని చోట్ల సభ్యుల వివరాలను ఇవ్వలేదని తెలిసింది.

# ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపిన దారపనేని, బైరెడ్డి

**కనిగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం పామూరు పట్టణంలోని దారపనేని క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018-19 ఆర్థిక సంవత్సరంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీకి రోడ్లకు సంబంధించి రూ.93 లక్షలు ఉపాధి హామీ విధులతో మంజూరు చేశారని ఎలిపారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారటంతో ఆ రోడ్ల నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయినాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రతిపాదనలతో పామూరు ఏఈ, కనిగిరి డీఈ, కందుకూరు ఈఈ, ఒంగోలు ఎస్ఈ డ్వామా పీడీ ప్రతిపాదనలతో ప్రభుత్వానికి



నివేదికలు పంపించడం జరిగింది. దీనిపైన తూర్పు కోడిగుడ్లపాడు వరవరోడ్డు టు వయా కుమారస్వామి ఇంటి మీదుగా ఎన్జీవో కాలనీకి 73 లక్షల 30 వేలు నిధులతో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ రూరల్ డవలప్‌మెంట్ అదనపు కమీషనర్ ఎం.శివప్రసాద్‌ని కలిసి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రతిపాదనలు అందజేశారు. స్పందించిన ఆయన త్వరలో అనుమతులు ఇస్తానని హామీ ఇచ్చినట్లు దారపనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెద్దమాలకొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య సుబ్బయ్య, పోకా నాయుడుబాబు, యరసింగ్ రాయుడు పాల్గొన్నారు.

## జిల్లా సీనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొనే జిల్లా సీనియర్ మహిళాజట్టు ఎంపిక బుధవారం సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారితో జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కార్యదర్శి ఏ.సుందరరామిరెడ్డి ఆధ్వర్యంలో టి.రవికుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనంపాడు డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, చీమకుర్తి ఎంఈఓ డీవీఎల్ నరసింహారావు, డైట్ లెక్చరర్ ఆర్.శ్రీనివాసరావు, సీహెచ్ వెంకటేశ్వర్లు, పీడీ కే.వనజ పాల్గొన్నారు. అని హాస్య అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తిరుమలశెట్టిరవికుమార్ తెలిపారు. ఎంపికైన మహిళా జట్టు ఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి ఏ.సుందరరామిరెడ్డి తెలిపారు.

# పంట మార్పిడితో ప్రయోజనం



**బల్లికురవ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
పంట మార్పుడి విధానాన్ని అవలంభించడం ద్వారా రైతులు ప్రయోజనం పొందగలుగుతారని వ్యవసాయ అధికారి కుమారి అన్నారు. మండలంలోని అంబడిపూడి, వల్లాపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. దాల్వా వరి నాట్లు వేస్తున్న రైతులను కలిసి కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఒక పంట వరి తీసి మరలా పంట వేసే రైతులు పంట మార్పిడి చేసుకుంటే చీడ పీడల ఉధృతి తగ్గుతుంది. వరి తరువాత మరలా వరి లేక మొక్కజొన్న వేసే రైతులు తప్పనిసరిగా దుక్కిలో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలన్నారు. నాట్లు వేసేటప్పుడు నారు కొనలు తుంచి నాటుకుంటే చీడ పీడలు ఉధృతి తగ్గుతుంది. కొంత మంది రైతులు ముదురు నారు(40 నుంచి 45 రోజులు) వాడటం గమనించి నాట్లు వేసేటప్పుడు ఒక్కొక్క కుదురుకి రెండు మూడు మొక్కలు కాకుండా 5 లేక 6 మొక్కలు పెట్టాలని తెలిపారు. అలాగే ఎరువులు కూడా మొదటి రెండు దఫాలలో వేసే ఎరువు మొత్తం దమ్ములోనే వేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 10తో రబీ పంట నమోదు పూర్తవుతుందని, ఇప్పుడు నాట్లు వేసే రైతులు వెంటనే పంట నమోదు చేయించుకుని ఈకేవైసీ వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు ప్రవీణ్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి గర్భిణీ స్త్రీ మృతి

### - డాక్టర్ నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందని మృతురాలి బంధువుల ఆరోపణ



**అర్ధవీడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
వైద్యం వికటించి గర్భిణీ మృతి చెందిన సంఘటన అర్ధవీడు మండల కేంద్రమైన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక వైద్య శాలలో చోటుచేసుకుంది. ఏడు నెలల గర్భిణీ ఐరన్ ఇంజక్షన్ వికటించి మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపినేనిపల్లె గ్రామానికి చెందిన మినిగా అల్లూరమ్మ(43) చికిత్స కోసం అర్ధవీడు ప్రభుత్వ వైద్యశాలలో సెలైన్ బాటిల్ ఎక్కిస్తుండగా వైద్యం వికటించడంతో మెరుగైన వైద్యం కోసం కంభం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలికి ఏడు సంవత్సరాల కూతురు తల్లిని కోల్పోయిన చిన్నారి రోధన చూసి స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. వైద్యం వికటించడంతో సర్వం కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి ఇందుకు కారకులైన వైద్యులపై వైద్యశాల సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ బొడిచర్ల రాజు అధికారులకు తెలిపారు.

## గిద్దలూరు శాఖ గ్రంధాలయమునకు స్టీల్ ర్యాక్ వితరణ



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన స్వంత నిధులు వెచ్చించి గిద్దలూరు పట్టణంలోని శాఖ గ్రంధాలయంకు బుధవారం స్టీల్ ర్యాక్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ గ్రంధాలయంనకు స్టీల్ ర్యాక్ అవసరతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రంధాలయంలో విజ్ఞాన పుసనతకాలు, వార్తా పత్రికలు, మాస పత్రికలు, వివిధ రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అమర్చుకొనుట కొరకు స్టీల్ ర్యాక్ ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రంధాలయాలు విజ్ఞానానికి ఆలయాలు అని గ్రంధాలయాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు, నగర పంచాయితీ ప్రజలు వెళ్ళి సమయాన్ని సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సెలవు దినాలలో గ్రంధాలయాలకు వెళ్ళి అనేక కొత్తకొత్త విషయాలను శోధించి తెలుసుకునేందుకు చక్కటి విజ్ఞాన బాండాగారం గ్రంధాలయమని అన్నారు. గ్రంధపాలకురాలు ప్రసన్న కుమారి, యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు తిరుపతమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు బీరం రామిరెడ్డి, పీరయ్య, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా వెంచర్లు వేసిన వారిపై శాఖపరమైన చర్యలు

### - ఆర్డీఓ ప్రసన్న లక్ష్మీ



**కొండపి, ఫిబ్రవరి 5 ,ప్రభాతవార్త**
కొండపి మండలంలో అనుమతులు లేకుండా వెంచర్లు వేసిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఆర్డీవో ప్రసన్న లక్ష్మీ తెలిపారు. కొండెపి పంచాయితీ పరిధిలోని టంగుటూరు రోడ్డులోగల హెరిటేజ్ పాలకేంద్రం ప్రక్కన ఉన్నటువంటి పొలం కన్వర్షన్ కొరకు కొండెపి గ్రామానికి చెందిన బూధపాటి సోమయ్య దరఖాస్తు చేసుకోవడం జరిగింది. బుధవారం ఒంగోలు ఆర్డీఓ ప్రసన్న లక్ష్మీ వచ్చి పొలంకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా వెంచర్లు వేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, మండల సర్వేయర్ రాజు, విఆర్వో సుశీల తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో కుక్కల స్వైర విహారం



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. బుధవారం పట్టణంలోని ఒక బాలిక తన నివాస గృహం వద్ద ఆడుకుంటుండగా బాలికపై కుక్కలు దాడికి దిగడంతో బాలిక తలకు, మెడపైన తీవ్ర గాయాలయ్యాయి. దాడి చేస్తున్న సమయంలో చూసిన స్థానికులు కుక్కల నుండి బాలికను రక్షించడానికి అక్కడికి వెళ్ళగా బాలికను కుక్కలు పదేపదే దాడిచేశాయి. ఈ దాడిలో బాలికకు గాయాలయ్యాయి. నగర పంచాయితీ అధికారులు ఇప్పటికైనా స్పందించి పట్టణంలో కుక్కల బెడదను అరికట్టాలని గిద్దలూరు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# శాంతిభద్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



**కురిచేడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతల పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ కురిచేడు పోలీసులను ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఎస్పీ బుధవారం నాడు కురిచేడు పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పెండింగ్ కేసులను పరిశీలించారు. త్వరితగతిన కేసులన్నీ పరిష్కారమయ్యేటట్లుగా పని చేయాలని ఎస్సై, సీఐలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు, మహిళల పట్ల అఘాయిత్యాలు, ముఠా తగాదాలు లాంటివి జరగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట దర్శి డీఎస్పీ లక్ష్మీ నారాయణ, త్రిపురాంతకం సీఐ హసాన్, త్రిపురాంతకం ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలపై విజిలెన్స్ విచారణ



**కొమరోలు, ఫిబ్రవరి 5 ,ప్రభాతవార్త**
కొమరోలు మండలంలోని జగనన్న కాలనీలు 2021 సంవత్సరంలో సేకరించిన భూముల వివరాలపై విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ రవిబాబు బుధవారం విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా కొమరోలు ఎడమకల్లు రెవెన్యూ గ్రామ ఇలా గ్రామంలో నిర్మించిన కాలనీ వివరాలు సేకరించి, రైతులతో విచారణ నిమిత్తం ఎడమకల్లుకు చెందిన బలుసు లక్ష్మయ్య 2.04ఎకరాల, కొమరోలుకు చెందిన మానుకొండి విజయశంకర్, సర్వే నెంబరు 345లోని 1.50ఎకరాలు మరియు రావూరి రాజులకు చెందిన 2.40ఎకరాలు వారి ప్రభుత్వం ద్వారా పొందిన నగదు బ్యాంకు వివరాలను సేకరించారు. గతంలో కాలనీలకు ఇచ్చిన భూముల వివరాలు, వారికి అందిన నగదు మరియు ఎక్కడైనా అక్రమాలు జరిగాయనే వాటిపై విచారణ చేపట్టి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుంచి జగనన్న కాలనీ సందర్శించి పరిశీలించారు. బాలిరెడ్డిపల్లె గ్రామ సమీపంలోని కాలనీని సందర్శించి నివాసముంటున్న వారి నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రవిబాబు, కె చెన్నయ్య, చిన్న కృష్ణయ్య, రెవెన్యూ కార్యాలయానికి చెందిన జూనియర్ అసిస్టెంట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 16న ప్రధమ వార్షికోత్సవం



**బల్లికురవ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ఈనెల 16వ తేదీన బల్లికురవ గ్రామంలో వేంచేసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం కొనసాగుతుందని,ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహణ కొనసాగు తుందన్నారు. పరిసర గ్రామాల ప్రజలు స్వామివారి వార్షిక ఉత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటీ తెలియజేసింది.

# ప్రతి కార్యకర్తకు అండగా జగనన్న

### - ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మేరుగ నాగార్జున



**మద్దిపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
నియోజకవర్గ నాయకులు అందరూ కార్యకర్తలకు అండగా జగనన్నకు తోడుగా నిలుద్దామని సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మాజీ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పని చేసిన వారందరికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. జగనన్న మార్చి నెల నుండి నియోజకవర్గాల వారీగా తిరగడానికి సమాయత్తమవుతున్నారని ఆ క్రమంలోనే సంతనూతలపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా మండల స్థాయి నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులు, ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. నేరుగా ఎన్నికలలో గెలవలేని కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా దొడ్డి దారిన తమ వారిని కూర్చోబెట్టుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసిందని ఆయన విమర్శించారు. జగనన్న ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు కాలంలో చేసిన అప్పుకు మూడింతలుగా చంద్రబాబు ఈ ఆరు ఏడు నెలల కాలంలోనే చేశారని ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించడంలో చంద్రబాబు విఫలమయ్యారని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, చంద్రబాబు చెబుతారు గాని చేయరని, ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిన క్రమంలో జగనన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాకుండా పోయిన లోటు ప్రజలకు అర్థమవుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో విసిరేయడం ఖాయమని అన్నారు.వారంలో మూడు రోజులపాటు గ్రామాల్లో పర్యటిస్తానని నాయకు లందరూ పార్టీ బలోపేతానికి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పార్టీ పదవులు పొందిన వారందరిని ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, దుంపా చెంచిరెడ్డి, శ్రీమన్నారాయణ, చీమకుర్తి టౌన్ పార్టీ అధ్యక్షులు కిష్టపాటి శేఖర్‌రెడ్డి, చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఇనగంటి పిచ్చిరెడ్డి, నల్లమలపు కృష్ణారెడ్డి, పోలినేని కోటేశ్వరరావు, దుంపా యల్లమందరెడ్డి, మోరబోయిన సంజీవరావు, వాక కోటిరెడ్డి, కంచర్ల సుధాకర్, అబూబరి శంకరరావు, ఓబుల్ రెడ్డి, బెజవాడ రాము, బొడ్డపాటి హరిబాబు, మహిళా నాయకులు నారా విజయలక్ష్మి, మన్నం సంధ్య, కాకర్లపూడి రజిని, భారతి, జయమ్మ, సర్పంచ్ మల్లీశ్వరి, బొమ్మల రామాంజనేయులు, ప్రసన్న కుమార్, కోఆప్షన్ నెంబర్ మూస, బొమ్మల దేవదాసు,విల్సన్ మండల బాలచంద్రమౌళి,వెంకటాద్రి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 132/33 కెవి సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత

### - విద్యుత్ శాఖ ఏఈ బాల గురవయ్య



**రాచర్ల, ఫిబ్రవరి 5 ,ప్రభాతవార్త**
132/33కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు గురువారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఎడవల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రాచర్ల విద్యుత్ శాఖ ఏఈ కె బాలగురవయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ వారి ఆదేశాల మేరకు గిద్దలూరు సబ్ డివిజన్ మరియు మండల పరిధి (గిద్దలూరు పట్టణ మినహా) కొమరోలు మండల పరిధిలోని అన్నిగ్రామాలలో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని కాబట్టి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ మరమ్మతుల కారణంగా ఈ విషయాలు గమనించి విద్యుత్ శాఖాధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# రెండు బ్యార్నీలు దగ్ధం

### - సుమారు రూ.4.5 లక్షల ఆస్థినష్టం



**కొండపి, ఫిబ్రవరి 5 ,ప్రభాతవార్త**
రెండు బ్యార్నీలు దగ్ధం అయిన సంఘటన కొండెపి మండలంలోని చోడవరం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. అగ్నిమాపక అధికారి తెలిపిన వివరాల ప్రకారం చోడవరం గ్రామానికి చెందిన బి అరుణ, బి ఆంజనేయులు, బి శ్రీవాణిలను చెందిన రెండు బ్యార్నీలలో అల్లిక కర్ర జారి మొద్దు గొట్టంపై పడడంతో మంటలు చెలరేగాయి అన్నారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని రెండు బ్యార్నీలలో మంటలను అదుపు చేయడం జరిగింది. రెండు బ్యార్నీలలో ట్రైర్లు, క్యూరింగ్‌లో ఉన్న ఆకు, కర్రమొత్తం అగ్నికి ఆహుతి అయింది. రెండు బ్యార్నీలలో సుమారు రూ.4.5లక్షల ఆస్తి నష్టం జరిగిందని రైతులు తెలిపారని అగ్నిమాపక కేంద్రం అధికారి వెంకటరావు తెలిపారు.

# సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

### - బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వరరావు



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
బ్యాంకుల సహకారంతో ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ రుణాలను మండలంలోని బీసీ, ఈబీసీ, కాపు అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వరరావు తెలియజేశారు. బుధవారం హనుమంతునిపాడు మండల ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఆన్‌లైన్ అప్లికేషన్ ఈనెల 7వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న వారి గృహాల వద్ద 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు సమాచారం సేకరిస్తామని తదనంతరం 12నుంచి 14 బీసీ రుణాల అప్లికేషన్లను మండల అభివృద్ధి అధికారి వెర్ఫికేషన్ చేస్తారని తెలియజేశారు. అర్హులైన వారు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# పరీక్షల సమయంలో అట్టల పంపిణీ మంచి కార్యక్రమం

### - హెచ్‌ఎం విజయభాస్కర్ రెడ్డి



**రాచర్ల, ఫిబ్రవరి 5 ,ప్రభాతవార్త**
పరీక్షల సమయం సమీపిస్తున్న తరుణంలో పరీక్షల అట్టలు అందించడం మంచి కార్యక్రమమని ప్రధానోపాధ్యాయుడు ముత్తుముల విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జేపిచెరువు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు చిన్ని స్వచ్ఛంధ సేవాసంస్థ అధ్యక్షులు మాగులూరి శ్రీకాంత్ పరీక్షల అట్టలు, పెన్నులు బహుకరించగా బుధవారం ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మార్చిలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయని ఈ తరుణంలో అట్టలు, పెన్నులు అందించడం శుభపరిణామమని అన్నారు. సేవాసంస్థ సభ్యులను తాము తమ పాఠశాల తరపున అభినందిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. బాగా చదువుకుని పరీక్షలు బాగావ్రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చిట్యాల



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చిట్యాల విజయ భాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా 2010వ సంవత్సరంలో స్థాపించిన వైఎస్సార్ ఇంటెలెక్చువల్ ఫోరం కార్యక్రమాల గురించి అదేవిధంగా ఇటీవల కాలంలో వారి తాతగారైన చిట్యాల వెలుగొండారెడ్డి పేరు మీద నెలకొల్పిన ట్రసుటన ద్వారా హనుమంతునిపాడు మండలంలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ ద్దాల నారాయణయాదవ్ ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి చేసిన సహాయ సేవా కార్యక్రమాల గురించి రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డిని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు.

## రైతులకు మంచి సేవలు అందిస్తున్నారు మీకు అభినందనలు

### - ఎస్ఎంసి ఛైర్మన్ మహబూబ్ బాషా



**రాచర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
రైతులకు పంటల సాగులో అవగాహన కల్పిస్తూ మంచి సేవలు అందిస్తున్నారని కాబట్టి మీకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని జేపిచెరువు ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ షేక్ మహబూబన బాషా అన్నారు. వ్యవసాయశాఖ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న షేక్ అబ్దుల్ రఫీక్‌ను బుధవారం ఆయన జేపి చెరువు రైతు భరోసా కేంద్రంలో కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. రైతులకు మంచి సేవలు అందిస్తున్నారని పంటల మార్పు అధిక దిగుబడులకు అవసరమైన సూచనలు రైతులకు తెలియజేస్తూ మంచి మార్పులు తీసుకు వస్తున్నారన్నారని మీ సూచనలతో రైతులు కూడా పంటల మార్పు చేస్తున్నారన్నారు. మీ సేవను గుర్తించిన ప్రభుత్వం మీకు ఉత్తమ అధికారి అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆయన కోరారు. గత జనవరి 26గణతంత్ర దినోత్సవం నాడు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఒంగోలులో ఉత్తమ వ్యవసాయ అధికారిగా అబ్దుల్ రఫీక్ అవార్డు అందుకున్నారు.

# మండలంలో 9 గ్రామాలకు ఆర్ఓ వాటర్ ప్లాంట్లు

### - ఎంపి మాగుంట నిధులతో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు - ఒకొక్క ప్లాంటుకు 4 నుంచి 9 లక్షల వరకు ఖర్చు

**పుల్లలచెరువు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలం అభివృద్ధిలో మరీ వెనుకబడిన మండలం. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తీవ్రమైన నీటి కొరత మరియు ఫ్లోరైడ్ కాలుష్యం దృష్ట్యా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తన పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి కోసం ఎంపి నిధులను ఖర్చుచేయడం ద్వారా ప్రజలకు సురక్షితమైన త్రాగునీటి సరఫరా అందించవచ్చని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగానే యర్రగొండపాలెం టిడిపిఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చొరవతో పుల్లలచెరువు మండలంలో మొత్తం 9గ్రామాలలో మంచినీటి ఆర్ఓప్లాంట్లను ఏర్పాటులో ఐటిసి కంపెనీ వారు పనులు చేయడం ప్రారంభించారు. మండలంలో చాలపలమడుగు, కలవకుంట్ల, తెల్లగట్ల, చౌటపాచర్ల, సిద్దెనపాలెం, వెంకటరెడ్డిపల్లె, సుద్దకురవ తాండా, మల్లపాలెం గ్రామాల్లో ఒక్కొక్కటి చొప్పున ఆర్ఓ ప్లాంటు 4లక్షల నుండి 9లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే కాంక్రీట్ పనులు జరిగాయని తెలిపారు. ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఏర్పాటు చేసునతన్న ఆర్ఓ ప్లాంట్లకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో నేరపరిశోధన, నేర నియంత్రణకు కృషి చేయాలి

### - త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పి ఏఆర్ దామోదర్



**త్రిపురాంతకం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణకు కృషిచేయాలని ప్రకాశం జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ తెలిపారు. సాధారణ పర్యటనలో భాగంగా మండలంలోని త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ పెండింగ్ కేసులపై అధిక దృష్టిసారించి త్వరితగతిన దర్యాప్తు చేయాలని, విధులపట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సైబర్ నేరాలను ఛేదించుటంకంటే నివారణ ఉత్తమ మార్గమని అన్నారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, రికార్డులు, సిడి ఫైల్స్, పోలీస్ క్వార్టర్స్, ప్రాపర్టీ రికవరీ, స్టేషన్‌పరిధిలోని మ్యాప్ మరియు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం, ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. పెండిగ్ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్ట వలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని కావున దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ యొక్క నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్‌లపై విస్తృతంగా పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదుదారులపట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొకనక సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పి సూచించారు. ముందుగా త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ పార్వతీ త్రిపురాంబ సమేత శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారు మరియు శ్రీమత్ బాలత్రిపుర సుందరీ దేవీ అమ్మవార్ల దేవస్థానములను జిల్లా ఎస్పి ముందుగా సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రానున్న శివరాత్రి పండుగ సందర్భంగా పటిష్టబందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పి వెంట దర్శి డిఎస్పి లక్ష్మీ నారాయణ, త్రిపురాంతకం సిఐ అస్సాన్, త్రిపురాంతకం ఎస్సై శివబసవరాజు, కురిచేడు ఎస్సై శివ, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాల దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలి

### - బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు



**తాళ్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
బీసీకార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు కోసం అందజేస్తున్న సబ్సిడీ రుణాల దరఖాస్తులను ఈనెల 7వ తేదీ లోగాఅప్‌లోడ్ చేయాలని ఈడీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన తాళ్లూరు సచివాలయం-2లో దరఖాస్తుల ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. దరఖాస్తు ప్రక్రియ చాలా సులభతరంగా ఉంటుందని, రెండు మూడు నిమిషాల్లో పూర్తవుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతుల వారు, కాపు, అగ్రవర్ణ కులాల్లోని పేదలు, ఈబీసీ వర్గాలకు చెందిన వారు సచివాలయాలకు వస్తే వారికి అవగాహన కల్పించి దరఖాస్తు ప్రక్రియ చేయాలని ఆయన కోరారు. దరఖాస్తుదారుల చిరునామాతో పాటు, ఆధార్, రేషన్ కార్డు వివరాలు కూడా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఉపాధి యూనిట్లు గురించి సచివాలయం సిబ్బంది స్థానికులకు తెలియపరచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దారా హనుమంతరావు, సూపరిడెంట్ ఎస్.సత్యం, సీనియర్ అసిస్టెంట్ పాల్, పంచాయతీ కార్యదర్శి ఐవీ రమణారెడ్డి, టీడీపీ యువ నాయకులు ఐ.శ్రీనివాస్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్, సచివాలయాలను తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
మండల ప్రజా పరిషత్‌కార్యాలయం-1,2 సచివాలయాలను జడ్పీ సీఈఓ బి.చిరంజీవి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొదట మండల ప్రజా పరిషత్ కార్యాలయంకు వచ్చిన జడ్పీ సీఈఓ కార్యాలయం రిజిస్టర్స్‌ను పరిశీలించారు. అనంతరం 1వ, 2వ సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఒకటో సచివాలయంలో గల ఆధార్ కేంద్రాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. అదే విధంగా సచివాలయ రికార్డులను పరిశీలించి మిస్సింగ్ సిటిజన్స్ రిపోర్ట్స్‌పై విచారణ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంచికంటి రంగసుబ్బరాయుడు, సిబ్బంది బి.రాధాకృష్ణమూర్తి, వై.రంజిత్, పీఎస్‌లు వి.బ్రహ్మానందరెడ్డి, జి.వాణి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## సైబర్ మోసాలపట్ల జాగ్రత్తల గురించి స్టేట్ బ్యాంక్ వారి సౌజన్యంతో కళాజాత నాటక ప్రదర్శన



**యర్రగొండపాలెం రూరల్, ఫిబ్రవరి 5 ,ప్రభాతవార్త**
సైబర్ మోసాలపై జనులారా జాగ్రత్త అంటూ సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, రోజురోజుకి పెరిగిపోతున్న సైబర్ మోసాలుపై ఆట, పాట రూపంలో యర్రగొండపాలెం స్టేట్ బ్యాంకు వారి సౌజన్యంతో బుధవారం పట్టణంలో కళాజాత ప్రదర్శన ఏర్పాటు చేశారు. యర్రగొండపాలెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ ఖాశింపీరా టీస్టాల్ వద్ద మరియు స్టేట్ బ్యాంక్ ఆవరణలో సైబర్ మోసాలు జనులారా జాగ్రత్త అంటూ విభూతి బ్రదర్స్ వారిచే కళాజాత నృత్య ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన ఆద్యాంతం ఆటపాటలతో జనానికి అర్థం అయ్యే తరహాలో పాట రూపంలో సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తూ జనానికి మేలుకొలుపుతూ నాటకం ప్రదర్శించారు. ఈ నాటక ప్రదర్శనలో ఓ మహిళ, ఓ పురుషుడు ఇద్దరు సైబర్ తరహా జరిగే మోసాలకు హాస్యం జోడించి చలోక్తులతో కళాజాత నాటకాన్ని పట్టణంలోని పలు సెంటర్లలో ప్రదర్శింపజేశారు. నాటకాన్ని ప్రదర్శించిన పలు సెంటర్లలో జనం చూడటానికి వారు పాట రూపంలో చెప్పే సందేశాన్ని వినడానికి ఆసక్తి చూపారు. విభూతి బ్రదర్స్ ప్రదర్శించిన ఆటపాట కళాజాత నాటకం గ్రామస్తుల్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొనకొండ పోలీస్ స్టేషన్ తనిఖీ

## - ఎస్పీ ఆర్ దామోదర్





**దొనకొండ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**
దొనకొండ పోలీస్ స్టేషన్‌ను ఎస్పి ఆర్ దామోదర్ బుధవారం సందర్శించారు . ఈ సందర్భంగా దర్శి డీఎస్పీ లక్ష్మీ నారాయణ, త్రిపురాంతకం సిఐ జి అస్సాన్ ఎస్ఐ సిబ్బందితో ఆయనకు స్వాగతం పలుకుతూ గౌరవ వందనం గావించి ఘనంగా స్వాగతం పలికారు. ప్రకాశం జిల్లా దొనకొండలో స్థానిక పోలీస్ స్టేషన్ను సామాన్య తనిఖీలు భాగంగా ఒంగోలు ఎస్పీ ఆర్ దామోదర్ తనిఖీ చేపట్టారు అనంతరం వారితో కలిపి దర్శి డీఎస్పీ లక్ష్మీ నారాయణ, త్రిపురాంతకం సిఐ జి అస్సాన్‌లతో కలసి దొనకొండ స్టేషన్ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు స్టేషన్ సమస్యలపై ఆరా తీశారు. స్టేషను పరిసరాలను పరిశీలించారు ,అనంతరం రికార్డులు పరిశీలించారు. త్రిపురాంతకం సర్కిల్ సిఐ జి అస్సాన్ వివిధ కేసులు, వివరాలు ఇతర సమస్యలపై సీఐ,డీఎస్పీ లక్ష్మీ నారాయణ అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు అందచేశారు. అనంతరం పలువురు నాయకులు కలిసి అభినందనలు తెలిపారు . అనంతరం పాత పోలీస్ స్టేషన్ భవనమును మరియు కోటర్స్‌ను పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌ను పరిశీలించి అనంతరం పోలీస్ రికార్డులు తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎస్పీ ఆర్ దామోదర్ గారిని శాలువా కప్పి సన్మానించారు అనంతరం వారితో ఎస్పి ఆర్ దామోదర్ మాట్లాడుతూ మీ వంతు సహాయ సహకారాలుగా పది సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ వారికి తెలుపగా ఆనందంగా ఒప్పుకున్నట్లు తెలియజేశారు కార్యక్రమంలో ప్రతి ఒక్క విలేకరిని పలకరిస్తూ సమాచారం అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి తక్షణమే ఒప్పుకున్న వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత విషయంలో పోలీసుల కాక ప్రజలు కూడా భాగ్యసాములుగా ఉండాలంటూ గ్రామాల్లో జరిగే నేరాలు ఘోరాలు కదలికల కోసం సీసీ కెమెరాలు ప్రతి రోడ్లపై ఏర్పాటు చేయాలని అంతేకాక డ్రోన్ కదలికలు కూడా ఉంచడం జరుగుతుందని దానికి ప్రజలు సహకరిస్తే బాగుంటుందని గతంలో నేరాలు చేసిన వారిని శిక్ష అర్హులుగా శిక్ష పొందుతూ ఉంటారంటూ ఏదేమైనా నూతనంగా క్రొత్తగా నేరాలు చేపట్టే వారి కదలికల కొరకు టెక్నాలజీ యొక్క పాత్రను ఉపయోగించుకోవాలంటూ పలు అంశములను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి డీఎస్పి లక్ష్మీ నారాయణ త్రిపురాంతపురం సిఐ జి అస్సాన్. ఎస్సైలు, ఏఎస్ఐ, కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**దొనకొండ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**
రబీ వరి పంటలో జింకు లోపం దొనకొండ మండలంలో ప్రస్తుత రబీ సీజన్‌లో నాటిన వరి పంట లో జింకు లోపం కనిపిస్తోందని మండల వ్యవసాయధికారి యన్. లక్ష్మీ నారాయణ రైతులకు తెలియజేశారు. ఈ రోజు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పోలేపల్లి, చందవరం రైతు సేవకేంద్రాల పరిధిలో వరి, కంది పంటలని రైతులతో కలిసి పరిశీలించారు. సుమారు 50 ఎకరాలలో వరి చేస్తున్నట్టు తెలిపారు.జింకు లోపం వలన వరి మొక్క లోని పై నుండి 3 లేదా 4 ఆకు లేత పసుపు పచ్చ రంగులోకి మారటాన్ని రైతులకి చూపించారు.ముదురాకు మధ్య ఈనె కి ఇరు వైపులా తుప్పు రంగు లేక ఇటుక రంగు లో మచ్చలు ఏర్పడతాయాన్ని చెప్పారు. మొక్క ఎదుగుదల లేక గిడస బారి పోతాయాన్నారు.జింకు లోపం నివారణకు లీటర్ నీటికి 2 గ్రా. ల జింక్ సల్ఫేట్ ని కలిపి వారం లో రెండు సార్లు పిచికారీ చేయాలని చెప్పారు.వరి నాటబోయే వారు ఎకరాకి 20 కేజీ ల ముడి జింక్ ని చివరి దుక్కి లో వేసుకోవాలని తెలియజేస్తున్నారు.పోలేపల్లి లో రబీ కంది పొలాన్ని పరిశీలించి పోటాషియమ్ నైట్రేట్ ని ఎకరాకి 2 కేజీ లని పిచికారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో రెండు గ్రామాల రైతులు, రైతుసేవా కేంద్ర సిబ్బంది, వెటర్నరీ అసిస్టెంట్ బాదరయ్య, వీరాంజనేయులు, సురేంద్ర, తినివీ యోగేశ్వరా రావు పాల్గొన్నారు.

# గోవిందరాజస్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు

## - వ్యాఖ్యాత పొన్నూరి వెంకట శ్రీనివాసులు





**ఒంగోలు ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**
తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలోని గోవిందరాజస్వామి దేవస్థానంలో రథసప్తమి సందర్భంగా జరుగుతున్న వాహన సేవల్లో ప్రకాశం రచయితల సంఘం అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు ఏడు వాహనాల్లో ఆయుడు వాహన సేవలకు ప్రత్యక్ష వ్యాఖ్యానం చేశారు. హంసం వాహన సేవ, హనుమత్ వాహన సేవ, శేషవాహన సేవ, ముత్యపు పందిరి వాహన సేవ, సర్వభూపాల వాహనసేవకు వ్యాఖ్యానాన్ని అందించారు. ఆయా వాహనాలు తిరుమల మాడవీధుల్లో ఊరేగుతున్న సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు, వివిధ దేవతామూర్తులుగా అలంకరించుకొని స్వామి వారి వాహనం ముందు నడిచారు. దీంతోపాటు కోలాట బృందాలు, నృత్యకారులు, గజాలు స్వామి వారి ముందు నడిచాయి. మేళతాళాలతో మాడవీధి సేవ అత్యంత నయనమనోహరంగా సాగింది. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి వాహన సేవను దర్శించుకున్నారు.

# రైల్వే ప్రయాణికుల సమస్యలను పరిష్కరించండి

## - డీఆర్‌యుసీసీ సభ్యులు గాయం



**మార్కాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
రైల్వే ప్రయాణికుల సమస్యలను సత్వరమే పరిష్కరించి మార్కాపురం రోడ్ రైల్వే స్టేషన్ ప్రగతి పథం నడిపించాలని గుంటూరు డివిజన్ రైల్వే డీఆర్‌యుసీసీ సభ్యుడు గాయం వెంకటేశ్వరారెడ్డి, బుధవారం రైల్వే అధికారులను కలిసి విన్నవించారు. రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలు ప్రయాణికుల ఇబ్బందుల గురించి వినతిపత్రాన్ని డివిజన్ రైల్వే మేనేజర్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌లను కలిసి అందజేశారు. కోచ్ ఇండికేషన్ డిస్ప్లే సిస్టం ఏర్పాటు చేయాలని, తిరుపతి ఇవల్లో రైలును అమరావతి వరకు పొడిగించాలని, మార్కాపురం రైల్వే స్టేషన్‌కు వచ్చిన వైపున ఎంట్రన్స్ , బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, మొదటి ఫ్లాట్ గుంటూరుకు, గుంతకల్‌కు కొత్తరైళ్లను నడపాలని, అమృత్ భారత్ పథకం కింద మంజూరు అయిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని, రైల్వే స్టేషన్‌లో నీటి కొరత లేకుండా పరిష్కారం చూపాలని, మొదటి ఫ్లాట్ ఫారం రిపేర్ చేసి, ఎగుడు దిగుడు లేకుండా చదును చేయాలని కోరారు.

# ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే చర్యలు మానుకోవాలి



**మార్కాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
విద్యుత్ బస్సుల పేరుతో మొత్తం ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే చర్యలను ప్రభుత్వం మానుకోవాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి దివాకర్ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా రవాణా వ్యవస్థను ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కేంద్ర ప్రభుత్వం కుట్రను తిప్పి కొట్టాలని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ మార్చి 24న జరుగుతున్న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆర్టీసీ రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం చేయాలని, ఆర్టీసీలను విస్తరణ బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ సందర్భంగా ఛలో పార్లమెంట్ సంబంధించిన ఫ్లెక్సీని ఆర్టీసీ డిపో వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య, సీఐటీయు నాయకులు నాగరాజు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు భాష తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**పొన్నలూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
వాహనదారులు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పొన్నలూరు ఎస్సై కే.అనుక్ హెచ్చరించారు. బుధవారం నాడు ద్విచక్ర వాహనాలు నడిపేవారికి నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనంపై ఇద్దరుకు మించి ప్రయాణించరాదని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనం నడపడం ద్వారా వాహనదారుల ప్రాణాలకు భరోసా ఉంటుందని ఎస్సై అనుక్ అన్నారు.

# ప్రభుత్వం అందించే పథకాలు రైతులు ఉపయోగించుకోవాలి

## - మండల వ్యవసాయాధికారి జవహర్ లాల్ నాయక్



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ప్రభుత్వం రైతు సంక్షేమానికి అందించే పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని పెద్దదోర్నాల మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్‌నాయక్ అన్నారు. పెద్దదోర్నాల మండలం అయినముక్కల, తిమ్మాపురం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ వ్యవసాయశాఖ ద్వారా అందించే పథకాలైన ప్రధానమంత్రి కిసాన్ పథకం, ఫసల్ భీమా పథకం, రైతు గుర్తింపు కార్డులు ఈ పంట నమోదు గురించి వ్యవసాయాధికారి జవహర్ లాల్ నాయక్ రైతులకు వివరించారు. ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయించుకుని పొంది అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ శివ నాయక్, వీహెచ్ఏ సుస్మిత, రైతులు పాల్గొన్నారు.

# పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



**వెలిగండ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండలంలోని గన్నవరం, రాళ్లపల్లె గ్రామాల్లో వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులకు తాము సాగు చేసిన పంటలను ఫిబ్రవరి 20వ తేదీ లోపల ఈక్రాప్ చేసుకోవాల్సిందిగా వివరించారు. ఎవరైనా రైతులు పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకున్న వారందరూ ఖచ్చితంగా ఈ పంట నమోదు చేసుకుంటేనే ఇన్సూరెన్స్ పొందడానికి అర్హులు అవతారని రైతులకు వివరించారు. అలసంద పంటలో కాయ తొలుచు పురుగు నివారణకు ప్రొక్లైమ్ ఎకరాకు 100 గ్రాములు చొప్పున పిచికారి చేసుకోవాలని తెలిపారు. రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను వారి పొలానికి ఇవ్వడం జరుగుతుందని, అందుకు గాను ప్రతి రైతు పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలను రైతు సేవా కేంద్రం నందు సిబ్బందికి అందజేసి గుర్తింపు సంఖ్యను పొందాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్‌కు ప్రత్యేక గుర్తింపు సంఖ్య అవసరమవుతుందని తెలిపారు. రైతులు వరి, శనగ, అలసంద పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వివరించారు.

# జడ్పీ సీఈఓ ఆకస్మిక తనిఖీ



**వెలిగండ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ప్రతి రోజు చేస్తున్న పనులను ఫొటోలతో సహ పంపించాలని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా పరిషత్ సీఈఓ బి.చిరంజీవి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించి హాజరు రిజిస్టర్, ఇంటి పన్నులు, పంచాయతీ నిర్వహణ వివరాలు, పారిశుధ్య వివరాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ భాషా, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీరావు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



**మార్టూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**
జొన్నతాళి సర్పంచ్ శానంపూడి నాగేంద్రమ్మ భర్త ఎస్వీ రావు మృతి పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంచి వ్యక్తిని కోల్పోయామని ఆయన మతి విచారకరమన్నారు. ఎస్వీరావు మృతి తెలుగుదేశం పార్టీకి, ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. సమాజాభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేశారని కొనియాడారు. జొన్నతాళి గ్రామాభివృద్ధికి కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. సమాజానికి మంచి చేయాలని అనునిత్యం పరితపించేవారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించి మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలి


## - బిజెపి నేత అప్పిశెట్టి ఉదయ శంకర్



**రాచర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ప్రజలకు మెరుగైన సేవలు అందించి మరెన్నో ఉత్తమ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకోవాలని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయశంకర్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గత నెల 26వ తేదీన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్సైగా ఆయన అవార్డు అందుకోగా గిద్దలూరు పట్టణ బిజెపి నాయకులు బుధవారం ఆయనను స్థానిక పోలీస్ స్టేషన్‌లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలందించి వారి మన్ననలు పొందడం ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఉన్నతాధికారులచేత అవార్డులు అందుకోవడం అభినందనీయమని అన్నారు. బిజెపి పార్టీ తరపున ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. మండలంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కూడా తమ సహకారం అందిస్తామని తెలిపామని త్వరలో సిసి కెమెరాలు స్టేషన్‌లో అందజేస్తామని అన్నారు. మండల అభివృద్ధిలో ప్రజల సంక్షేమంలో, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రత్యేక కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు పుల్లయ్య, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం ద్వారా ప్రభుత్వం కంది కొనుగోలు చేస్తుంది

## - వ్యవసాయ శాఖ ఏఓ రఫిక్



**రాచర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ప్రాథమిక సహకార సంఘం ద్వారా ప్రభుత్వం కంది కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయ శాఖాధికారి షేక్ అబ్దుల్ రఫిక్ అన్నారు. మండలంలోని అనుములపల్లి, జేపిచెరువు గ్రామంలో బుధవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రైతులు సాగు చేస్తున్న కంది పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కంది పంట కోత దశలో ఉందని ఏడాది ఏపి మార్క్ఫెడ్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ప్రభుత్వం కంది కొనుగోలు చేస్తున్నారన్నారు. కంది పంటను ప్రభుతనం కొనుగోలు చేయాలంటే రైతులు ముందుగా సిఎం యాప్‌లో తమ పంటలకు సంబంధించిన వివరాలు లేదా సమాచారం నమోదు చేసుకోవాలని అన్నారు. క్వింటా కంది రూ.7750లు కనీస మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏపిఎంఐపి ఏరియా అధికారి మోహన్ కృష్ణ మాట్లాడుతూ ఏపిఎంఐపి ద్వారా సన్న, చిన్నకారు రైతులకు 90శాతం రాయితీపై డ్రిప్స్ మరియు 55శాతం రాయితీపై స్ప్రింకర్లు అందించడం జరుగుతుందని అవసరమైన రైతులు రైతుసేవా కేంద్రాల ఏ పరికరాలో కావాలో తెలియజేసి ఆ పరికరాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు యు వెంకట రమణ, కె గీతాంజలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**త్రిపురాంతకం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
అక్రమంగాతరలిస్తున్న రేషన్ బియ్యంను యర్రగొండపాలెం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు జాతీయ రహదారి 544డి వెల్లంపల్లి గ్రామ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర్లో ఏపి 39యుఎం 1864నెంబరుగల బొలేరో వాహనంలో తరలిస్తుండగా బుధవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ రాఘవరావు, ఎస్సై నాగేశ్వరరావులు మాట్లాడుతూ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారమందడంతో దాడులు జరిపామని ఈ దాడుల్లో 90గన్నీ బ్యాగుల(50కేజీలు) పిడిఎస్ బియ్యం కలవని తెలిపారు. వాహనం డ్రైవర్ ఎర్రగుంట్ల చిన్నరాయుడు ఇచ్చిన వాగ్మూలం మేరకు త్రిపురాంతకంకు చెందిన ఇమ్మడిశెట్టి ప్రసాద్, గాయం తిరుపతి రెడ్డి మరియు దర్శికి చెందిన ప్రకాష్‌లు అక్రమంగా సేకరించిన పిడిఎస్ బియ్యం రవాణాకు పాల్పడుతున్నట్లు గుర్తించి వారిపై త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌నందు క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన గన్ని బ్యాగులను త్రిపురాంతకం ఎంఎల్ఎస్ గోడౌన్‌లో అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్‌సిఐ, ఎస్సైలతోపాటు ఈడిటి రాదా, కృష్ణ, మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కారం జరగకుంటే మళ్లీ ధర్నాలు నిర్వహిస్తాం



**యర్రగొండపాలెం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**
అంగన్‌వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని సమ్మె ముగింపు సందర్భంగా అంగన్‌వాడీలకు2024 జూలైలో వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి నేటికి సమస్యలు పరిష్కారం కాలేదని అందుకు ఈ నెల 17,18,19తేదిలల్లో ప్రాజెక్టు ఆఫీసుల వద్ద ధర్నాలు చేస్తున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు య ర్రగొండపాలెం ఐడిడిఎస్ కార్యాలయంలో సిడిపివో పద్మవతికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మల్లేశ్వరీ, రామసుబ్బమ్మ, పద్మ, షేక్.షంషాద్, రూత్‌మేరి, రామకుమారి, తిరుపాలమ్మ, శివపార్వతి, నసిమా, విజయలక్ష్మి, రేణుక, కోటేశ్వరి, బేబిరాణి, తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థిదశ మానవ జీవితంలో ఎంతో కీలకమైనది

## - మండల విద్యాశాఖధికారి పి.ఆంజనేయులు



**యర్రగొండపాలెం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వాహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ స్వరూపా అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల విద్యాశాఖదికారి పి.ఆంజనేయులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ తరువాత ఉండే కోర్సుల ద్వారా మన భవిష్యత్ కెరీర్ ఆధార పడి ఉంటుందని ఆయన అన్నారు.ఈ వయసులో వేసే అడుగులు ఉన్నత స్దితికి చేరుకుంటారో లేదో నిర్ధారణ జరుగుతుందనీ వచ్చిన అవకాశాలు ఉపయోగించుకోవాలనీ మంచి మిత్రులు, ఆధ్యాపకులు, తల్లిదండ్రుల సలహాలు పాటించాల్సి వుంటువదనీ ఆయన అన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో యంఇవో 2మల్లునాయక్, జడ్‌పిహెచ్ యస్ ప్రధానోపాధ్యాయులు పిచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీ మాజీ డైరక్టర్, వైసీపీ నేత మస్తాన్‌కు మాజీ మంత్రి నాగార్జున ఘన నివాళులు





**సంతనూతలపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్, వైసీపీ నేత, జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులు గొడుగు మస్తాన్‌కు సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో బుధవారం మాజీ మంత్రి, బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ మేరుగ నాగార్జున తదితరులు ఘన నివాళులర్పించారు. మంగళవారం రాత్రి 2.30గంటలకు ఒంగోలులోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో గొడుగు మస్తాన్ గుండెపోటుతో(68) గుండె పోటుతో మృతి చెందారు. మైనంపాడుకు గ్రామాభివృద్ధి నాయకులుగా గ్రామ అభ్యున్నతకు మస్తాన్ కృషి చేశారు. గత పంచాయతీ ఎన్నికల్లో తన వర్గానికి చెందిన సర్పంచ్ డి.రమణ, ఎంపీటీసీ ఏ.రాజకుమారి వార్డు సభ్యులు గెలుపుపై గొడుగు మస్తాన్, తన వర్గీయులు విశేష కృషి చేశారు. ప్రస్తుతం మస్తాన్ కుమారుడు గొడుగు కాలేషా వార్డు సభ్యులుగా గ్రామాభివృద్ధి నాయకులుగా కొనసాగుతున్నారు. గొడుగు మస్తాన్ మృతదేహాన్ని తన స్వగ్రామమైన మైనంపాడులో బుధవారం సంతనూతలపాడు, చీమకుర్తి జడ్పీటీసీలు దుంపా రవణమ్మ, వేమా శ్రీనివాసరావు, సంతనూతలపాడు చీమకుర్తి మండలాల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, పమిడి వెంకటేశ్వర్లు, మైనంపాడు సర్పంచ్ డి.రమణ, ఉప సర్పంచ్ జి.సుబ్బారావు, ఎంపీటీసీ ఏ.రాజకుమారి, సుబ్బారావు దంపతులు, సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ రంతుల్లా, సచివాలయం సిబ్బంది, గ్రామ నాయకులు పెరుగు సుబ్బారావు, బస్సు మస్తాన్, మాచవరం వెంకటరావు, షేక్ కాశీం, నూరుభాషా సంఘం ప్రతినిధులు తదితరులు సందర్శించి ఘన నివాళులర్పించారు. జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులు గొడుగు మస్తాన్‌కు కాలేషా, అబ్దుల్లా ఇరువురు కుమారులు కలరు. అబ్దుల్లా యూఎస్ఏలో ఉద్యోగం చేస్తున్నారు. గురువారం ఉదయం 10గంటలకు మైనంపాడు గ్రామంలో గొడుగు మస్తాన్‌కు కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# పేదలకు అన్నదాన వేడుకలు




**సంతనూతలపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని వెల్లంపల్లి సత్యనారాయణ ప్రైవేటు గూడెం, ట్రస్టు కార్యాలయంలో బుధవారం సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో 38వ వారం పేద వర్గాలకు అన్నదాన వేడుకలను నిర్వహించారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్, ఎన్నారై పాతూరి సంపత్ జన్మదినంలో భాగంగా ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు బుధవారం నాడు అన్నదాన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఇటీవల మత్తుపై యుద్ధం అనే పాటకు సంబంధించి ట్రస్టు ఫౌండర్ పాతూరి సంపత్ సమర్పణలో నేపథ్య గాయకులు ట్రస్టు సభ్యులు నూకతోటి శరత్ కుమార్‌లతో గల సీడీని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆవిష్కరించి ట్రస్టు ఫౌడర్ పాతూరి సంపత్‌ను ఎస్పీ దామోదర్ సత్కరించారు. సేవా సంకల్ప్ చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ శనగల వెంకటరమణ, ట్రస్టు ఫౌండర్ ఎన్నారై పాతూరి సంపత్ పర్యవేక్షణలో సంతనూతలపాడులో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో ఒక పక్క సేవలు, మరొక పక్క ప్రతి బుధవారం, ప్రత్యేక రోజుల్లో పేద వర్గాలకు అన్నదాన వేడుకలను నిర్వహిస్తున్నారు. గత 38 వారాల నుంచి ఈ అన్నదాన వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, గుడిపాడు సర్పంచ్ కుంచాల పుష్ప-సుబ్బారావు, ట్రస్టు గౌరవ అధ్యక్షురాలు షేక్ హసీనాబేగం, ట్రస్టు సెక్రటరీ చివుకుల సుబ్బయ్య, జాయింట్ సెక్రటరీ కే.వెంకటేశ్వర్లు, ట్రస్టుసభ్యులు వేమా కవిత, బి.సుధారాణి, కొప్పోలు శ్రీనివాసరావు, శీలం మల్లారెడ్డి, కే.ఆంజనేయులు, వేమా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మిరపపంట రైతులకు శిక్షణ కార్యక్రమం




**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
మండలంలోని పెద్ద యాచవరం గ్రామంలో బుధవారం ఎస్సి రైతులకు మిరపపంటపై ఉద్యాన వన నిపుణులు సిద్ధేశ్వరరెడ్డి మిరప పంటలో వివిధ రకాల సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మాట్లాడుతూ ప్రధానంగా మిరపపంటను ఆశించి నష్టపరుస్తున్న నల్లతామర పురుగు యొక్క నివారణ పద్ధతులలో భాగంగా వేసవిలో లోతు దిక్కులు చేసుకోవడం, ఆఖరి దుక్కిలో ఒక ఎకరాకు 200కేజీల వేపపిట్టును వేసుకోవడం మిరప నారు నాటడానికి వారం రోజులు ముందుగా జొన్న లేదా మొక్కజొన్న పంటను రెండు, మూడు వరుసలలో రక్షక పంటగా వేసుకోవాలని తెలిపారు. ప్రధాన పొలంలో మిరప పంటను, జొన్న లేదా మొక్కజొన్న మరియు బొబ్బర్ల పంటను 10:3:1 వరుస నిష్పత్తిలో నాటుకున్నట్లయితే మిత్ర పురుగుల యొక్క ఉద్భృతి పెరగడం వలన నల్లతామర పురుగుల యొక్క ఉద్భృతి తగ్గుతుందన్నారు. నల్ల తామర పురుగు యొక్క కోస్త దశలు నేలలో మరియు క్రింద పడిన ఆకులలో ఉంటాయి కాబట్టి తప్పనిసరిగా సాల్ల మధ్య అంతర సేద్యం చేసుకున్నట్లయితే కోశస్త దశలు ఎండ తగిలి చనిపోతాయన్నారు. వివిధ రకాల సమగ్ర సస్యరక్షణ పద్ధతులను రైతులకు తెలిపారు. ఈ పద్ధతుల వలన పురుగు మందుల ఖర్చు తగ్గి, నికర ఆదాయం పెరుగుతుందని తెలిపారు.ఉద్యానవన అధిఆరి డి రమేష్ (విహెచ్ఏ) ఉద్యాన సహాయకురాలు గుమ్మ జయంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొనకనమిట్లలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
రైతు, కార్మికులకు ప్రయోజనం చేకూర్చని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా మండల కేంద్రం కొనకనమిట్ల బస్టాండ్ కూడలిలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు బుధవారం బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ నెల ఒకటిన పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేస్తుందే తప్ప, రైతు కార్మికులకు ప్రయోజనం ఉండదని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.కొండయ్య, నాయకులు కే.కోటేశ్వరరావులు అన్నారు. నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, సీహెచ్ పెద్ద సిద్దయ్య, వెంకట కొండారెడ్డి, సీతా రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గీత కులాల వారికి నూతన మద్యం దుకాణాల కోసం దరఖాస్తు గడువు 8 వరకు పొడిగింపు



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
గీత కులాల వారు ప్రభుత్వ మద్యందుకాణాల ఏర్పాటు కోసం ఈ నెల 5వ తేదీ వరకు గడువు ఉండగా ప్రస్తుతం దరఖాస్తు స్వీకరణ 8వ తేదీ వరకు పెంచినట్లు పొదిలి ఎక్సైస్, ప్రొహిబిషన్ సీఐ టి.అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని గీత కులాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత అవసరం

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి కనిగిరి పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ముఖ్య లక్ష్యమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం సమస్య పరిష్కారంలో భాగంగా పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలోని బొగ్గుల గొంది కాలనీలో మున్సిపల్ చైర్మన్ పర్యటించి అక్కడ ప్రజలతో క్షేత్ర స్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో చెట్లు భాగా పెరిగి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, చెట్ల కారణంగా దోమలు ఎక్కువగా ఉన్నాయని ప్రజల ఫిర్యాదు మేరకు వెంటనే పారిశుధ్య కార్మికులను పిలిపించి పారిశుధ్య కార్యక్రమాలు మొదలుపెట్టింది. వెంటనే చెట్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని పారిశుధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గిరిజన, వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించి ఆ ప్రాంత అభివృద్ధి కొరకు పని చేస్తున్నామని, ప్రజలు వ్యక్తిగత శుభ్రంతో పాటు పరిసర ప్రాంతాల శుభ్రతకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే అన్ని ప్రాంతాలు అభివృద్ధి అవుతాయని అందుకు ప్రజలు కూడావారి యొక్క సహకారాన్ని అందివ్వాలని, త్వరలో బొగ్గుల గొంది కాలనీలోని అన్ని సమస్యలకు పరిష్కార ప్రణాళిక మొదలు పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మేస్త్రీ రత్తయ్య, పారిశుధ్య కార్మికులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కనిగిరి అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**కనిగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని త్వరలో బడ్జెట్ సమావేశం నాటికి భవిష్యత్తు ప్రణాళికలు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కమీషనర్ డానియల్ జోసఫ్, మేనేజర్ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్‌కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సువర్ణ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, ఏఈ కోటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాల లక్ష్యాలను పూర్తిచేయాలి

### - బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు

**కనిగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



జిల్లాలోని బీసీ, ఈబీసీ వర్గాలకు స్వయం ఉపాధి రుణాల లక్ష్యాలను 100శాతం పూర్తి చేయాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ సచివాలయాన్ని సందర్శించి స్వయం ఉపాధి రుణాల నమోదును ఎంత వరకు జరిగిందో అడిగి తెలుసుకున్నారు. బీసీ, ఓసీ అభ్యర్థులకు అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉంటే సచివాలయంలోనే రుణాలకు నమోదు చేయాలని కమీషనర్ డానియల్ జోసఫ్, మేనేజర్ ప్రసాద్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో బీసీలకు రుణాలు 31 మందికి, ఓసీలకు 13, కాపులకు రెండు యూనిట్లు మంజూరు అయినట్లు తెలిపారు. 7వ తేదీ లోపు లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని 1195 మందికి వివిధ రకాలైన స్వయం ఉపాధి యూనిట్లు, 24 మంది బి ఫార్మసీ చేసిన నిరుద్యోగులకు జనరిక్ మందులు దుకాణాలను ఏర్పాటు చేసేందుకు రుణాలు అందజేసినట్లు తెలిపారు.

## సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఆర్డినో అప్లికేషన్స్‌పై వర్క్‌షాపు

**చీరాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



చీరాలలోని సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈఈఈ విద్యార్థులకు గత 3 రోజులుగా నిర్వహిస్తున్న ఆర్డినో అప్లికేషన్స్‌పై వర్క్ షాపు విజయవంతంగా ముగిసినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో కళాశాలలోని అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్స్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం 2వ సంవత్సరం విద్యార్థులకు మైక్రో కంట్రోలర్ ఆధారంగా తయారు చేసే బోర్డులపై వర్క్ ఆపును ఏపీఎస్ఎస్‌డీసీ తాడేపల్లికి చెందిన ఉమామహేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ వర్క్ షాప్‌పై విద్యార్థులకు ఆర్డీనోపై ఎల్డీఆర్, ఎల్ఎల్‌డీ, అల్ట్రా సోనిక్, సర్వీస్ మోటార్, హోమ్ ఆటోమేషన్ వంటి పలు ప్రయోగాలు నిర్వహించడంజరిగిందని, ఇండస్ట్రీలకు అవసరమయ్యే సాఫ్ట్వేర్ అప్లికేషన్స్‌ను ఎలా ఉపయోగిస్తారు. విద్యార్థులకు విపులంగా వివరించడం జరిగిందన్నారు. అనంతరం ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్వీడి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆర్డీనోపై పూర్తి అవగాహన పెంపొందించుకుంటే పరిశ్రమలలో సమర్ధవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించవచ్చున్నారు. తద్వారా విద్యార్థులకు అవకాశాలు పెరుగతాని వారికి ఆధునిక పరిజ్ఞానంతో కొత్త సాఫ్ట్‌వేర్‌లను అభివృద్ధి చేయవచ్చున్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను వ్యతిరేకించండి

### - ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన - బడ్జెట్ జీవో కాపీలు దహనం

**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

రైతులకు కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకించాలని బుధవారం మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జే.జయంతిబాబు మాట్లాడుతూ రైతాంగాన్ని కార్మిక కర్షకులను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం డ్జెట్‌ను కేటాయించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఉపాధి కూలీలను దెబ్బతీసే విధంగా గతంలో లక్ష కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో కేవలం రూ.75 వేలు కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఈ ఆ నిధులను కూడా రోడ్ల నిర్మాణాలకే కేటాయించి ఉపాధి కూలీలకు పనులు లేకుండా చేశారన్నారు. దాంతో పెరిగిన ధరలు ఓ పక్క వెంటాడుతుండగా ఉపాధి లేక కుటుంబం గడవక తల్లడిల్లి పోతున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ఎటువంటి నిధులు కేటాయించకపోగా మూడు నల్లచట్టాలను అమలు చేయడానికి పూనుకుందన్నారు. అనంతరం బడ్జెట్ జీవో కాపీలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జి.బసవపున్నయ్య, టి.శ్రీకాంత్, కాకాని సుబ్బారావు, యు.వెంకటేశ్వర్లు, రావెళ్ళ వెంకటరావు, అంకమ్మ, మణి, కే.శ్రీను, దాసరి ఆంజనేయులు, మారెళ్ళ వెంకటరావు, చలంచర్ల ఏసు, చిరంజీవి, ప్రభుదాసు పాల్గొన్నారు.



## ఇది పేదల బడ్జెట్ కాదు.. కార్పొరేట్‌ల బడ్జెట్

### - ఉపయోగం లేని బడ్జెట్ కరపత్రాలు దగ్ధం

### - రైతు సంఘం మండల కార్యదర్శి పంటా ఏడుకొండలు

**ముండ్లమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**




ముండ్లమూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ గ్రామీణ పేదలకు వ్యవసాయ రంగానికి ఉపయోగం లేని బడ్జెట్ అని, ఈ బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి పంటా ఏడుకొండలు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలకార్యాలయం వద్ద బడ్జెట్ కరపత్రాలని దగ్ధం. ఈ సందర్భంగా పంటా ఏడుకొండలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడి పంటలు పండిస్తూ దేశానికి తిండి పెడుతున్న అన్నదాతలను మోసం చేసే బడ్జెట్ అన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా వ్యవసాయ రంగానికి ఇచ్చే సబ్సిడీలు తగ్గిస్తూ వ్యవసాయ రంగాన్ని దివాలా అంచులకు నెడుతున్నారన్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన తెలుపుతున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి బడ్జెట్లో వ్యవసాయానికి నిధులు పెంచి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని లేని పక్షంలో భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు బోపాటి హనుమంతరావు, రైతు నాయకులు గంగినేని సత్యనారాయణ, ఉల్లగంటి వెంకటరామిరెడ్డి, పడకపాటి ఏడుకొండలు, వెంకటరానవు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుచేయాలి

**దర్శి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

బ్రిటీష్ కాలం నుంచి కార్మికులు, ఉద్యోగులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని వాటిని రద్దు చేయాలని దర్శి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి డిమాండ్స్ అర్జీని డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగులకు ఉన్న కొద్ది పాటి హక్కులను కూడా రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తుందని, లేబర్ కోడ్‌లను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సీఐటీయు దర్శి మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ కాలే భాషా, ఈమని నాగేశ్వరరావు,ఉప్పు నారాయణ, యోహోషువా,కృపారావు,సుబ్బారావు,జనరాజపల్లి కాశీం పాల్గొన్నారు.

## అర్జీలతో వచ్చిన సమస్యలను పరిష్కరించండి

### - తహశీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ

**ముండ్లమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



మండలంలో ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల సమస్యలను, రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని తహశీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కార్యాలయంలో వీఆర్వోలు విలేజ్ సర్వేయర్ల తోటి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. వెంటనే వచ్చిన అర్జీల సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ శేషగిరి రావు, వీఆర్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల బీజేపీ అధ్యక్షుడుగా మందలపు వెంకట శేషయ్య

**ముండ్లమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



బీజేపీ ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులుగా మండలంలోని బసవాపురం గ్రామానికి చెందిన మందలపు వెంకట శేషయ్యని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవిని నాకు ఇచ్చినటువంటి జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా రాష్ట్ర అధ్యక్షులుకి, దర్శి నియోజకవర్గ బీజేపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు వెంకట శేషయ్యకు అభినందనలు తెలిపారు.

## చెత్త సంపదను పెంచాలి

### - అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష - ఎంపీడీఓ ఆర్.జనార్ధన్

**ముండ్లమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



గ్రామాల్లో చెత్త సంపదను పెంచాలని గ్రామాల్లో చెత్తను వృధాగా పడేయకుండా రోడ్ల ఇరువైపులా వేయకుండా చెత్త సంపద కేంద్రాల్లో వేసి చెత్త సంపదను పెంచాలని ఎం పీడీఓ ఆర్.జనార్ధన్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీడీఓ ఆఫీసులో మండలంలోని పంచాయతీ కార్యదర్శుల తోటి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సచివాలయాల కేంద్రాల్లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేదలకు ఉపయోగం లేని బడ్జెట్

**టంగుటూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు ఉపయోగం లేని బడ్జెట్ అని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు టి.రాము అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు రాము మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడి పంటలు పండిస్తూ దేశానికి తిండి పెడుతున్న అన్నదాతలను మోసం చేసే బడ్జెట్ అన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా వ్యవసాయ రంగానికి ఇచ్చే సబ్సిడీలు తగ్గిస్తూ వ్యవసాయ రంగాన్ని దివాలా అంచులకు నెడుతున్నారన్నారు. ఈ బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేసుపోగు మోజెస్; ఏఐటీయుసీ మండల కార్యదర్శి టి.ప్రభాకర్, రైతు సంఘం నాయకులు టి.నారాయణరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.సుబ్బారావు, జి.అంకయ్య, ఇత్తడి ఏసుబాబు, పేరాబత్తిన శ్రీను, ఎం.యానాది, ఎస్‌కే శ్రీను, కే.శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనంతవరం, వెలగపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**టంగుటూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



మండలంలోని అనంతవరం, వెలగపూడి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి జి.స్వర్ణలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. రైతుల ఫైర్లను వ్యవసాయాధికారి పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. రబీ 2024-25 సీజన్‌కు ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. శనగ, పొగాకు పంట పొలాలను సందర్శించి ప్రస్తుత వర్షాల వలన శనగ పంట సాగు చేయడం ఆలస్యం అయిన కారణంగా శనగ పంటకు తుప్పు తెగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తొలి దశ నుండి తెగెలు ముందు హెక్సాకొనజోల్(కాంటాఫ్) 500 మి.లీ ఒక ఎకరానికి పిచికారి చేసుకున్న యెడల తుప్పు తెగులు రాకుండా నివారించుకోవచ్చని, రైతులకు తెలియజేశారు. అదే విధంగా వివిధ పంటల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, తెగుళ్ల నివారణ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌సీ వ్యవసాయాధికారి శైలజ, గ్రామ సర్పంచ్ శివరామరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు లింగారావు, మత్స్యశాఖ సహాయకులు సోమేశ్వరరావు, విస్తరణ అధికారి సీహెచ్ఎన్ శ్రీనివాసరావు, ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - డీఐఈఓ ఎర్రయ్య


**చీరాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



ఇంటర్ ప్రయోగ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి పి.ఎర్రయ్య అన్నారు. బుధవారం చీరాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్రయ్య మాట్లాడుతూ జిల్లాలో సైన్స్ సబ్జెక్టులకు జనరల్ సబ్జెక్టులకు మొత్తం 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లాలో ఈ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలన్నారు. ఈ ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరుగుతాయని, ఇంటర్మీడియట్ విద్యా కకమీషనర్, బాపట్ల జిల్లా కలెక్టర్, ఈ పరీక్షలను నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. ఈ పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పరీక్ష నిర్వహణ అధికారులు శేషు కుమారి, ఎస్.స్నేహలత, సతీష్ కుమార్, స్పై అధ్యాపకులు వారి విధులు నిర్వహిస్తారని అన్నారు.

## క్యాన్సర్‌పై విద్యార్థినులకు అవగాహన

**చీరాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**




చీరాల యార్లగడ్డ అన్నపూర్ణాంబ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రేమ హాస్పిటల్ అధినేత ప్రముఖ హృద్రోగ నిపుణులు ఐ.బాబురావు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌కు దారితీసే దూమపానం, మద్యపానం, గుట్కా, ఖైనీ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మురళి, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు శుభాషిణి, రూప, నళిని విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులు తగిన బుద్ధి చెప్తారు

**పామూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**




కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయు ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య భవనం సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని యాట వీరనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం సవరణలు చేపట్టడం దుర్మార్గపు పాలన అని విమర్శించారు. ఈ చట్టాల వలన కార్మికులు తమ హక్కులను కోల్పోవాల్సి వస్తుందన్నారు. హక్కుల సాధనకు పోరాటం చేసే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు. వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ఆందోలన ఉధృతం చేస్తామని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి చొరువ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.రామయ్య, సీహెచ్ వెంకటేశ్వర్లు, కే.శంకర్, పందిటి శ్రీను, అల్లచేట్టి శ్రీనివాసులు, పిచ్చిరెడ్డి, భాష, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొటోకాల్‌గా శంకుస్థాపన చేస్తే రాజకీయం చేస్తున్నారు

### - మున్సిపల్ వైస్ చైర్మన్ జైసన్ బాబు

### - మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో విలేకర్ల సమావేశం

**చీరాల టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**




ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కోసం మాజీ మంత్రి పాలేటి రామారావు పలు మార్లు మున్సిపల్ చైర్మన్‌కు అర్జీలు ఇచ్చిన మొదట కౌన్సిల్లో ఆ అంశాన్ని ఆమోదించిన మేరకు ఎన్టీఆర్ విగ్రహ శంకుస్థాపనకు ఆహ్వానించడంతో తాము, వైసీపీ కౌన్సిలర్లు ప్రోటోకాల్ ప్రకారంగా మాత్రమే హాజరయ్యామని మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల సైజన్ బాబు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్లో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్టీఆర్ విగ్రహ శంకుస్థాపనను మేము రాజకీయం చేయడం లేదని విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్లో తాము ఆమోదం తెలిపి ఎన్టీఆర్‌పై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నాం అన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో బునిగల అశోక్ బాబు ఆశయాలకు అనుగుణంగా తాను పని చేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకు, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామాఆఉవకు మధ్య రాజకీయంగా ఉన్న విషయాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని, మేము వైసీపీకి పార్టీకి చెందినవారమని మేము పార్టీ కార్యక్రమాలు చేస్తూ మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం సూచనలతో పని చేస్తున్నాం అన్నారు. ఎన్టీఆర్ అందరికి ఆత్మీయులని, దైవసమానంగా భావిస్తారని అలాంటి ఆయన విగ్రహ శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టడం అదృష్టంగా భావించానని అన్నారు. దానిని కొందరు తెలిసి తెలియక వైసీపీ కౌన్సిలర్లు విగ్రహ శంకుస్థాపన ఎలా చేస్తారంటూ అవాకులు చవాకులు పేలుతూ పసుపు నీళ్లతో శుద్ధి చేయడం వారి విజ్ఞానానికి వదిలేస్తున్నాం అన్నారు. ఇప్పటికైనా వారు అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీలు ఎవరికి శాశ్వతం కావని, ఎవరు ఏ పార్టీలోకి మారుతున్నారు ఎవరికి అర్థం కాదని, తెల్లారితే ఎవరు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి తెలియదన్నారు. గౌరవంగా అన్ని తెలుసుకునే ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టాము, దాన్ని మీరే కొట్టాలి ఇంకా ఎవరు కొట్టకూడదు అని ఎక్కడ లేదు. కాబట్టి పొరపాటును మాట్లాడిన మాటలను వివేకంగా వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు, బత్తుల అనిల్, కంప అరుణ, గోలి జగదీష్, బాలకృష్ణ, నాయకులు కోడూరి ప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలతో వాహనదారులు సురక్షితం

### - ఎస్సై చంద్రశేఖర్

**చీరాల టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



వాహనదారులు అందరూ భద్రతా ప్రమాణాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈపురుపాలెం హైస్కూల్ సెంటర్లో చీరాల బాపట్ల రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా టూ వీలర్ రైడర్స్ అందరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్స్ ప్రయాణికులు సీట్ బెల్టు ఖచ్చితంగా ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప వద్దని, వాహనాలను పరిమితికి మించి వేగంగా నడపవద్దన్నారు. వాహనదారులు అందరూ విధిగా ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలి అంటే భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆయన వాహనదారులకు అవగాహన కల్పించారు.

## పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఘంటా అనిల్

**చీరాల టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

పేదరికంతో ఆర్థికంగా కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్న వారిని మానవత్వంతో గుర్తించి సహాయపడాలని పద్మ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘంటా అశోక్ బాబు జ్ఞాపకార్థంగా ఏకేపీ కళాశాల సమీపంలో ని సాయి కాలనీలో సుమారు 35 మంది వృద్ధ మహిళలకు బియ్యం, కందిపప్పు నిత్యవసర సరుకులను ఆయన పంపిణీ చేశారు. ఘంఠ అశోక్ కుటుంబ సభ్యులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కాలనీ గ్రామ పెద్దలు, యువత, పలువురు పాల్గొన్నారు.



6-2Pg5.qxd:6-2Pg5.qxd 01/01/01 7:59 AM Page 1



# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ ఎంట్రీ!

## అప్రమత్తం అయిన భారత్ నిఘా సంస్థలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్న పాలస్థానీ మిలిటెంట్ సంస్థ హమాస్ ఇపుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రవేశిస్తోందన్న ప్రచారంపెరిగింది. దీనితో భారత నిఘావర్గాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కాశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పిఒకేలో ఆల్ అక్సా ఫ్లడ్స్ పేరిట ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో హమాస్‌కు చెందిన సీనియర్‌నేత ప్రసంగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటుచేసారు. ఉగ్ర సంస్థలు లష్కరే తాయిబా, జైషేమహ్మద్, సీనియర్ నాయకులు ఈ సభలో పాల్గొంటారని ప్రచారంచేసారు. హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దౌమి ప్రసంగిస్తారని కరపత్రాలు ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్నారు. ఆతడు కాశ్మీర్‌లోపోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడవచ్చుని ఇంటెలిజెన్స్ వర్గాలు చెపుతున్నాయి. జీహాదీసంస్థలు తమ వాదనకు బలం చేకూరేలా వాదనలు సృష్టించేందుకు దీన్ని వాడుకోవచ్చన్న అంచనాలున్నాయి. మసూద్ అజర్‌సోదరుడు తల్హాసైఫ్, అస్గర్‌ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు ఈ సభకు వస్తున్నట్లుప్రచారంచేస్తున్నారు. ఆ సమయంలో భారత హోంమంత్రి అమిత్‌షా జమ్ముకాశ్మీర్‌పై ఉన్నతస్థాయి సమావేశంనిర్వహించారు. అక్కడి భద్రతా పరిస్థితులు కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌నున బలోపేతంచేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం వంటిఅంశాలపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. కాశ్మీర్‌లో వాహన తనిఖీలనుకూడా తీవ్రతరం చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులో హమాస్‌నేతలతో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. ఖతార్ రాజధాని దోహా వేదికగా ఈ భేటీ జరిగింది. 2018లో సైఫుల్లాను అమెరికా ఉగ్రజాబితాలోచేర్చింది. లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్‌సయీద్‌కు ఆతడు అత్యంత సన్నిహితుడని కూడా అమెరికా ప్రకటించింది.



# గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటాం

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** ఇజ్రాయెల్ దాడులతో అతలాకుతలం అయిన గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో భేటీ అనంతరం ఆయన ఈ ప్రకటన జారీచేసారు. ఇజ్రాయెల్ గాజా యుద్ధం నేపథ్యంలో తాజా పరిస్థితిపై నెతన్యాహుతో ట్రంప్ చర్చలుజరిపారు. గాజాను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ధ్వంసమైన భవనాలను పునరుద్ధరిస్తాం. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధిచేస్తే అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు కల్పించవచ్చు. ఇళ్లు నిర్మించవచ్చని ట్రంప్ అన్నారు. ట్రంప్‌ప్రకటన చరిత్రను మారుస్తుందని నెతన్యాహూ అన్నారు. గాజాలో ఉద్రిక్తతల కారణంగా నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు అరబ్‌దేశాలు ఆశ్రయం కల్పించాలని ట్రంప్‌ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈప్రతిపాదనను ఆదేశాలు ఖండించాయి. అలాచేస్తే తమ ప్రాంత అస్థిత్వం, స్థిరత్వం దెబ్బతింటుందని ఈజిప్టు, జోర్డాన్, సౌదీ అరేబియా, యుఎఇ, ఖతార్, పాలస్తీనా అతారిటీ,అరబ్‌లీగ్‌లు సంయుక్తప్రకటన చేసాయి. ఈ క్రమంలోనే గాజాను స్వాధీనం చేసుకుని అభివృద్ధిచేస్తామని ట్రంప్‌ప్రకటించారు. అయితే ట్రంప్‌ప్రకటనపై హమాస్ తీవ్రంగా ఖండించింది.

ఆయన గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మిలిటెంట్ సంస్థకు చెందిన ఒక సీనియర్ అధికారి అన్నారు. ఈ ప్రాంతంలో గందరగోళం ఉద్రిక్తతలు సృష్టించడానికే ట్రంప్ ఈప్రకటనచేసారు. మా ప్రజలు ఎంతమాత్రం ఆమోదించరని వారి భూమినుంచి వారిని తరలించడమే కాకుండా ఈ దురాక్రమణను అడ్డుకోవాల్సి ఉందని హమాస్ నేత సమీ అబు జుహ్రీప్రకటించారు.



# బావిలో పడిన భర్తను ప్రాణాలకు తెగించి కాపాడిన భార్య..

## కేరళలో చోటు చేసుకున్న ఘటన!

**తిరువనంతపురం, ఫిబ్రవరి 5:** భర్త తన కళ్ల ముందే ప్రమాదానికి గురైతే ఆ భార్య కన్నీళ్లు పెట్టుకుంటూ కూర్చోలేదు. ప్రాణాలకు తెగించి ఆ భర్తను కాపాడుకుంది. బావిలో పడిపోయిన అతడిని గట్టిగా ఒడిసిపట్టి పునర్జన్మ ప్రసాదించింది. కేరళలోని పిరవమ్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థాని మీడియా వివరాల ప్రకారం.. పిరవమ్ ప్రాంతంలో రమేశన్, పద్మ అనే దంపతులు నివసిస్తున్నారు. బుధవారం ఉదయం తమ నివాసంలోని మిరియాల చెట్టుపైకి ఎక్కి రమేశ్ (64) మిరియాలు తీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు విరగడంతో పక్కనే ఉన్న 40 అడుగుల లోతులో ఉన్న బావిలో పడిపోయాడు. వెంటనే స్పందించిన అతడి భార్య పద్మ (56) సమయస్ఫూర్తితో వ్యవహరించి తాడు సహాయంతో బావిలోకి దిగింది.

అయితే అప్పటికే స్పృహకోల్పోయే స్థితిలో ఉన్న భర్తను ఒడిసిపట్టుకుని దాదాపు 20 నిమిషాల పాటు అలాగే నీటిలో ఉంది. ఆమె కేకలు విని వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. వల సహా యంతో వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. తన భర్త ప్రాణాలను కాపాడు కోవడం కోసం పద్మ చూపిన తెగువను అధికారులు, స్థానికులు ప్రశంసించారు.

# బ్యాంకులకు మొత్తంచెల్లించాం, స్టేట్‌మెంట్లు ఇవ్వాలి



## కర్ణాటక హైకోర్టులో మాల్యా పిటిషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** బ్యాంకులకు వేల కోట్ల రుణాలను చెల్లించకుండా దేశం వదిలిపారిపోయిన విజయ్‌మాల్యా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తానుతీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తననుంచి వసూలుచేసాయని అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. తనతోపాటు ప్రస్తుతం లిక్విడేషన్‌లో ఉన్న యుబిహెచ్‌ఎల్ ఇతర సంస్థలనుంచి వసూలు చేసిన మొత్తాల వివరాలను అందించాలని కోరారు. తాజాగా న్యాయస్థానం ఈ పిటిషన్‌పై విచారణచేసింది. ఈ సందర్భంగా మాల్యాతరపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ సుమారు రూ.6200 కోట్లరుణాన్ని తీసుకోగా ఇందుకు సంబంధించి 14 వేల కోట్లురికవరీచేసారని తెలిపారు. లోక్‌సభలో ఆర్థికమంత్రి స్వయంగా చెప్పారని మాల్యాకు చెందిన రూ.14,131 కోట్లవిలువైన ఆస్తులను బ్యాంకులు రికవరీచేసాయని ఆమె చెప్పారని ఆయన తీసుకున్న రుణంలో సుమారు రూ.10,200 కోట్లు చెల్లించినట్లు రికవరీ అధికారి కూడా తెలిపారు. పూర్తిరుణం చెల్లించినప్పటికీ ఇంకా రికవరీ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. మాల్యాకు సంబంధించిన రికవరీ చర్యలపై స్టే విధించాలని కోర్టును కోరుతున్నాను. దీనికి సంబంధించి అన్ని బ్యాంకుల అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని న్యాయవాది అభ్యర్థించారు. వాదనలు విన్న న్యాయస్థానం ఈ అంశంపై స్పందించాలంటూ ఎస్‌బిఐ, పంజాబ్‌నేషనల్‌బ్యాంకుసహా 10 బ్యాంకులకు ఆదేశాలు జారీచేసింది. ఈనెల 13వ తేదీలోగా స్పందన ఇవ్వాలని గడువు విధించింది. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాలపరంగామోసం చేసారనివిజయ్‌మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచి బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ఆయన హైకోర్టును ఆశ్రయించగా బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చింది.

# ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ కన్నుమూత!



ప్రణబ్ నుంచి పద్మవిభూషణ్ అందుకుంటున్న ఆగాఖాన్ (ఫైల్)

**లండన్, ఫిబ్రవరి 5:** అత్యంత సంపన్నుడు పద్మవిభూషణ్ గ్రహీత ప్రపంచ ఇస్మాయిలీ ముస్లిం అధ్యాత్మిక గురువు ఆగాఖాన్ 88వ ఏట కన్నుమూసారు. ఆగాఖాన్‌ఫౌండేషన్ అధికారికంగా ప్రకటించింది. ఆగాఖాన్ కుటుంబానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇస్మాయిలీ కమ్యూనిటీకి సంతాపం తెలియజేస్తున్నామని, వ్యక్తులంతా మతపరమైన భేదాలు లేకుండా ఆయన కోరుకున్నట్లుగా ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నట్లు ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ ప్రకటన విడుదలచేసింది. ఆయన మరణవార్త కింగ్‌ఛార్లెస్3కి మనస్తాపం కలిగించింది. ఆయనకు కింగ్ ఛార్లెస్-3, ఆయన తల్లి దివంగత క్వీన్ ఎలిజెబెత్-2కు మంచి సంబంధాలున్నాయి. ఆగాఖాన్ స్విట్జరాండ్‌లో జన్మించారు. 20 ఏళ్ల వయసు 1957లోనే ఇస్మాయిలీ ముస్లింల 49వ వంశపారంపర్య ఇమామ్‌గా నియమితులయ్యారు. వారసత్వంగా వస్తున్న గుర్రాల పెంపకంతోపాటు ఇతర వ్యాపారాల్లోను రాణించారు.

యునైటెడ్‌కింగ్‌డమ్,ఫ్రాన్స్, ఐర్లాండ్ వంటి దేశాల్లో ప్రముఖంగా నిర్వహించే రేసు గుర్రాల్లోను ఆయన పాల్గొంటుండేవారు. 1967లో ఆగాఖన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ స్థాపించారు. ప్రపంచంలోనే వందలాది ఆసుపత్రులు, విద్యా సాంస్కృతిక సంస్థలను అభివృద్ధిచేసింది. ఆయన సేవలకుగాను 2015లో కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్‌తో సత్కరించింది.

# అరె చుప్..తేరేబాప్ మేరే సాథీహై

## మాజీ ప్రధాని కుమారుడు, ఎంపిపై ఖర్గే అసహనం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే రాజ్యసభలోనోరుపారేసుకున్నారు. తన ప్రసంగానికి అడ్డుతగులుతున్న అధికారపక్ష సభ్యుడిని నోరుమూసుకుని కూర్చో అంటూ అసహనం వ్యక్తంచేసారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతుండగా భారత మాజీ ప్రధాని చంద్రశేఖర్ తనయుడు బిజెపి ఎంపి నీరజ్‌శేఖర్ అడ్డుతగలడంతో ఖర్గే ఆగ్రహం వ్యక్తంచేసారు. అమెరికా డాలర్‌తోరూపాయి మారకం విలువభారీగా పతనం అవుతోందని కేంద్ర ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని ఖర్గే ఆరోపిస్తుండగా బిజెపి ఎంపి నీరజ్‌శేఖర్ అడ్డుతగిలారు. దాంతో సహనం కోల్పోయిన ఖర్గే 'తేరా బాప్‌కాభీ మెయిన్ ఐసా సాథీథా తూక్యాబాత్‌కర్తాహై? తుజ్‌కో లేకర్ గుమా చుప్‌చుప్ చుప్ బైట్ అంటూ అసహనం ప్రదర్శించారు. నేను నీ అయ్యకు సహచరుడిని ఏం మాట్లాడుతున్నావ్ నీ సంగతి చెప్పా నోర్ముయ్, నోరుమూసుకుని కూర్చో అంటూ చిరాకు ప్రదర్శించారు. ఖర్గే వ్యాఖ్యలు సభలో తీవ్ర దుమారంరేపాయి. దాంతో ఛైర్మన్ జగదీప్‌థన్‌కడ్ కలుగచేసుకని అధికార ప్రతిపక్ష ఎంపిలను శాంతింపచేసారు. చంద్రశేఖర్ దేశంలోని గొప్ప నాయకుల్లో ఒకరు. ఆయనకున్న గౌరవం అమూల్యమైనదని ఆయన గురించి అగౌరవంగా మాట్లాడినందున ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోండి అని ఖర్గేను కోరారు. చంద్రశేఖర్ తాను కలిసి అరెస్టు అయ్యామని అందుకే ఆయన తన సమకాలికుడని చెప్పానని ఖర్గే బదులిచ్చారు. ఛైర్మన్ స్పందిస్తూ కానీ మీరు నీ అయ్య అనే పదం వాడారు. అలా మాట్లాడొచ్చా సాటి గౌరవ సభ్యుడితో మీరు నీ అయ్య అని వ్యాఖ్యానించారు. చంద్రశేఖర్‌గారిని మనం గౌరవించాలి. కాబట్టి మీ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోండి అని ఛైర్మన్ ధన్‌ఖడ్ మరోసారి ఖర్గేనుకోరారు. కానీ ఖర్గే అందుకు ఒప్పుకోలేదు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గురించి బిజెపి సభ్యులు అమర్యాదగా మాట్లాడిన సందర్భాలను గుర్తుచేసారు. మన్మోహన్‌సింగ్ స్నానం చేసేటపుడు కూడా రెయిన్‌కోట్ వేసుకుంటారని ఒకరు కించపరిచారు. ఒకరు ఆయన మాట్లాడనే మాట్లాడడని హేళనచేసారు. కొందరు ఆయనకు ప్రభుత్వం నడపడం చేతకాదనికించపరిచారు. ఇంత అవమానించినా ఆయన సహించారు. అందుకు కూడా ఆయన్ను మౌనిబాబా అంటూ అగౌరవ పరిచారు. ఇలా సాటివ్యక్తులను అగౌరవపరిచే తత్వం వాళ్లదే. మేం అవమానాలను సహించేవాళ్లమని చంద్రశేఖర్‌ను అవమానించే ఉద్దేశ్యంతోనేను ఆ మాట అనలేదని ఛైర్మన్ ధన్‌ఖడ్‌కు ఖర్గే జవాబిచ్చారు.

# సహజీవనం జంటలు కూడా నమోదు చేసుకోవాల్సిందే

## ఉత్తరాఖండ్ యుసిసితో జంటల నిరుత్సాహం



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 5:** ఉత్తరాఖండ్‌లోఉమ్మడి పౌరస్మృతి గతనెల 27నుంచి అమలులోకి వచ్చేసింది. ఈచట్టంతో అన్ని మతాల్లోని వ్యక్తులకు వివాహం, ఆస్తిహక్కులు తదితర అంశాల్లో ఒకే రకమైన నిబంధనలు అమలుచేస్తున్నారు. ఏ మంతంలోనూ బహుభార్యాత్వాన్నియుసిసి అనుమతించదు. వీటికితోడు యూసిసికింద సహజీవనంచేసే జంటలుసైతం రిజిస్టర్‌చేసుకోవాలి. ఎవరైనా పెళ్లిచేసుకోకుండా కలిసి ఉండే జంటలు దరఖాస్తుచేసుకుని తమ సహజీవనాన్ని నమోదు చేసుకోవాలి. అయితే సహజీవనాల నమోదుకు ఇప్పటివరకూ ఐదే ఐదు దరఖాస్తులురాగా కేవలం ఒక సహజీవనం మాత్రమే రిజిస్టరు అయింది.

ఈ సహజీవనం జంటల రిజిస్ట్రేషన్‌ను కొందరు వ్యతిరేకిస్తున్నారు. చట్టంపై ప్రజల్లో అవగాహన రావడానికి సమయం పడుతుందని సహజీవనాల నమోదుకు చాలామంది ఇష్టపడటం లేదన్న వాదనకూడా ఉంది. అయితే సహజీవనం నమోదుచేసుకోకపోతే యుసిసికింద జరిమానాతోపాటు ఆరునెలల జైలు శిక్షను ఎదుర్కొనాలి. సహజీవనాల నమోదును చాలా మంది వ్యతిరేకించినప్పటికీ ఉత్తరాఖండ్‌లోని పుష్కరసింగ్ ధామి ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. శ్రద్ధావాకర్ తరహా ఘటనలు పునరావృతం కావద్దంటే సహజీవనాల నమోదు తప్పనిసరి అన్న నిబంధనను అమలుకు తెచ్చింది.



# హైదరాబాద్-తిరుపతి విమానంలో సాంకేతిక లోపం

## విమానం రద్దు, ప్రయాణికుల ఆందోళన

**శంషాబాద్. ఫిబ్రవరి 5. ప్రభాతవార్త:** హైదరాబాద్ నుండి తిరుపతి వెళ్లాల్సిన విమాన సర్వీసు సాంకేతిక కారణల వల్ల రద్దు అయ్యింది. దీనితో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల 30 నిమిషాలకు బయల్దేరాల్సిన విమానంలో సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో విమాన సర్వీసును రద్దు చేశారు. చివరి నిమిషంలో ప్రయాణికులకు సమాచారం అందించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 4 గంటల పాటు ప్రయాణికులు ఎయిర్‌పోర్టులో పడిగాపులు పడ్డారు.

విమాన సర్వీసు టికెట్లతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడానికి ముందుగానే ప్లాన్ చేసుకుని టికెట్లు బుక్ చేసుకున్నట్లు వారు తెలిపారు. చివరి నిమిషంలో విమానం రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఎయిర్‌వేస్ తీరుపై తిరుమల వెళ్లే ప్రయాణికుల ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల వెంకన్న దర్శన భాగ్యాన్ని దూరం చేయడం పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

# అమెరికా అక్రమ వలసదారులను నేరస్తులుగా పంపడమా?

## కాంగ్రెస్ నేత పవర్ ఖేడా!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి:** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అమెరికా ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ భారతీయుల చేతికి సంకెళ్లు వేసి వారిని నేరస్తులుగా పంపడం అవమానకరమని పేర్కొంది. ఓ భారతీయుడిగా అలాంటి దృశ్యాలు చూడలేకపోతున్నానని కాంగ్రెస్ నేత పవర్‌ఖేరా ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో భారత దౌత్యవేత్త దేవయాని ఖోబ్రగాడేకు అమెరికాలో ఎదురైన అవమానాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

2013లో న్యూయార్క్‌లో దౌత్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఓ వీసా వ్యవహారంలో ఆమెను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి అవమానించిన విషయం తనకు జ్ఞాపకానికి వస్తోందని అన్నారు. ఆ విధంగా ప్రవర్తినందుకు అదే సమయంలో దేశంలో పర్యటించిన అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్నికలవడానికి అప్పటి యుపిఎ ప్రభుత్వ నేతలు నిరాకరించారని అన్నారు. యుఎస్ ఎంబసీకి ఇచ్చిన అనేక ప్రోత్సాహకాలను భారత్ ఉపసంహరంచుకుందని పేర్కొన్నారు. కాగా అమెరికా నుంచి అక్రమ భారతీయ వలసదారులను తీసుకువస్తున్న ఈ విమానం మొదటిది కాదని కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ అన్నారు. వాస్తవాలు బయటకు రాకుండా బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. జో బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో కూడా 1100 మంది భారత అక్రమ వలసదారులను అమెరికా నుంచి బహిష్కరించారని కానీ వారి వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. 2022 నాటికి యుఎస్‌లో 725,000 మంది భారతీయ అక్రమ వలసదారులు ఉన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయని చెప్పారు. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కడ అక్రమంగా ఉంటున్న విదేశీ వలసదారులను స్వదేశాలకు పంపుతున్నారు.

# యాచనచేస్తూ అత్త రెక్కీ రాత్రివేళల్లో అల్లుడు దొంగతనాలు!

**పాట్నా, ఫిబ్రవరి 5:** యాచకవృత్తిలో ఉన్న ఒక బిచ్చగత్తె ఇంటిపై పోలీసులు దాడిచేసి అక్కడ లభించిన వస్తువులను చూసి అవాక్కయ్యారు. ఖరీదైన సెల్‌ఫోన్లు, బైక్, విదేశీ నాణేలు ఇతర విలువైనవస్తువులు లభించాయి. అడుక్కునే నెపంతో ఆమహిళ రెక్కీనిర్వహించగా ఆమె అల్లుడు చోరీలకు ప్పాడుతున్నట్లుపోలీసులు గుర్తించారు. ఆ బిచ్చగత్తెను అరెస్ట్‌చేసారు. పరారీలో ఉన్న ఆమె అల్లుడికోసం వెతుకుతున్నారు.

బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. నీలందేవి అనే మహిళ పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి అడుక్కునేది. కొన్నిసార్లు దోమతెరలు అమ్మేది. ఆప్రాంతాల్లో పలు చోరీలు జరగడంపై పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీనితో దర్యాప్తుచేపట్టి సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలించారు. బిచ్చగత్తె నీలందేవిని అన ుమానించి ఆమె ఇంటిపై దాడిచేసారు. విలువైన బైక్, ఖరీదయిన 12 మొబైల్‌ఫోన్లు, నేపాల్ ఆఫ్ఘనిస్తాన్, కువైట్ వంటి పలుదేశాలకు చెందిన వెండి నాణేలు, బ్రిటిష్‌కాలంనాటి నాణేలు, బంగారు గొలుసు ఇతర విలువైన ఆభరణాలు ఆ మహిళ ఇంట్లో లభించాయి.

నీలందేవిని విచారించగా బిచ్చం ఎత్తుకునే నెపంతో రెక్కీ నిర్వహించి తాళాలు వేసి ఉన్న ఇతర ఇళ్లను ఆమె గుర్తించేదని తెలుసుకున్నారు. ఆమె అల్లుడు చుతుక్‌లాల్ తన అనుచరులతో కలిసి ఆయ ఇళ్లల్లో చోరీలకు పాల్పడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. బిచ్చగత్తె నీలందేవిని అరెస్టుచేసినట్లు చెప్పారు. పరారీలో ఉన్న ఆమె ఆల్లుడికోసం గాలిస్తున్నా మన్నారు. ఆతడి అరెస్ట్ తర్వాత మిగతా నిందితులు కూడా అదుపులోకి వస్తారని ఆయన అన్నారు.

06 - 02 Pg6exHMNWJQE.qxd:06 - 02 Pg6exHMNWJQE.qxd 01/01/01 9:26 AM Page 1



# అసంఘటిత కార్మికులను ఇశ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలి

## - కోటి 50 లక్షల మందిని చేర్చాలని లక్ష్యం, ఇప్పటికే 81 లక్షలు నమోదు


## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంసఘటిత రంగంలో పనిచేసే కార్మికులందరినీ ఇశ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఇశ్రమ్ పోర్టల్ కు సంబంధించి రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోటి 50 లక్షల మందిని ఇశ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని లక్ష్యం కాగా ఇప్పటికే 81 లక్షల 52 వేల మందిని రిజిష్టర్ చేశారని మిగతా వారిని కూడా వేగవంతంగా రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దేశంలో ఇశ్రమ్ పోర్టల్ ఇంటిగ్రేషన్ చేసిన రాష్ట్రాల్లో ఎపి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇశ్రమ్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ కు జిల్లాల వారీగా,శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించాలని,జిల్లా కలక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీల సమావేశాలు నిర్వహించి త్వరితగతిని రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక ఇ శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ కావడం వల్ల కలిగే ప్రయోజనాలపై అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కార్మిక తదితర శాఖల అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పని చేస్తున్నారని వీరికి పిఎఫ్,ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవని అంతేగాక వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధికగమించేందుకు అలాంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే ఇశ్రమ్ పోర్టల్ అని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. కేవలం ఇన్స్యూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు,పనిముట్లు,కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కింద అందుకోవచ్చని తెలిపారు.కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులేనని చెప్పారు.ఇశ్రమ్ పోర్టల్లో చేరిన కార్మికులు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల వరకు బీమా ప్రయోజనం పొందుతారని బీమా కోసం ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే 2లక్షల రూ.ల బీమా లభిస్తుందని లేదా పూర్తిగా అంగవైకల్యం చెందితే పాక్షిక వైకల్యానికి రూ.1 లక్ష బీమా లభిస్తుందని సిఎస్ విజయానంద్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇశ్రమ్ పోర్టల్ గురుంచి వివరిస్తూ అసంఘటిత రంగంలో పని చేసే అనగా వలస కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారు తదితరులంతా ఈపోర్టల్ రో రిజిష్టర్ కావచ్చని అన్నారు.

# దేవాదాయ మంత్రి ఆనంతో ఆలయాల అభివృద్ధిపై మంత్రుల చర్చలు



దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో ఆర్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బేటీ దృశ్యం

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** బనగానపల్లె నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి గురించి ఎండోమెంట్స్ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో ఆయనతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భేటీ కావడం జరిగింది.. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా పాల్గొన్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సొంత నియోజకవర్గం బనగానపల్లెలోని పలు దేవాలయాల అభివృద్ధి, ఆయా ఆలయ ప్రాంగణాల అభివృద్ధి, మరమ్మతులు, సౌకర్యాల పెంపు తదితర అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు మంత్రులు ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. బనగానపల్లెలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ కొట్నాల లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కు దిబినీ నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కోరడం జరిగింది.ప్రస్తుతం బనగానపల్లె నియోజకవర్గంలో పలు ప్రాచీన దేవాలయాలను మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు, ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రణాళికలు, వాటి పురోగతి గురించి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మంత్రి అడిగి తెలుసుకోవడం జరిగింది. దేవాదాయ శాఖ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టనున్న ఆయా అభివృద్ధి పనులను త్వరితగతిన అమలు చేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరడం జరిగింది.రాష్ట్రంలో ప్రసిద్ద దేవాలయాలన్నింటికి భక్తుల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకుని రావాలని మంత్రి మండిపల్లిను మంత్రి ఆనం కోరారు.

# సైబర్ మోసగాళ్ల వలలోపడి రూ.17లక్షలు పోగొట్టుకున్న మహిళ

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ధనలక్ష్మీనగర్లో నివాసం ఉంటున్న కె.సుజాత అనే గృహిణి అన్లైన్ మోసానికి బలై రూ.17లక్షల రుపాయాలు కోల్పోయినట్లు తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ సి.ఐ చిన్నగోవిందుడు తెలిపారు. ఫిర్యాదుదారు సుజాత సెల్ నెంబర్కు అజ్ఞాత నెంబర్ నుండి వచ్చిన వాట్సప్ సందేశానికి స్పందించిన అన్లైన్లో పార్ట్టైమ్ ఉద్యోగం చేసే అవకాశంగా భావించారు. ఆమెను టెలిగ్రామ్ గ్రూపులో చేర్చి, ఆమెకు కొన్ని లింక్లు పంపించి స్టార్ హోటల్స్ కు రేటింగ్ ఇచ్చే టాస్క్ల పేరుతో మోసగాళ్లు నమ్మబలికారు. ప్రథమదశలో కొంత డబ్బు పంపించి, లాభాలు చూపించి, మరింత మొత్తాన్ని డిపాజిట్ చేయాలని ప్రేరేపించారు. ఈప్రక్రియలో సుజాత అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి మొత్తం రూ.17లక్షలు మోసగాళ్లు బ్యాంక్ ఖాతాలో ట్రాన్స్ఫర్ చేసారు. ఆ తర్వాత ఏక కాలంలో మోసగాళ్ల అన్ని అకౌంట్స్ బంద్ కావడంతో మోసపోయామని గ్రహించి, ఆమె తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ను ఆశ్రయించి,

ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మొబైల్కు అనవసరంగా వచ్చిన వాట్సప్, టెలిగ్రామ్ సందేశాలను నమ్మరాదు. అపరిచిత లింక్స్ క్లిక్ చేయడం వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఇవ్వడం మానుకోండి. అన్లైన్ పనుల పేరిట ముందుగా డబ్బు పంపాలని కోరితే అవి మోసమే అని గుర్తించుకోండి.

# బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ !

## ఆందోళనకు దిగిన తల్లితండ్రులు - చర్యలకు రంగం సిద్ధంచేసిన పోలీసులు



విచారణ జరుపుతున్న ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది

**నారాయణవనం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యా బుద్దులను నేర్పించాల్సిన ఓ ప్రభుత్వ టీచర్, తన వక్రబుద్దిని ప్రదర్శించాడు. నలుగురు విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని అందించి వారి ఉన్నతకి తోడ్పాల్సిన అయ్యోరు విద్యార్థులను పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి ఉపాధ్యాయ వృత్తికే కలకం తెచ్చాడు. తిరుపతి జిల్లా సత్యవేదు నియోజకవర్గం నారాయణవనం మండలం మిట్టనైనారుకండ్రిగ యుపి పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా వున్నాయి. పిచ్చాటూరు మండలం కీళపూడి దళితవాడకు చెందిన కుప్పయ్య కుమారుడు టి. వెంకటరమణ (40) నైనారుకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాడు. మంగళవారం నుంచి మిట్టనైనారుకండ్రిగ యుపి పాఠశాలలో పనిచేసే టీచర్ ట్రనింగ్ కోసం రెండు రోజులు పాటు సెలవు పెట్టింది. ఆ స్థానంలో నైనారుకండ్రిగ పాఠశాల టీచర్గా పనిచేస్తున్న వెంకటరమణకు ఎంఇఒ ప్రభాకర్రాజు డిప్యూటేషన్ ఇచ్చారు. ఆ మేరకు మంగళవారం విధులకు వచ్చిన వెంకటరమణ మధ్యాహ్నం భోజనం తర్వాత నలుగురు బాలికలను ఓ గదిలోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడని, ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడని సమాచారం. దీంతో ఆ నలుగురు బాలికలు స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత మంగళవారం రాత్రి జరిగిన విషయాన్ని తల్లితండ్రులకు తెలిపారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థునుల తల్లితండ్రులు బుధవారం ఉదయం పాఠశాల ఎదుట ధర్నాకు దిగారు. వెంటనే సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ కె.రాజశేఖర్ తన సిబ్బందితో వెళ్లి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కారణమైన టీచర్ని చాకచక్యంగా పోలీసులు వ్యవహరించి అదుపులోకి తీసుకున్నారు. ఫోక్సో క్రింద కేసు నమోదు చేయడానికి పోలీసులు సన్నధమవుతున్నారు. నలుగురు విద్యార్థునుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ వెంకటరమణ భాగోతాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం అందించడం జరిగిందని పుత్తూరు డిప్యూటీ డిఇఒ ప్రభాకర్రాజు ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. ఉన్నత అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే చర్యలు తప్పక వుంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జరగకుండా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో ఉద్యోగులపై కొరడా!

## - ఆలయ ప్రక్షాళన చేస్తున్న ఇఒ కె రామచంద్రమోహన్

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో పలువురు ఉద్యోగులపై వేటు పడింది. గత కొంతకాలంగా అనధికార దర్శనాలు చేయిస్తున్నట్లు వచ్చిన ఆలయాధికారుల ఫిర్యాదుల మేరకు పట్టుబడ్డ వ్యక్తితో పాటు అయిదుగురు సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ మేరకు ఇద్దరు శాశ్వత ఉద్యోగులయిన స్కానింగ్పాయింట్ వద్ద పనిచేసే అటెండర్ పుల్లారావు, మైక్ ఆపరేటర్ నాగేశ్వరరావు లను ఆలయ ఇఒ కె రామచంద్రమోహన్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. సెక్యూరిటీ గార్డు కోటేశ్వరరావు, డ్రైవర్ నాగరాజు, హోంగార్డు భాస్కరరావు లను శాశ్వతంగా విధులునుండి తొలగించారు.



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి దుర్గమ్మ జ్ఞాపిక అందిస్తున్న ఇఒ

- **దుర్గమ్మ ఆలయ ప్రక్షాళనకు ఇఓ చర్యలు:** దుర్గమ్మ ఆలయ ప్రక్షాళనకు ఇఒ కె రామచంద్రమోహన్ నడుం బిగించారు. గత కొంతకాలంగా ఆలయ శానిటేషన్పై శ్రద్ధ పెట్టిన ఇఒ తదుపరి భక్తులకు మంచినీటి సదుపాయం పెంచుతూ ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు, ప్రసాద కౌంటర్ల వద్ద మినరల్ వాటర్ ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా ఆలయంలో జరుగుతున్న అనధికార దర్శనాలపై తనదైనశైలిలో చర్యలు తీసుకున్నారు.
- **దుర్గమ్మవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి:** దుర్గమ్మవారిని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావేటి విజయానంద దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను ఇఒ కె రామచంద్రమోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.
- **మాఘమాసంలో లోకకళ్యాణార్థం సూర్యోపాసన సేవ:** దుర్గమ్మ ఆలయంలో లోకకళ్యాణార్థం మాఘమాసం సందర్భంగా వేదోక్తంగా నిర్వహించే సూర్యోపాసన సేవలో పాల్గొనాలని ఇఒ తెలిపారు. ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ద ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్ధశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారన్నారు.

# వర్షాకాలంలోగా ఎన్బిడి రోడ్ల పనులు పూర్తి చేయాలి

## - ఆర్ అండ్ బి మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** న్యూ డెవలప్మెంట్ బా ్యంక్(ఎన్డీబీ) రుణంతో చేపట్టిన రహదారుల విస్తరణ పనులను వర్షాకాలం మొదలయ్యే లోపు పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ మంత్రి బీసి జనార్ధనరెడ్డి ఆదేశించారు. ఆయన ఈఎన్సీ నయిముల్లాతో కలిసి సచివాలయంలో ఎన్డిపి కాంట్రాక్టర్లుతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తేదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, త్వరగా పనులు చేస్తే వెంటనే వెంటనే బిల్లులు చెల్లించేలా చూస్తామన్నారు. ఈ రోడ్ల పనుల కాలపరిమితి వచ్చే ఏడాది వరకు పొడిగించాలని,కోవిడ్ కాలంలో ఇచ్చిన మినమాయంపు ఈ మార్చితో ముగుస్తున్నందున దాన్ని పొడిగించాలని గుత్తేదారులు కోరారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ నిచ్చారు. ఎన్డీబీ ప్రాజెక్ట్ రూ.6,500 కోట్లతో మంజూరు కాడగా,దీనిని రెండు దశలుగా విభజించారు. ప్రస్తుతం మొదటి దశ అమలు చేస్తున్నారు. రెండో దశ ఇంకా కొనాగించకూడదని, మొదటి దశలో కూడ ఇప్పటికీ విస్తరణ మెదులకాని రోడ్ల పనులు పూర్తిగా ఆపేయాలని ప్రభుత్వం భావిస్తోంది.దీనిపై ప్రభుత్వం నుండి తగిన స్పష్టత వచ్చాక ఆర్ అండ్ బీ అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

# రాష్ట్రంలో ఉన్నత విద్య అభివృద్ధికి సాయం అందించాలి

## - కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి



ధర్మేంద్ర ప్రదాన్తో మంత్రి నారా లోకేష్

విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:విదా ్యశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించబోయే అఖిల భారత విద్యా మంత్రుల సమ్మేళనంను ఏపీలో ఏర్పాటు చేసే అవకాశం కల్పించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. విద్యారంగంలో కీలక సంస్కరణలపై చర్చించడానికి ఈ కాంక్లేవ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం, కేటాయించిన వనరులను తక్కువగా ఉపయోగించడం వల్ల ఏపీలో విద్యావ్యవస్థ కుంటుపడిందన్నారు. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా కీలక రంగాల్లో పెద్దఎత్తున బకాయిలు ఉన్నాయని తెలిపారు. కేజీబీవీలు, నైపుణ్య విద్య, ఐసీటీ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఏపీకి నిధుల కేటాయింపులు పెంచాలని కోరారు. ఏపీలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకు అధిక బడ్జెట్ కేటాయింపు అవసరం అవుతాయని, 202526 బడ్జెట్ లో ఏపీకి అత్యధికంగా నిధులు కేటాయించాలని కోరామన్నారు. రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద ఏర్పాటైన పాఠశాలలు అద్భుతమైన పురోగతిని కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ కారణంగా తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి డిమాండ్ పెరుగుతోందన్నారు. పీఎం శ్రీ ఫేజ్ 1, 2 లలో కలిపి ఏపీలో ప్రతిపాదించిన 2,369 పాఠశాలలకు గాను 855కు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. గతంలో సిఫార్సు చేసిన మిగిలిన 1,514 పాఠశాలలను ఫేజ్ - 3 పీఎం శ్రీలో మంజూరు చేయండి. ఏపీలో ఉన్నత విద్య అభివృద్ధికి పూర్వోదయ పథకం కింద పెద్ద ఎత్తున సాయం అందించండి. యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,229 కోట్లు, రాష్ట్రంలో 37 ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి రూ. 555 కోట్లు, ఇప్పటికే పనిచేస్తున్న డిగ్రీ కళాశాలల్లో క్లాస్ రూమ్స్, ల్యాబరేటరీలు ఏర్పాటు చేయాలి.

# రాష్ట్రంలో భవన నిర్మాణాలకు 24 గంటల్లో అనుమతులు

విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి: భవన నిర్మాణాలకు అనుమతుల్లో జాప్యాన్ని నిరోధిస్తూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పథకం అమలుకు సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంగళవారం మార్గదర్శకాలు జారీ చేసింది. 18 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో గ్రౌండుతో పాటు మరో నాలుగు అంతస్తుల భవన నిర్మాణాలకు వాటి యజమానుల స్వీయ ధ్రువీకరణతో కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల నుంచి ఆన్లైన్లో అనుమతులు పొందవచ్చు ప్రభుత్వ తాజా ఉత్తర్వులతో భవన నిర్మాణ అనుమతుల కోసం అనుమతులున్న లే అవుట్స్ లో నిర్మించే భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించాలని నిర్ణయించారు. 2008, 2020 ఎల్ఆర్ఎస లో అనుమతులు పొందిన లే అవుట్లలో నిర్మించే భవనాలకు వెసులుబాటు కల్పించారు. ప్లింత్ లెవల్ ఇం స్పెక్షన్ నివేదికను లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంకు సమర్పించాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. కోస్టల్ రెగ్యులేటరీ జోన్ లో నిర్మించే భవనాలకు ఈ స్వయం ధ్రువీకరణ వెసులుబాటు లేదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్లో నిర్మించే భవనాలకు ఈ వెసులుబాటు లేదని వెల్లడించారు. ఆన్ లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నా సంబంధిత భవనాల యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు.ఇకపై కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదు. ఇక అధికారులు అకారణంగా కొర్రీలు పెట్టి ఇబ్బంది పెడతారన్న భయం అంతకంటే లేదు. దరఖాస్తు పోర్టల్లో అప్లోడ్ చేసిన గంటల వ్యవధిలోనే అనుమతులు పొంది పనులు ప్రారంభించుకోవచ్చు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కూడా పొందవచ్చు. నిర్మాణాల అనుమతులు సులభతరం చేస్తూ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్వీయ ధ్రువీకరణ పథకం ప్రత్యేకతగా ఉంది. ఈ పత్రాల కోసం లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తులు, అనుబంధ పత్రాలతోపాటు వాటిని ధ్రువీకరిస్తున్నట్లుగా అంగీకార పత్రాన్ని ఆన్లైన్ భవన నిర్మాణ అనుమతి వ్యవస్థ పోర్టల్లో అప్లోడ్ చేయాలి. అర్జీతోపాటు అనుబంధ పత్రాలను పోర్టల్ ద్వారా పరిశీలించి అనుమతులిచ్చేలా ప్రత్యేక సాఫ్ట్వేర్ను రూపొందించారు. 24 గంటల్లోగా అనుమతులు వచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఆ వెంటనే యజమానులు భవన నిర్మాణ పనులు ప్రారంభించవచ్చు. నిర్మాణం పూర్తయ్యాక మళ్లీ ఆన్లైన్ పోర్టల్లోనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. భవన నిర్మాణాలకు ఆన్లైన్లో అనుమతులు తీసుకున్నాక పనుల నిర్వహణపై పట్టణ ప్రణాళిక అధికారులు ఇప్పటివరకు చేపట్టిన పోస్ట్ వెరిఫికేషన్ పద్ధతిని ప్రభుత్వం తొలగించింది. అధికారులు కొందరు భవన నిర్మాణ యజమానులను డబ్బు కోసం ఇబ్బంది పెడుతున్నారనే ఫిర్యాదులతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆమోదిత లేఅవుట్లలోని ప్లాట్లలోనే నిర్మాణాలకు అనుమతులు తీసుకోవాలి. వాటిపై యాజమాన్య హక్కులు కలిగి ఉండాలి. కొత్తగా ప్రవేశపెట్టిన స్వీయ ధ్రువీకరణ పథకంతో ఏటా 30,000ల భవన నిర్మాణాలకు ఇక సులువుగా అనుమతులు లభించనున్నాయి.

# ప్రదేశ్కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ శైలజానాథ్ వైఎస్సార్సీలోకి..

**అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ వైసీపీ గూటిలోకి చేరేందుకు రంగం సిద్దమైందని సమాచారం. ఈ నెల 7వ తేదిన విజయవాడలోని వైసీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్రెడ్డి సమక్షంలో వైసిపిలోకి డాక్టర్ శైలజానాథ్ చేరే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డా.శైలజానాథ్ వైసిపిలో చేరితో శింగనమల వైసిపి రాజకీయం రసవత్తరం కానుంది. వైసిపిలో కీలకంగా పని చేసిన రాష్ట్ర విద్యాశాఖ మాజీ సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, సతీమణి జొన్నలగడ్డ పద్మావతి గత ప్రభుత్వంలో వైసీపీ తరపున ఎమ్మెల్యేగా కొనసాగింది. గత ప్రభుత్వంలో ఆలూరు సాంబశివారెడ్డికూడా రాష్ట్రస్థాయిలో వైఎస్.జగన్కు సన్నిహితంగా మెలిగారు. అయితే 2024 శాసనసభ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికే టికెట్ ఇవ్వాలని వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్రెడ్డి నిర్ణయించడంతో ఆలూరు సాంబశివారెడ్డి, తనకు సన్నిహితుడుకి టికెట్ ఇప్పించినప్పటికీ టిడిపి గాలిలో ఓటమి పాలు కావడం, బండారు శ్రావణి టిడిపి తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లోనే డాక్టర్ శైలజానాథ్ వైసిపిలోకి వచ్చి శింగనమల నుంచి వైసిపి తరపున బరిలో దిగాలని ఆశించారు. అయితే ఆయన ప్రయత్నాలు నెరవేరలేదు. డా.సాకే శైలజానాథ్ 1964 మార్చి 28వ తేదిన ధర్మవరంలో జన్మించారు. డా.శైలజానాథ్ ఎంబిబిఎస్ కూడా పూర్తి చేశారు. అనంతపురంజిల్లా శింగనమల నియోజకవర్గం నుంచి ఐదు సార్లు కాంగ్రెస్ తరపున పోటీ చేసి రెండు సార్లు గెలుపొందారు.

# శ్రీశైల దేవస్థానంలో పదోన్నతుల ఉత్తర్వులు నిలిపివేసిన హైకోర్టు

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీశైల దేవస్థానంలో పదోన్నతులకు సంబంధించి దేవాదాయ.ధర్మాశాఖ కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులు ఏపీ హైకోర్టు నిలిపివేసింది.ఈ ఏడాది జనవరి 16న ఇచ్చిన పదోన్నతుల్లో అనర్హులకు లబ్దిపొందారని పలువురు అర్చకులు అభియోగాలు వ్యవక్తం చేసారు.ఈ నేపధ్యంలో పదోన్నతులను సవాల్ చేస్తూ పలువురు అర్చకులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారించిన హైకోర్టు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మ శాఖ కమిషనర్ ఇచ్చిన పదన్నోతుల ఉత్తర్వులను నిలిపివేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖను ఆదేశించింది.

# విజన్ 2047 కోసం మరింత ప్రక్షాళన

## - నిర్ణయాల అమలు దిశగా కార్యాచరణ - 11న సిఎం చంద్రబాబుతో టిటిడి అధికారులు సమావేశం

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలకమండలి తీసుకునే మంచి నిర్ణయాలే అమలుచేయాలని, బోర్డునే సుప్రీమ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించిన విషయం విదితమే. గత ఐదేళ్ళ టిటిడిలో పలు రకాల వివాదాలు, నిర్ణయాలు భక్తులకు ఇబ్బందికలిగించడమోగాక నిధులు పక్కదారిపట్టాయనేది తెలిసిందే. అనేక వివాదాలు, ఆరోపణల నడుమ గత నాలుగునెలల టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్నాయుడు పాలనలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం, భక్తులకు సౌకర్యవంతమైన సేవలందించడం, త్వరితగతిన శ్రీవారి దర్శనం, అన్నప్రసాదాల నాణ్యత, తిరుమల విజన్ 2047 వంటి అంశాలు ఇప్పుడు టిటిడి కార్యాచరణ ప్రణాళికలో చేరాయి. ఇవన్నీ అమలుచేసే దిశగా ప్రస్తుత టిటిడి పాలకమండలి,, టిటిడి అధికారులు సమన్వయంతో పనిచేసేలా చూడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా సమావేశమవుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్ళలో జరిగిపోయిన నష్టాన్ని, తప్పిదాలపై ప్రక్షాళన చేసేదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఇప్పటికే పాలకమండలి, టిటిడి అధికారుల మధ్య సమన్వయం కుదిర్చిన సిఎం ఈనెల 11వతేదీ మరింత కొన్ని కీలక అంశాలపై వీరితో చర్చించి నిర్దేశం చేయనున్నారు. టిటిడి పాలనలో ప్రక్షాళన చేయ ల్సిన దిశగా ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో ఇకనుండి వాట్సాప్ ద్వారా సమాచారంఅందించాలని కూడా నిర్ణయించారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంక టేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దేశవిదేశాల నుండి రోజువారీగా లక్షమందివరకు వస్తున్న భక్తులకు తిరుమలలో దర్శనం సమయం, గదుల లభ్యత తదితర వివరాలు మరింత త్వరగా,నాణ్యమైన సేవలందించేందుకు టిటిడి సాంకేతికతకను వినియోగించుకునే అంశంపై చర్చించనున్నారు. ఇందుకు వాట్సాప్ యాజ మాన్యంతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పం దంపై కూడా కీలకంగా చర్చించనున్నారు. పాలనాపరమైన సంస్కరణలు చేపట్టి కొండపై అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగినా రద్దీ నియంత్రణ మరింత మెరుగ్గా ఉండేలా చూడనున్నారు. భక్తులు, పేదప్రజల సౌకర్యార్థం విద్య వైద్య రంగాల్లోకూడా విశేషసేవలందిస్తున్న టిటిడికి పలు రకాలుగా విరాళాలిచ్చే దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్చేయించాలని బోర్డులో నిర్ణయించారు. అర్హులైన దాతలకు అందించే సేవలు, మధ్యవర్తులు,దళారులను పూర్తిగా అరికట్టేలా చూడనున్నారు. పారదర్శకంగా సేవలందించేలా ,మానవజోక్యాన్ని తగ్గించి ఏఐతో భక్తులకు త్వరితగతిన తిరుమలేశుని దర్శనం, వసతి సౌకర్యం కల్పించాలని యోచిస్తున్నారు. ప్రస్తుతం సిఫార్సులేఖలపై జారీచేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాలు కూడా ఆన్లైన్ద్వారా అందించేందుకు ఆ విఐపిలకరు ఒక కోడ్నంబర్ ఇవ్వాలని దానిద్వారా వెసలుబాటును బట్టి బ్రేక్ దర్శనాలు బుక్చేసుకునే సౌలభ్యం కల్పించేలా సిఎంతో చర్చించనున్నారు. తిరుమల విజన్ 2047 అమలుపై కీలకంగా చర్చించే అవకాశం ఉంది. టిటిడి ఉద్యోగులకు నేమ్బ్యాడ్జ్లు అమలుచేయడం, తిరుమల పవిత్రత, ఆధ్యాత్మికత మరింత ఉట్టిపడేలా కొన్ని సూచనలు రానున్నాయి.

# మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు పొడిగింపు: ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్

**విజయవాడ, ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం దుకాణాల కోసం దరఖాస్తులగడువును పొడిగించినట్లు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు.ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ మచిలీపట్నం, వుయ్యూరు ఎక్సైజ్ స్టేషన్లను సందర్శించి అప్లికేషన్ ప్రక్రియను పరిశీలించారు.జ ఎక్సైజ్ నేరాలు తదితర అంశాలపై సమీక్షించారు. పర్యటన సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఐడి లిక్కర్ను ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని, అక్రమ మద్యం వ్యాపారులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిశాంత్ కుమార్ తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ అక్రమ మద్యం వ్యాపారాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చట్టాన్ని కచ్చితంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అధికారులు ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో సక్రమ చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. నవోదయం 2.0 ని కఠినంగా అమలు చేయాలని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనులు నిర్వహించాలన్నారు. అప్లికేషన్ దాఖలుకు మరింత సమయం కల్పించేందుకు గడువును ఫిబ్రవరి 8 సాయంత్రం 5 గంటల వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. వుయ్యూరు ఎక్సైజ్ స్టేషన్ లో అప్లికెంట్లతో నిశాంత్ కుమార్ మాట్లాడి, ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా అని విచారించారు. అప్లికెంట్లు సులభమైన అప్లికేషన్ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎక్సైజ్ శాఖ కార్యశైలిని అభినందించారు.మరోవైపు, "బైండ్ ఓవర్" విధించిన వ్యక్తుల విషయంలో కఠిన ఆదేశాలు జారీ చేశారు.

# కృష్ణా జిల్లా పరిషత్‌కు ఐసిఎఐ అత్యున్నత పురస్కారం

**విజయవాడ,ఫిబ్రవరి5.ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా పరిషత్‌కు కార్యకలాపాల నిర్వహణలో అత్యుత్తమ అకౌంట్స్ నిర్వహించినందుకు 202324 సంవత్సరానికి గానూ అత్యున్నత పురస్కారం లభించింది. ప్రతిష్టాత్మకమైన చార్టెడ్ అకౌంట్స్ సంస్థ ఐసిఎఐ వారు ఈ పురస్కారం ప్రకటించారు. ఫిబ్రవరి 1న ఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ విభాగాలకు పురస్కారాలు అందించారు. దీనిలో భాగంగా కృష్ణా జిల్లా పరిషత్‌కు ప్రకటించిన పురస్కారాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, ఐసిఎఐ ప్రెసిడెంట్ రంజిత్ కుమార్ చేతుల మీదుగా కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అందుకున్నారు. ఈ పురస్కారం రావడానికి కృషి చేసిన అధికారులు, ఉద్యోగులకు చైర్‌పర్సన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



కేంద్ర మంత్రి నుండి అవార్డు అందుకున్న చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

# నౌకా నిర్మాణ రంగంలో యువతకు ప్రావీణ్యం.. జపాన్ సంస్థతో సిఎం చంద్రబాబు చర్చలు

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** నౌకా నిర్మాణం,గ్రీన్ టెక్నాలజీలో యువత ప్రావీణ్యం సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలపై జపాన్ లోని అతి పెద్ద నౌకా నిర్మాణ సంస్థ ఇమబారి షిప్ బిల్డింగ్ గ్రూప్ ప్రెసిడెంట్ యుకిటో హిగాకీతో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో చర్చించినట్లు సిఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. ప్రముఖ వాణిజ్య,పెట్టుబడి సంస్థ సోజిట్జ్‌కి చెందిన నిషిమురాతోనూ మాట్లాడినట్లు ఆయన పేర్కొన్నారు. యువతకు వైఫల్యాలు అందించడం ద్వారా దేశీయ,అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం కలిగిన నిపుణుల అవసరాలు తీర్చడానికి వీలుంటుందని సిఎం అన్నారు. రాష్ట్రంలో నౌకా నిర్మాణం,గ్రీన్ రీసైక్లింగ్,నౌకల నిర్వహణ యార్డులకున్న అవకాశాల పైనా చర్చించినట్లు వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి ఉద్యోగ అవకాశాలు మెరుగు పర్చేందుకు ఈ చర్చలు ఫలప్రదం అవుతాయని ఆశిస్తున్నానని చంద్రబాబు అన్నారు

# తిరుపతిలో ఎస్‌బిఐ శాఖలో చోరీకి యత్నం

**తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ఖాతాదారుడి వేషంలో కొంతమంది ఏటిఎంలో నగదు డ్రాచేసే వారిని నమ్మించి డబ్బులాక్కెళ్ళే ఘరానా మోసగాడ్ని ఎస్‌బిఐ ప్రధానశాఖ సిబ్బంది పట్టుకున్నారు. పీలేరుకు చెందిన మోహన్ ఖాతాదారుడి వేషంలో బ్యాంకుల వద్ద తచ్చాడుతుంటాడు. అతని వద్ద ఆరేడు బ్యాంకు ఏటిఎం కార్డులు ఉన్నాయి. ఈ కార్డులతో నగదు డ్రాచేసే వాడిలా నటిస్తూ ఏటిఎంల వద్దకు వచ్చిన ఖాతాదారులతో మాటలు కలుపుతాడు. అమాయకులు, వృద్ధులైన వారిని మస్కాకొట్టి నమ్మించి నగదు డ్రాచేయిస్తానని వారి కార్డుపై నగదు తీసుకుని ఉడాయిస్తాడు. బుధవారం ఉదయం తిరుపతిలోని ఎస్‌బిఐ ప్రధానశాఖ ప్రాంగణంలోని గోడపైనుండి క్రిందకు దిగుతుండగా బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది గమనించి పట్టుకున్నారు. అనంతరం అతనిని తిరుపతి ఈస్టు పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెల్లడించడం, ఏటిఎం కార్డుల ద్వారా నగదు డ్రాచేసేవాడిలా మోసం చేస్తాడని పోలీసులు తెలిపారు.



# ఒఎన్‌యుని సందర్శించిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** ఏఎన్‌యులో మరో నైపుణ్య శిక్షణ కేంద్రానికి వేదిక కానుంది. విద్యార్థులకు,యువతకు మెరుగైన నైపుణ్యాలు నేర్పించి వారిని ఉపాధి మార్గాలవైపు పయనించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు లేబర్,బాయిలర్స్ అండ్ ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీసెస్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏ.వాణిప్రసాద్,ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి అండ సీఈవో గణేష్‌కుమార్ బృందం బుధవారం విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. వర్సిటీ విసి ఆచార్యగంగాధరరావు,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తో కలసి దూరవిద్య కేంద్రాన్ని పరిశీలించారు. దూరవిద్య కేంద్రం పై రెండు అంతస్తులను వాణి ప్రసాద్,గణేష్‌కుమార్‌లు పరిశీలించి స్కిల్ ఓరియంటేషన్,స్కిల్‌ఏకోసిస్టమ్ అభివృద్ధి,అందుకు అవసరమైన వసతులు గుర్తించారు. ఏఎన్‌యు,ఏపి ఎస్ఎస్‌డిసిలు సంయుక్తంగా చేపట్టాల్సిన పలు స్కిల్ ఇనిషియేటివ్స్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ వర్సిటీలో స్కిల్ ఏకో సిస్టం ఏర్పాటు అయినట్లయితే అందుకు తగిన పూర్తి సహాయ సహకారాలు విశ్వవిద్యాలయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఏపి ఎస్ఎస్ డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్,దూరవిద్య కేంద్ర డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాస్తారోకో చేస్తున్న నేతల అరెస్టు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహిస్తున్న అనేక మంది మాలలను బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట పోలీసులు అరెస్టు చేశారు. మాల సంఘాల జెఏసి ఆధ్వర్యంలో అనేక మంది కార్యకర్తలు తొలుత అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రోడ్డు మీదకు వచ్చి రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. అంతకు ముందు మాల సంఘాల జెఏసి ఛైర్మన్ జి.చెన్నయ్య, కో-ఛైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రాం చందర్, గోపతి రమేష్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న మాలలను నటేట ముంచిందని ఆరోపించారు. 2011 జనాభా లెక్కల్లో ఉప కులాల గణన జరగలేదని తప్పుడు లెక్కలతో వర్గీకరణను చేశారని, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం చేయకుండా మంత్రి వర్గ ఉప సంఘంతో వర్గీకరణ చేశారని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా మాలలకు ద్రోహం చేశారని వారు ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు కరణం కిషన్, మన్నె శ్రీధర్‌రావు, అంగరి ప్రదీప్, మంచాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


బుధవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరుతు

# రిజర్వేషన్లు పెంచకుండా పార్టీ టికెట్లు ఇస్తారా?: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ 42 శాతంకు పెంచకుండా పార్టీపరంగా టికెట్లు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం బీసీలను దగా చేయడమేనని ఆర్.కృష్ణయ్య విమర్శించారు. ఈమేరకు బుధవారంఢిల్లీలోని తెలంగాణ భవన్‌వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో 42 శాతంకు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ తీరా ఇప్పుడు తప్పించుకోవడానికి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ పెట్టిన సిఎం రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ఏమి అవరోధాలు ఉన్నాయో చెప్పాలని ప్రశ్నించారు. మీరు ఎన్ని కుట్రలు చేసిన 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలను ఒప్పుకునేది లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మొదటినుంచి బిసివ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాడని మంత్రివర్గంలో కూడా బీసీలకు అన్యాయం చేసి కేవలం ఇద్దరికే అవకాశం కల్పించారన్నారు. అలాగే బీసీ కార్పొరేషన్ ద్వారా 14 నెలల కాలంలో ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వలేదని, ఛైర్మన్ లను నియమించలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక చర్యలు మార్చుకోవాలని లేకుంటే బిసిల తిరుగుబాటు తట్టుకోలేరని కృష్ణయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణా రాహిత్యంపై కఠిచర్యలు

## ఎంతటి వారైనా పార్టీ నియమావళికి కట్టుబడి పనిచేయాల్సిందే

## కులగణన ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల స్వప్నం సాకారం: టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్



బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** క్రమశిక్షణా రాహిత్యంను కాంగ్రెస్‌పార్టీ ఎంతమాత్రం సహించదని కఠినచర్యలు ఉంటాయని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ హెచ్చరించారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఎంతటివారైనా పార్టీ నియమావళికి కట్టుబడి పనిచేయాల్సి ఉంటుందని పార్టీ నియమావళి పాటించకపోతే మూల్యం చెల్లిస్తారని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో కులగణన ఎస్సీవర్గీకరణతో బిసి ఎస్సీల దశాబ్దాల స్వప్నం సాకారమైందని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బిసి కులగణన జరిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మహేష్‌గౌడ్ స్పోత్కర్షలు చెప్పుకొన్నారు. బీహార్ రాష్ట్రం కులగణ చేపట్టినా కార్యరూపం దాల్చలేదని వివరించారు. ఏ లెక్కల ఆధారంగా కుల గణన తప్పని అంటున్నారో ప్రతిపక్షాలు చెప్పాలి. మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి. రాజకీయ నాయకుల ఉచ్చులో బీసీ సంఘాలు, బీసీ నాయకులు పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. బీసీలను అనగదొక్కిన పార్టీలు, నాయకుల మాటలు నమ్మి మోసపోకండి. బీసీ లెక్కలు తగ్గాయని మాట్లాడుతున్న వారికి ప్రామాణికం ఏంటి?. దేన్ని ఆధారం చేసుకుని వారు మాట్లాడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడు మాటలతో బీసీ ప్రజలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి. గత పదేళ్లలో బీసీలకు ఏం న్యాయం చేశారో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలి అని మహేష్ నిలదీశారు.

**స్థానిక సంస్థల్లో బీసీల జనాభా తగ్గించింది బీఆర్ఎస్ కాదా?**

ఎన్నో సంవత్సరాలుగా బీసీ కులగణన కోసం ఆ వర్గం నేతలు, ప్రజలు ఎదురుచూశారు. అది కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. బీసీల ఆకాంక్ష నెరవేర్చామని ప్రతిపక్షాలకు కడుపుమంట. అడ్డగోలుగా కుటుంబంలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చే పార్టీ మాది కాదు. సమగ్ర కుటుంబ సర్వే మంచిదే అయితే దాన్ని ఎందుకు టేబుల్ చేయలేదో సమాధానం చెప్పాలి. ఇన్ని రోజులూ ఎడారిలో ఉన్నాం. బిందెడు నీళ్ల దొరికితే వాటిని కాపాడుకోవాలి. గురువారం మా కుటుంబ (కాంగ్రెస్‌పార్టీ) మీటింగ్ జరుగుతుంది. కుల గణనపై ఎవరికైనా అనుమానాలు ఉంటే అన్ని విషయాలూ అక్కడ మాట్లాడుకుంటాం. కాంగ్రెస్ నేతలు ఎంత చిన్నవారైనా, పెద్దవారైనా పార్టీ క్రమశిక్షణకి లోబడే ఉండాలి. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు. ఎవరైనా కులగణనకు ఇంకా వివరాలు ఇవ్వకపోతే ఇప్పటికైనా ఇవ్వండి" అని మహేష్‌కుమార్ చెప్పారు. కులగణ సర్వే కోసం బిసిసంఘాలు చాల ఏళ్ళు ఎదురుచూశాయి. ఇది గొప్ప కార్యక్రమం అని కాంగ్రెస్ ప్రభుత్వంను అభినందించాలని అని ఆయన అన్నారు. భవిష్యత్‌లోజరిగే జనాభా గణనలోనూ కులగణన అంశాన్ని చేర్చాలని ఆయన అన్నారు. బిజెపి జనగణనతోపాటు కులగణనచేస్తామని తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 3.66 శాతం మంది మాత్రమే సర్వేలో పాల్గొనలేదని వివరాలు ఇవ్వని వారిలో అధికులు హైదరాబాద్‌లోనే ఉన్నారని ఆయనఅన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందించాల్సిందిపోయి ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.

# పోలీసుల పహారాలో డంపింగ్ యార్డ్ పనులు

## కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** వేలాది మంది పోలీసు బలగాల పహారాలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు పనులను బుధవారం రాత్రి నుండి ప్రారంభించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ భూముల్లో ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి వన్యప్రాణులతో పాటు వ్యవసాయ ఆధారిత గ్రామాలు కలుషితం అవుతాయని గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు నిలిపివేయగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ డంపింగ్ యార్డ్ పనులను ప్రారంభించడం సబబు కాదని ఆయా గ్రామాల రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ ఏర్పాటు పనులను నిలిపివేసి వ్యవసాయ ఆధారిత ప్రాంతాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని హెచ్చరించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిలతో పాటు పలువురు నాయకులు గతంలో జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు వ్యవసాయ ఆధారిత ప్రాంతాన్ని కాపాడుకుం టామని హామీ ఇచ్చి గుమ్మడిదల ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గ్రామంలో పోలీసు యంత్రాంగం తిరుగుతూ గ్రామం అంతా 144 సెక్షన్ అమల్లో ఉండడంతో ఎక్కడ కూడా ప్రజలు గుమి కూడి నిల బడద్దని హెచ్చరికలు జారీ చేయడంతో గ్రామస్తులంతా ఆందోళన చెందుతున్నారు. వెంటనే సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ డంపింగ్ యార్డ్‌ను వెంటనే నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ మహిళలు, రైతులు భారీ సంఖ్యలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


బుధవారం నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**మండల నాయకులను ముందస్తు అరెస్టులు.. సంగారెడ్డిలోని చిదురుప్ప పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలింపు:** మంగళవారం అర్ధరాత్రి మండలంలోని అన్ని గ్రామాల నాయకులను ముందస్తు అరెస్టు చేసి సంగారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లకు, అలాగే చిదురుప్ప పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, మద్ది ప్రతాప్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నుండి మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, అన్ని గ్రామాల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అర్ధరాత్రి నుండి డంపింగ్ యార్డ్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు అడిషనల్ కమీషనర్ రఘుప్రసాద్, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు పోలీస్ వివిధ ఉన్నత స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం నూతన విసిగా డాక్టర్ ఎర్రోల్ డిసౌజా

**పటాన్‌చెరు,ఫిబ్రవరి 5,ప్రభావార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉప కులపతి (వీసీ)గా ప్రముఖ విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞావంతుడు, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అహ్మదాబాద్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ ఎర్రోల్ డిసౌజా నియమితు లయ్యారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ బుధవారం ఆన్ లైన్ లో నిర్వహించిన టౌన్ హాల్ సమావేశంలో ఈ విషయాన్ని సిబ్బందికి వెల్లడించి, నూతన వీసీని అందరికీ పరిచయం చేశారు. డాక్టర్ డిసౌజా నియామకం పట్ల గీతం అధ్యక్షుడు శ్రీభరత్ తన హర్షాన్ని వ్యక్తంచేస్తూ, "ప్రొఫెసర్ డిసౌజాతో నా సంభాషణలలో, మా కొత్త దృక్పథంతో ఆయన ఎంత దగ్గరగా ఉన్నారో చూసి నేను ముగ్ధుడయ్యాను. మార్పు తీసుకురావడాని నిజాయితీ, కరుణలతో ముందుకు సాగే గీతం, అసాధారణమైన జ్ఞానఆధారిత సంస్థ అవుతుంది. ముఖ్యంగా నిజాయితీ, కరుణ విలువల పట్ల ఆయన నిబద్ధత-నేను ఎంతో గౌరవించే సూత్రాలు-మమ్మల్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని వ్యాఖ్యానించారు.



# సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన పిడమర్తి రవి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి5:** ఎస్సీ ఉప కులాల వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పలువురు నేతలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ క్రమంలో బుధవారం సిఎంను కలిసి పిడమర్తి రవి, ఖమ్మం జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యక్తిగత సిబ్బందిని సన్మానించిన టిపిసిసి చీఫ్ మహేష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** గాంధీభవన్ లో కులగణపై జరిగిన సంబరాలలో ఎనిమిది సెల్‌ఫోన్‌లను దొంగిలించిన దొంగను చాకచక్యంగా పట్టుకొన్న టిపిసిసి చీఫ్ వ్యకిగత సిబ్బందిని టిపిసిసి చీఫ్ మహేష్‌గౌడ్ సన్మానించారు. బుధవారం శాలువతో సన్మానం చేశారు. గాంధీ భవన్‌లో జరిగిన సంబరాల్లో దొంగ ప్రవేశించి తన హస్తలాఘవం ప్రదర్శించాడు. ఫోటోగ్రాఫర్ హరీష్ సలహాతో గన్‌మెన్ దేవరాజ్ దొంగను విచారించగా ఎనిమిది సెల్‌ఫోన్‌లు దొంగిలించినట్లు ఒప్పుకొని వాటిని అప్పగించారు.

# వడ్డీవ్యాపారుల నుంచి రక్షణ కల్పించండి

## గాంధీభవన్‌లో సీతక్కకు విన్నపాల వెల్లువ

**హైదరాబాద్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** వడ్డీవ్యాపారుల నుంచి రక్షణకల్పించాలని మహిళా చిరువ్యాపారులు పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను ఆశ్రయించారు. బుధవారం గాంధీభవన్‌లో జరిగిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి సీతక్క హజరుకాగా పార్టీశ్రేణులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి సమస్యలు వివరించి పరిష్కారం చూపాలని వేడుకొన్నారు. మంత్రి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి వాటిని పరిష్కరిచాలని ఆదేశాలు జారీచేశారు. సహచర మంత్రి మండలిలోని మంత్రులకు సంబంధించిన అంశాలను ఆయా మంత్రులకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచిస్తూ సిఫార్సు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మహిళా వ్యాపారులు పెద్దఎత్తువచ్చి అప్పుల ఉబిలో ఎలా కూరుకుపోయామో వివరించి వడ్డీవ్యాపారులను కట్టడి చేయాలని కోరారు. టిఆర్ఎస్ ర్యాలీలో తన భర్త ప్రమాదవశాత్తు మణించారని తనకు ఉద్యోగం ఇవ్వాలని కల్వకుర్తికి చెందిన మనీషా వినతి పత్రం అందించారు. ప్రైవేట్ కళాశాల ఫీజులు రాయితీ తగ్గింపు కోసం ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు కోసం వచ్చి ఆమెను వేడుకొన్నారు.


బుధవారం గాంధీభవన్‌లో ప్రజలనుంచి విన్నపాలను స్వీకరిస్తున్న మంత్రి సీతక్క

ధరణివల్ల నష్టపోయిన రైతులు కొంత మంది మహబూబ్‌నగర్ నుంచి వచ్చి తమ గోడు వెల్లబోసుకున్నారు. మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న కొంత మంది హైదరాబాద్‌కు బదిలీచేయాలని కోరుకున్నారు. తమగ్రామాలలో అంగన్‌వాడీలను కొత్త రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని కొంత మంది కోరారు. 2016లో రుణం తీసుకొన్నవారికి కూడా రుణమాఫి చేయాలనికొంత మంది అభ్యర్థించారు. హోంగార్డులు తమను విధుల నుంచి తొలగించారని తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. రోడ్డువసతి కావాలని కొన్ని గ్రామాలకు చెందినవారు వినతి పత్రం సమర్పించారు.

# బిసి హక్కులు అడ్డుకొనే మేకవన్నె పులులు బిఆర్ఎస్ నేతలు: మంత్రి సీతక్క

**హైదరాబాద్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** బిసిల హక్కులను అడ్డుకొనేందుకు మేకవన్నెల పులిలా బిఆర్ఎస్ నేతలు పొంచి ఉన్నారని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశుసంక్షేమం మంత్రి సీతక్క హెచ్చరించారు. గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో బుధవారం పాల్గొని అనంతరం విలేఖరులతో ఆమె మాట్లాడినారు. 1931లో కులగణన జరిగిందని ఆ తరువాత అత్యంత శాస్త్రీయంగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి నాయకత్వంలో సమగ్రంగా సర్వే జరిగిందని కితాబు ఇచ్చుకున్నారు. బిసిల లెక్క 56శాతంకు పైగా తేలిందిన ఎవరికి నష్టం జరగలేదని ఆమె వివరించారు. గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే అశాస్త్రీయంగా అసంబద్ధంగా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. లిమ్‌కా బుక్ రికార్డుకోసం ఒక్క రోజు సర్వే పేరుతో పైపైనే సర్వేచేశారని ఆమె విమర్శించారు. సొంత కుటుంబ గణన కెసిఆర్ చేశారు తప్ప కుల గణన చేయలేదు అని అన్నారు. మేము చేపట్టిన కులగణన బహిష్కరించాలని టిఆర్ఎస్ పిలుపునిచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు కులగణన లెక్కల గురించి అడిగే హక్కు బిఆర్ఎస్‌కు లేదని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి పదవి పార్టీ అధ్యక్షపదవి ఒకే సమాజికవర్గంకు గతంలో ఎందుకు ఇచ్చారని బిసి సమాజం బిఆర్ఎస్‌ను ప్రజలు నిలదీయాలని ఆమె కోరారు. కనీసం 20ఏళ్ళలో ఒక్క బిసి నేతకు పదవులు ఇవ్వలేదని ఆమె గుర్తుచేసుకున్నారు. బిసిలు ఎదిగితే వారిని పార్టీ నుంచి సాగనంపినారని ఆమె విమర్శించారు. నరేంద్ర నుంచి మొదలు కొని రాజేంద్ర వరకు అవమానాల పాలు చేశారని అన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇప్పుడు సర్వేను ప్రశ్నించడం కాదు మీ హయాంలో ఎందుకు కులగణ సమగ్రం చేయలేదో ఆలోచించుకోవాలని ఆమె కోరారు. తలసాని శ్రీనివాస యాదవ్ కులగణనలో ఎందుకు పాల్గొనలేదని ఆమె నిలదీశారు. దొరలు తమ వివరాలు నమోదు చేసుకోకపోతే వారికి నష్టం లేదు వారి మాటలు నమ్మి కులగణన సర్వేల్లో నమోదు చేసుకోని బిసిలు నష్టపోతారు అని ఆమె అన్నారు. కులగణన సమాచారం ఆధారంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆమె తెలిపారు. కులగణన ఎక్కడ లెక్క తప్పలేదు ఆయా సమాజిక వర్గాల లెక్కలు పక్కాగా తేలాయి అని ఆమె తెలిపారు. కులగణన సర్వే సరిగాలేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడటం ఆయన విజ్ఞత కే వదిలేస్తున్నాం అని అన్నారు. అభ్యంతరాలు ఉంటే పార్టీ వేదికపై మాట్లాడాలి కానీ ఇలా బహిరంగంగా మాట్లాడటం మంచిది కాదని ఆమె అన్నారు. ఆయన సంగతి పార్టీ చూసుకొంటది అని అభిప్రాయపడ్డారు. ప్రజల సంతోషాన్ని చూడలేక కొందరు వక్రీకరణ చేస్తున్నారు. 30 ఏళ్ళ ఎస్సీ వర్గీకరణ పంచాయతీని తెంచాము ఎవరి వాటా వారికి పంచాము అని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 21వేల కోట్లు రుణాలను మాఫి చేశామని ఆమె అన్నారు. కెసిఆర్ హయాంలో రుణమాఫి కానీ రైతులు తమకు రుణమాఫి చేయాలని దరఖాస్తులు చేసుకుంటున్నారని సీతక్క చెప్పారు. గ్రామస్థాయి నుంచి గాంధీభవన్‌స్థాయి వరకు మంత్రులు దరఖాస్తులు ప్రజల నుంచి తీసుకొంటున్నామని అన్నారు. రెండో పర్యాయం గాంధీభవన్‌కు ముఖా ముఖి పాల్గొనేందుకు వచ్చానని చెప్పారు. భూసామజిక సమస్యలు వంటివి వచ్చాయని ఆమె తెలిపారు. భూమి ఒకరిది మరొకరికి నమోదైందని ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పదేళ్ళలో ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదు, రేషన్‌కార్డులు ఇవ్వలేదని ఆమె ఆరోపించారు.

# కులగణన అసమగ్రంగా, అశాస్త్రీయంగా ఉంది: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన నివేదిక పూర్తిగా తప్పుల తడకగా ఉందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. ఢిల్లీలో ఎంపి డా.లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. కులగణన అసమగ్రంగా, అశాస్త్రీయంగా ఉందన్నారు. వాస్తవాలకు దూరంగా ఉందన్నారు. నిజంగా కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి సామాజిక న్యాయం పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే ఉంటే చట్టరూపంలో తీసుకొచ్చి అమలు చేసేందుకు, అందులో ఉన్నటువంటి లోటుపాట్లను సరిదిద్ది బిల్లురూపంలో తీసుకురావాల్సింది బదులు మొక్కుబడిగా, తూతూమంత్రంగా చేశారు. మండల్ కమిషన్‌లోనూ 51, బిఆర్ ఎస్ సమగ్రకుటుంబ సర్వేలోనూ 52 బిసిలున్నారని వెల్లడైంది. మరి ఈ సంఖ్య ఎలా 46కి వచ్చిందని ప్రశ్నించారు. 4కోట్ల జనాభాలో దాదాపు 6 తగ్గుదల బిసిలకు చేస్తున్న ద్రోహానికి అద్దం పడుతుందన్నారు. 12 ముస్లింల జనాభాను చూపిస్తూ 2 ముస్లిం బిసిలు, ముస్లిం ఓసిలు అని చూపించడందేనికి నిదర్శనం. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లు ఉండవని చెప్పినా వీళ్ల మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరుగుతున్నారు. కానీ దాన్ని ఏనాడూ తెరిచి చూడలేదని అర్థమవుతోంది. రాహుల్ గాంధీ సమక్షంలో గతేడాది నవంబర్ 6నఈ సర్వేను ప్రారంభించారు. ఈ సర్వేదే శానికి ఓ రోల్ మాడల్ అని చెప్పారు. బిసిల ఓట్లను తగ్గించి ముస్లింలకు కట్టబెట్టడమే రోల్ మాడలా? గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో 150 సీట్లలో 50 సీట్లు బిసిలకు రిజర్వ్ చేస్తే.. ఇందులో 18 మాత్రమే బిసిలకు ఇచ్చి మిగిలినవి ముస్లింలకు కట్టబెట్టడం అత్యంత దారుణం. 32 బిసి సీట్లలో ముస్లింలుగా గెలిచారు. సుప్రీంకోర్టు నిర్ణయానికి అనుగుణంగా 50లోపే రిజర్వేషన్లు ఉండాలి. మండల్ కమిషన్ స్పష్టంగా 1990లో ముస్లింలలోని రెండుతెగలు(దూదేకుల,మెహతర్) ను బిసిల్లో రిజర్వేషన్లు పొందుతున్నారు. దీన్ని రాజశేఖర్ రెడ్డి4కోసం ప్రయత్నిస్తే.. కెసిఆర్ ఏకంగా 12రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తామని చెప్పారు.

6-2pg10exETL.qxd:6-2pg10exETL.qxd 01/01/01 8:31 AM Page 1



## సౌతాఫ్రికా టి20 లీగ్‌లో.. ఫైనల్లోకి ముంబయి ఇండియన్స్

**న్యూఢిల్లీ:** ముంబై ఇండియన్స్ ఫ్యామిలీకి చెందిన ఎంఐ కేప్‌టౌన్ తొలి సారిసౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఫైనల్‌కు చేరింది. తొలి క్వాలిఫయర్లో ఎంఐ కేప్‌టౌన్ పార్ల్ రాయల్స్‌పై 39 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. ప్రస్తుత సీజన్‌లో ఎంఐకు ఇది మూడో అత్యధిక స్కోర్. ముంబై ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్ (27 బంతుల్లో 44; 4 ఫోర్లు, 2 సిక్సర్లు), వాన్ డర్ డస్సెన్ (32 బంతుల్లో 40; 3 ఫోర్లు, 2 సిక్సర్లు) సహా డెవాల్డ్ బ్రెవిస్ (30 బంతుల్లో 44 నాటౌట్; 4సిక్సర్లు), జార్జ్ లిండే (14 బంతుల్లో 26; 3 సిక్సర్లు), డెలానో పోట్‌గెటర్ (17 బంతుల్లో 32 నాటౌట్; 4 ఫోర్లు, సిక్స్) రాణించారు. రాయల్స్ బౌలర్లలో దునిత్ వెల్లలగే 2, ఫోర్టుయిన్, డేవిడ్ గేలియమ్ తలో వికెట్ పడగొట్టారు. 200 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాయల్స్, ఎంఐ బౌలర్లు కలిసికట్టుగా సత్తా చాటడంతో 19.4 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌటైంది. ట్రెంట్ బౌల్ట్, కగిసో రబాడ, కార్బిన్ బాష్, కెప్టెన్ రషీద్ ఖాన్ తలో 2 వికెట్లు పడగొట్టగా, జార్జ్ లిండే ఓ వికెట్ దక్కించుకున్నాడు. రాయల్స్ ఇన్నింగ్స్‌లో డేవిడ్ మిల్లర్ (45) టాప్ స్కోరర్గా నిలువగా, దినేశ్ కార్తీక్ (31) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. ఇక లక్ష్య ఛేదనలో రాయల్స్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. ఈ మ్యాచ్‌లో 2 వికెట్లు తీసిన రషీద్ ఖాన్ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరించాడు. ఈ మ్యాచ్ ఓడినా ఫైనలుకు చేరేందుకు రాయల్స్‌కు మరో అవకాశం ఉంటుంది. ఈ నెల 6న జరుగబోయే క్వాలిఫయర్-2లో రాయల్స్, ఎలిమినేటర్ మ్యాచ్‌లో విజేతతో తలపడుతుంది.



## పతకాల పంట.. స్విమ్మర్లు ధినిధి, శ్రీహరి ఖాతాలో చెరో 9 పసిడి పతకాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో కర్ణాటక స్విమ్మర్లు ధినిధి దెసింగు, శ్రీహరి నటరాజ్ పతకాల పంట పండించారు. ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల స్విమ్మింగ్ ఈవెంట్లో ఈ ఇద్దరూ చెరో 9 పసిడి పతకాలు ఖాతాలో వేసుకున్నారు. పారిస్ ఒలింపిక్స్లో దేశానికి ప్రాతినిధ్యం వహించిన 14 ఏళ్ల ధినిధి మహిళల 100 మీటర్ల ఫ్రీస్టయిల్లో జాతీయ రికార్డు తిరగరాస్తూ స్వర్ణం చేజిక్కించుకోవడంతో పాటు, 400 మీటర్ల ఫ్రీస్టయిల్, మిక్స్‌డ్ 4x400 ఫ్రీస్టయిల్, 200 మీటర్ల ఫ్రీస్టయిల్, 100 మీటర్ల బటర్‌ఫ్లయ్, 4x100 మీటర్ల ఫ్రీస్టయిల్ రిలే, 50 మీటర్ల ఫ్రీస్టయిల్, 4x200 మీటర్ల ఫ్రీస్టయిల్ రిలే, మిక్స్‌డ్ 4x100 మీటర్ల మెడ్లేలో పసిడిపతకాలతో మెరిసింది. దీంతో పాటు 50 మీటర్ల బటర్‌ఫ్లయ్‌లో రజతం, 4x100 మీటర్ల రిలే మెడ్లేలో కాంస్యంతో మొత్తం 11 పతకాలు ఖాతాలో వేసుకుంది. పురుషుల విభాగంలో శ్రీహరి మొత్తం 10 పతకాలు (9 స్వర్ణాలు, 1 రజతం) సాధించాడు. ఈ జాతీయ క్రీడల్లో స్విమ్మింగ్ పోటీలు ముగియగా ఓవరాల్‌గా పట్టికలో కర్ణాటక 37 పతకాలతో (22 స్వర్ణాలు, 10 రజతాలు, 5 కాంస్యాలు)తో అగ్రస్థానంలో ఉంది.



### ముంబయి ఓపెన్ టెన్నిస్: హైదరాబాద్ అమ్మాయి రష్మిక సంచలనం

**న్యూఢిల్లీ:** ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టెన్నిస్ టోర్నమెంట్లో భారత మూడో ర్యాంకర్, హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక సంచలనంతో శుభారంభం చేసింది. ముంబైలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 325వ ర్యాంకర్ రష్మిక 6-1, 6-0తో ప్రపంచ 182వ ర్యాంకర్, రష్యాకు చెందిన ఎలీనా ప్రిడాన్కినాపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 64 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రష్మిక కేవలం ఒక్క గేమ్ మాత్రమే కోల్పోవడం విశేషం. రెండు ఏస్లు సంధించిన రష్మిక మూడు డబుల్ ఫాల్టులు చేసింది. తన సర్వీసును ఒక్కసారి చేజార్చుకున్న రష్మిక ప్రత్యర్థి సర్వీసును ఏడు సార్లు బ్రేక్ చేసింది. ఓవరాల్‌గా మ్యాచ్ మొత్తంలో ప్రిడాన్కినా తన సర్వీసును ఒక్కసారి కూడా నిలబెట్టుకోక పోవడం గమనార్హం. ఇక భారత్‌కే చెందిన అంకిత రైనా, మాయ రేవతి రాజేశ్వరన్ కూడా తొలి రౌండ్లో నెగ్గి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. 15 ఏళ్ల క్వాలిఫయర్ మాయ 6-4, 6-1తో బెలారస్‌కు చెందిన ఇరీనా షైమనోవిచ్‌పైన, అంకిత రైనా 6-2, 6-2తో భారత్‌కే చెందిన వైష్ణవి అడ్కర్‌పై విజయం సాధించారు.

## నేటి భారత్, ఇంగ్లండ్ మ్యాచ్‌కు.. టీమిండియాలో 10మంది ఔట్

### జట్టులో భారీ మార్పులు

### ప్రక్షాళన చేసిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే సిరీస్ కోసం భారత జట్టులో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. టీమిండియాను ప్రక్షాళన చేసే పనిలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఉంది. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంగ్లండ్‌తో జరిగే వన్ డే టెస్టు మ్యాచ్‌లో భారత్ జట్టు నుండి 10 మంది ఆటగాళ్లను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. వారి స్థానంలో మరో 9 మంది ఆటగాళ్లకు అవకాశం కల్పించింది.



ఈ మార్పు ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన భారత జట్టులో చేయలేదు. కేవలం ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు జట్టులో మాత్రమే ఈ మార్పులు చేసింది. నిజానికి, ఇంగ్లాండ్‌తో జరిగే 5 టీ20ల సిరీస్‌కు ఎంపికైన 15 మంది ఆటగాళ్లలో 10 మంది వన్డే సిరీస్‌లో భాగం కాలేదు. వారిని మినహాయించడం ద్వారా, మరో 9 మంది ఆటగాళ్లకు భారత వన్డే జట్టులో స్థానం లభించింది. టీ20 సిరీస్ ఆడిన, వన్డే సిరీస్ కోసం టీమిండియా నుంచి తొలగించబడిన 10 మంది ఆటగాళ్ళలో సంజు సామ్సన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, శివం దుబే, రమణ్‌దీప్ సింగ్, రింకు సింగ్, ధ్రువ్ జురెల్ పేర్లు చేరాయి. సూర్య, శాంసన్, అభిషేక్, బిష్ణోయ్, వరుణ్, తిలక్ టీ20 సిరీస్‌లోని 5 మ్యాచ్‌లలోనూ ఆడటం కనిపించింది. కాగా, రింకు సింగ్ మొదటి 3 మ్యాచ్‌లలో పాల్గొన్నాడు. జురైల్, దూబే తలో 2 మ్యాచ్‌లు ఆడగా, రమణ్‌దీప్ సింగ్‌కు ఏ మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు.

ఇప్పుడు వన్డే సిరీస్ కోసం టీమిండియాలోకి ప్రవేశించిన ఆటగాళ్లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్ ఉన్నారు. ఆ పేర్లలో కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. వీరిలో కుల్దీప్ యాదవ్ అక్టోబర్ 2024 తర్వాత, శ్రేయాస్ అయ్యర్ ఆగస్టు 2024 తర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడటం కనిపిస్తుంది. కాగా ఈ నెల 6 నుంచి ఇంగ్లాండ్‌తో ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌లో భాగంగా తొలి వన్డే నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండవ వన్డే కోసం, భారత, ఇంగ్లాండ్ జట్లు ఫిబ్రవరి 9న మ్యాచ్ జరిగే కటక్‌కు వెళతాయి. వన్డే సిరీస్‌లోని మూడవ, చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.



## జాతీయ బాస్కెట్‌బాల్ టోర్నీలో.. తెలంగాణ ఖాతాలో తొలి స్వర్ణం

### ఆంధ్రప్రదేశ్‌కు మూడు కాంస్యాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో తొలి స్వర్ణం చేరింది. మహిళల బాస్కెట్‌బాల్ 3x3 ఈవెంట్లో తెలంగాణ జట్టు తొలి స్థానంలో నిలిచింది. ఫైనల్లో తెలంగాణ 21-11 పాయింట్ల తేడాతో కేరళపై విజయం సాధించింది. పసిడి పతకం సాధించిన మహిళల జట్టులో గులాబ్ షా అలీ, ఎస్.పుష్ప, కేబీ హర్షిత, పి.ప్రియాంక సభ్యులుగా ఉన్నారు. రెండేళ్ల క్రితం గోవా జాతీయ క్రీడల్లోనూ ఇదే ఈవెంట్లో విజేతగా నిలిచిన తెలంగాణ తమ స్వర్ణాన్ని నిలబెట్టుకుంది. మూడోస్థానం కోసం జరిగిన పోరులో 14-12 తేడాతో తమిళనాడును ఓడించి మధ్యప్రదేశ్ కాంస్యం సొంతం చేసుకుంది. అంతకుముందు సెమీస్‌లో తెలంగాణ 18-11తో తమిళనాడును, కేరళ 13-10తో మధ్యప్రదేశ్‌ను ఓడించాయి. మరో వైపు పురుషుల బాస్కెట్‌బాల్ 3-3 ఈవెంట్లో మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు స్వర్ణ, రజత, కాంస్యాలు గెలుచుకున్నాయి. ఫైనల్లో మధ్యప్రదేశ్ 22-20 తేడాతో కేరళను ఓడించింది. కాంస్యం కోసం జరిగిన పోరులో తమిళనాడు చేతిలో 16-21తో ఓడిన తెలంగాణ నాలుగో స్థానంతో సరిపెట్టు కుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు ఒక్క రోజులేనే మూడు కాంస్య పతకాలు లభించాయి. పురుషుల బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కర్రి సాయిపవన్-షేక్ గౌస్ జోడీ, కనోయింగ్-కయాకింగ్ క్రీడాంశంలోని పురుషుల స్లాలోమ్-కే1 ఈవెంట్లో కొల్లకాని విష్ణు, మహిళల స్లాలోమ్-సీ1 ఈవెంట్లో దొడ్డి చేతన భగవతి కాంస్య పతకాలు సాధించారు. ఇక బ్యాడ్మింటన్ డబుల్స్ సెమీఫైనల్లో సాయిపవన్-షేక్ గౌస్ ద్వయం 13-21, 12-21తో నితిన్-ప్రకాశ్ రాజ్ (కర్ణాటక) జంట చేతిలో ఓడి కాంస్య పతకాన్ని ఖరారు చేసుకుంది. ఈ రోజు పోటీలు ముగిసిన తదుపరి ఆంధ్రప్రదేశ్ ఆరు పతకాలతో 21వ స్థానంలో, మూడు పతకాలతో తెలంగాణ 24వ స్థానంలో ఉన్నాయి.

## పసిడి డిమాండ్ పైపైకి

వాణిజ్యం

**ముంబై, ఫిబ్రవరి 5:** దిగుమతి సుంకం తగ్గించడంతో దేశంలో బంగారానికి గిరాకీ పెరిగింది. దీనికి తోడు పెళ్లిళ్ల, పండగ సీజన్ కారణంగా 2024లో పసిడి డిమాండ్ 5శాతం పెరిగి 802.5 టన్నులకు చేరిందని ప్రపంచ స్వర్ణ మండలి



వెల్లడిం చింది. ఈ యేడాదిలోనూ పుత్తడి గిరాకీ ఇదే స్థాయిలో ఉండొచ్చని అంచనా వేసింది. 2024 యేడాదికిగానూ ప్రపంచ వ్యాప్తంగా పసిడి వినియోగంపై ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజిసి) బుధవారం గణాంకాలు విడుదల చేసింది. దాని ప్రకారం 2023లో బంగారం గిరాకీ 761 టన్నులుగా ఉండగా, గతేడాది ఆ మొత్తం 802.8 టన్నులకు పెరిగింది. 2025లో బంగారం గిరాకీ 700-800 టన్ను లు ఉండొచ్చని అంచనా వేస్తున్నాం. అయితే ఈ యేడాది ధరల్లో కొంత స్థిరత్వం వచ్చే అవకాశం ఉంది. దీంతో పెళ్లిళ్ల సీజన్‌లో బంగారు ఆభరణాల కొనుగోళ్లు పెరగొచ్చు. దిగు మతి సుంకాలు తగ్గించినప్ప టికీ, గత యేడా ది కాలంలో దేశీయ మార్కెట్లో పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. కొన్ని నగరా ల్లో పది గ్రాముల పుత్తడి ఏకంగా రూ.86 వేల పైన పలుకు తోంది. మరోవైపు గతేడాది బంగారంలో పెట్టుబడులు 29శాతం పెరిగి 239.4 టన్నులకు చేరినట్లు జైన్ తెలిపారు. 2013 తర్వాత పసిడి పెట్టుబడుల్లో ఇదే అత్యధికం కావడం విశేషం. ఇక గతేడాది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా ఏకంగా 73 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు జైన్ వెల్లడించారు. 2023లో కొనుగోలు చేసిన 16 టన్నులతో పోలిస్తే ఇది ఏకంగా నాలుగు రెట్లు కావడం విశేషం. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను పరిగణనలోకి తీసుకొని రిస్కును తగ్గించుకునే ఉద్దేశంతో కేంద్ర బ్యాంకు బంగారం నిల్వలు పెంచుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు నిపుణులు విశ్లేషిస్తు న్నారు.

## హోండా, నిస్సాన్ విలీనం లేనట్లే!

**ముంబై, ఫిబ్రవరి 5:** జపాన్‌కు చెందిన దిగ్గజ వాహన తయారీ సంస్థలు హోండా మోటార్, నిస్సాన్ మోటార్ విలీనం కోసం గత కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ఈ విలీన ప్రక్రియ ముందుకు కొనసాగడం లేదని తెలుస్తోంది. హోండా కంపెనీతో విలీనం ప్రతిపాదనలను రద్దు చేసుకోవాలని నిస్సాన్ భావిస్తోందని సంబంధిత వ్యక్తులు తెలియచేసినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. త్వరలో ఈ అంశంపై భేటీ అయి నిస్సాన్ బోర్డు సభ్యులు నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీని ఎదుర్కొనేందుకు జపాన్‌లోని రెండో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ హోండా, మూడో అతి పెద్ద సంస్థ నిస్సాన్ విలీన ప్రక్రియ కోసం చర్చలు జరుపుతున్నట్లు గతేడాది ప్రకటించాయి. చైనా వాహన తయారీ సంస్థ బివైడి, ఇతర ఎలక్ట్రిక్ వాహనాల సంస్థల నుంచి పోటీ ఎదుర్కొంటున్న తరుణంలో విలీనం కోసం సిద్ధమయ్యాయి. అయితే రెండు కంపెనీల మధ్య పెరుగుతున్న విభేదాల కారణంగా చర్చలు కష్టంగా మారాయని సంబంధిత వ్యక్తులు పేర్కొన్నారు. నిస్సాన్‌కంటే దాదాపు ఐదురెట్లు ఎక్కువ మార్కెట్ విలువ కలిగిన హోండా, దాని పునరుద్ధరణ ప్రణాళికలో భాగంగా నిస్సాన్ పురోగతిపై ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఈ విలీనం రద్దు కావచ్చని జపాన్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే అంశంపై ఇతర సంస్థల ప్రతినిధులు స్పందించేందుకు నిరాకరించారు.

## ఎఐలో రూ.2వేల కోట్లు పెట్టుబడి: భవీశ్ అగర్వాల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ కృత్రిమ మేధలో క్రమంగా పెట్టుబడులు పెంచుకుంటున్నారు. తాజాగా ఈ స్టార్టప్‌లో రూ.2వేల కోట్లు పెట్టుబడి పెట్టారు. వచ్చే యేడాది నాటికి ఈ పెట్టుబడిని రూ.10వేల కోట్లకు పెంచాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని అగర్వాల్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. కృత్రిమ మేధ సాంకేతికతను మెరుగు పరిచేందుకు కొత్త ఎఐ ల్యాబ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. యేడాది నుంచి కృత్రిమ మేధ సాంకేతికతపై పనిచేస్తున్నట్లు అగర్వాల్ తెలిపారు. భారత్ కోసం ఎఐని అభివృద్ధి చేయడంపైనే తమ దృష్టి ఉందని పేర్కొన్నారు. దేశీయ భాషలు, డేటా కొరత వంటి వాటిపై ఎఐ పనితీరును మెరుగుపరిచేందుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే భారత్ మొట్టమొదటి లార్వ్ లాంగ్వేజ్ మోడల్ కృత్రిమ్-1ను లాంచ్ చేసింది. అది బేసిక్ 7బి మోడల్. తాజాగా కృత్రిమ్-2 పేరిట మెరుగైన మోడల్‌ను విజన్ లాంగ్వేజ్ మోడల్ చిత్రార్థ్-1, స్పీచ్ ప్రాసెసింగ్ కోసం ధ్వని-1ను ప్రవేశపెట్టనుంది. ఈ కృత్రిమి మోడళ్లు తెలుగుతో పాటూ, ఇంగ్లీష్, హిందీ, బెంగాలీ, తమిళం, మరాఠీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, ఒడియా, అస్సామీ ఈ భాషలకు సపోర్ట్ చేస్తాయి. ఇప్పటి వరకు అమెరికా, చైనా సంస్థలు ఆవిష్కరించిన కృత్రిమమేధ మోడళ్లను ప్రపంచం వినియోగిస్తుండగా, మన దేశం నుంచీ సొంత ఎఐ మోడల్‌ను ఈ యేడాదిలో ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్‌లో మొట్టమొదటి జిబి200ఎఐ సూపర్ కంప్యూటర్‌ను ఎన్విడియా భాగస్వామ్యంలో తీసుకొచ్చేందుకు కృత్రిమ్ సిద్ధమవుతోంది. మార్చి నాటికి ఇది అందుబాటులోకి రానున్నట్లు ఓలా సిఇఒ తెలిపారు. క్లౌడ్ ఆధారిత ఎఐ సేవ కృత్రిమ్ క్లౌడ్‌ను కూడా కంపెనీ ప్రారంభించినట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కృత్రిమ్ ఎఐని 2023లో ప్రారంభించారు. ఇప్పటికే వెంచర్‌కేపిటల్ ఫండ్ మ్యాట్రిక్స్ పార్టనర్స్ ఇండియా నేతృత్వంలోని ఇతర పెట్టుబడిదారుల నుంచి 50 మిలియన్ డాలర్లను సమకూర్చుకుంది. దీంతో 2024లో భారత్ మొదటి యూనికార్న్‌గా అవతరించింది. బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన మొదటి భారతీయ ఎఐ సంస్థగానూ నిలిచింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అమెరికా-చైనా మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధ భయాలు, అధిక వెయిటేజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో పాటు రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయాలు శుక్రవారం వెలువడ నున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటిస్తుండడం సూచీలు నష్టాలకు కారణమయ్యాయి. నిఫ్టీ 23,700 దిగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 312.53 పాయింట్లు నష్టపోయి 78,271.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్ల నష్టంతో 23,696.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 39 పైసలు క్షీణించి రూ.87.46 వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ఏసియన్ పెయింట్స్, టైటాన్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps